# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.

ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094



ప్రచురణ : తెలంగాణ | సంపుటి : 12 | సంచిక : 357 | శనివారం 01-11-2025 | పేజీలు : 12 | వెల : రూ. 2.00

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,


# జూబ్లీహిల్స్‌లో అఖండ మెజార్టీతో నవీన్ యాదవ్ గెలిపించండి : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





**హైదరాబాద్ అక్టోబర్ 31 : (లోకల్ గైడ్ ప్రతినిధి)**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎన్నికల ప్రచారం గావించారు వెంగళరావు నగర్ లో రోడ్ షో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన వాగ్దాన ప్రకారం శుక్రవారం శుక్రవారం నాడు ప్రముఖ క్రికెటర్ మహమ్మద్ అజారుద్దీన్ ను రాష్ట్ర మంత్రిగా అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో అభివృద్ధి అంటే ఏమిటో నిరూపిస్తానని ఆయన హామీ ఇచ్చారు ప్రజలకు నాణ్యమైన ఆరోగ్యం, విద్యని అందిస్తామని అన్నారు.ఇండియా గ్రేట్ క్రికెటర్ అయిన మహ్మద్ అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వడం పట్ల బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు జీర్ణించుకోలేకపోతున్నాయని ఆయన విమర్శించారు బస్తీలలో యువత చెడిపోవద్దని గంజాయి అమ్మ వద్దని ఆయన పిలుపునిచ్చారు.మైనార్టీ ప్రజల కోసం మంత్రివర్గంలో స్థానం కల్పించడం జరిగిందని ఈ విషయాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని నవీన్ యాదవ్ ను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రాంతం నుండి మైనార్టీ తరఫున మినిస్టర్ ప్రజల మధ్య నుంచి వస్తున్నా ఎమ్మెల్యే వీరిద్దరి నుండి అభివృద్ధి ఎలా ఉ ంటుందో మీరు చూస్తారు .

ఈ సందర్భంలో అజారుద్దీన్ బాయ్ హుకుం చేస్తే నవీన్ యాదవ్ దాన్ని అమలు చేస్తాడు, నేను గ్రాంట్ చేస్తానని అన్నారు.ఈ ప్రాంతంలో నందమూరి రామారావు విగ్రహాన్ని ప్రతిష్టిస్తామని చెప్పారు, నందమూరి ఎన్టీ రామారావు పెద్దాయన ఆయన గౌరవించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని ఆయన చెప్పారు టిఆర్ఎస్ పార్టీ సానుభూతి రాజకీయం చేస్తుందని ఆయన విమర్శించారు గంజాయి అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారూ.వర్షం వచ్చినప్పుడు మైత్రివనం ప్రాంతంలో నీటిలో తాను తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకోవడం జరిగిందని ఆయన చెప్పారు పేద ప్రజల మద్దతు పొందాలని అజారుద్దీన్ కు సూచించారు జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో అభివృద్ధి అంటే ఏమిటో ప్రజలకు చేసి చూపిస్తానని ఆయన హామీ ఇచ్చారు సోనియా గాంధీ, ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్గే ఆదేశాల ప్రకారంగా అజారుద్దీన్ మంత్రివర్గంలో స్థానం కల్పించడం జరిగిందని ఆయన తెలియజేశారు తాను బస్తీ ప్రజలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు జై కాంగ్రెస్ అయ్యప్పలు కూడా నవీన్ యాదవ్ గెలుపుకు కృత్యాలని కోరారు.

జూబ్లీహిల్స్ ప్రజలు నవీన్ యాదవ్ ని గెలిపిస్తే తన కుడి భుజముగా తనను పెట్టుకొని జూబ్లీహిల్స్ ప్రజలకి అభివృద్ధి చేసి చూపిస్తామని చెప్పారు. జూబ్లీహిల్స్ ప్రజల కోసం 150 కోట్ల విలువైన పనులు జరుగుతున్నాయి మీరు నవీన్ యాదవ్ ని గెలిపిస్తే జూబ్లీహిల్స్ ని మరో డెవలప్డ్ జూబ్లీహిల్స్ గా చూపిస్తానని చెప్పారు.




# 'ఆధార్'లో మార్పులకు... అదనంగా వసూలు చేస్తున్నారా?

## 1947 నంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయొచ్చు..

(హైదరాబాద్)

ఆధార్‌లో కొత్తగా నమోదుతోపాటు.. బయోమెట్రిక్ అప్డేట్, పేరు, చిరునామాల్లో మార్పుల కోసం నిత్యం ఆధార్ కేంద్రాల వద్ద ప్రజలు బారులుదీరుతున్నారు. ఇదే అదునుగా పలు ఆధార్ కేంద్రాల్లో అడ్డగోలుగా వసూళ్లు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం తాజాగా ఆధార్ నమోదు విషయంలో వసూలు చేసే ప్రతి రుసుంపై రూ.25 అదనంగా పెంచింది. అక్టోబరు ఒకటి నుంచి ఇవి అమల్లోకి రాగా.. ప్రతి కేంద్రంలోనూ రుసుముల ఛార్టులను ప్రజలకు తప్పనిసరిగా కనిపించేలా ఉంచాలని ఆదేశాలు జారీచేసింది.

**నూతన ఛార్జీలు ఇలా..**

కొత్తగా ఆధార్ నమోదు: ఉచితం

5నుంచి 7, 15 నుంచి 17 సంవత్సరాల వారికి బయోమెట్రిక్ అప్డేట్: ఉచితం

పేరు, చిరునామా, పుట్టినతేదీ, జెండర్, చరవాణి సంఖ్య, ఈమెయిల్ ఐడీ నమోదు: రూ.75

డాక్యుమెంట్ అప్‌లోడ్: రూ.75

17 ఏళ్లు పైబడినవారికి బయోమెట్రిక్ అప్‌డేట్: రూ.125

ఇంటికి వచ్చి ఆధార్ నమోదు, అప్డేట్: రూ. 700

అదే ఇంట్లో మరో వ్యక్తి ఆధార్ నమోదుకు: రూ.100 నుంచి రూ.350

ఆధార్ డౌన్‌లోడ్ చేసుకొని, ప్రింట్ తీసుకోవడం: రూ.40

**ఎవరికి ఫిర్యాదు చేయాలి..**

నిర్దేశిత రుసుముల కంటే 'ఆధార్'లో మార్పుచేర్పులకు ఛార్జీలను ఎక్కువగా తీసుకుంటే 1947 నంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు ఇవ్వొచ్చు.

help@uidai.gov.in మెయిల్ ద్వారా కంప్లైంట్ ఇవ్వవచ్చు.

https://resident.uidai.gov.in/file-complaint ద్వారా నేరుగా కూడా తెలపవచ్చు.

# కేంద్ర ప్రభుత్వం స్క్రాప్ పాలసీని మారుస్తుందా?

(హైదరాబాద్)

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన స్క్రాప్ పాలసీతో 15 ఏళ్లు దాటిన డీజిల్ బస్సుల్ని ఆర్టీసీ అనివార్యంగా తుక్కుగా మార్చాల్సి పరిస్థితి ఏర్పడింది. అయితే కాలుష్య నివారణ, ఆర్థిక ప్రయోజనాల దృష్ట్యా పాత డీజిల్ బస్సులను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చేందుకు రోడ్డు రవాణా సంస్థ ప్రణాళికలను ఇప్పటికే సిద్ధం చేసింది. ఈ నేపథ్యంలో స్క్రాప్ పాలసీ నుంచి 15 ఏళ్ల నిబంధన తొలగించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఇటీవల తెలంగాణ లేఖ రాసింది.

రెండు వేల బస్సులే కేటాయింపు : భారీ ఖర్చుతో డీజిల్ బస్సులను ఎలక్ట్రిక్‌గా మార్చాక స్క్రాప్ చేస్తే ఫలితం ఉండదనేది తెలంగాణ ఆర్టీసీ భావన. గతంలో హైదరాబాద్‌కు 2,800 కొత్త ఎలక్ట్రిక్ బస్సులు కావాలని ఆర్టీసీ కోరగా కేంద్రం రెండు వేల బస్సులను మాత్రమే కేటాయించింది. తాజా లేఖ నేపథ్యంలో కేంద్రం స్క్రాప్ పాలసీని ఏమైనా మారుస్తుందా? లేదంటే మరో 800 ఎలక్ట్రిక్ బస్సుల్ని కేటాయిస్తుందా? అన్నది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది.

ఫిట్‌నెస్ సర్టిఫికెట్ వస్తేనే ఎలక్ట్రిక్ వాహనంగా : వాహన కాలుష్యాన్ని తగ్గించడం, కొత్త వాహనాల అమ్మకాలకు ఊతమివ్వడం, రహదారి భద్రత ప్రధాన లక్ష్యాలుగా కేంద్రం స్క్రాప్ విధానాన్ని తీసుకొచ్చింది. 15 ఏళ్లు దాటిన వాహనాల్ని పక్కన పెట్టాలన్నది ఈ తుక్కు పాలసీ ఉద్దేశం. ఈ ఆదేశాలను తొలుత ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల వాహనాలకు వర్తింపజేసింది. భద్రతపరంగా డీజిల్ బస్సులకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ వస్తేనే ఎలక్ట్రిక్ వాహనంగా మార్చి నడుపుతామని, లేదంటే స్క్రాప్ చేస్తామని ఆర్టీసీ ఇప్పటికే స్పష్టం చేసింది. తొలిదశలో 200 డీజిల్ బస్సులను ఎలక్ట్రిక్‌గా మార్చాలని వ్యూహాత్మకంగా ప్రణాళికను రూపొందించింది.

ఒక బస్సుకు ఏడాదికి రూ.10 లక్షల ఖర్చు ఆదా : ప్రస్తుతం ఉప్పల్ డిపోనకు చెందిన మెట్రో ఎక్స్‌ప్రెస్‌లో డీజిల్ ఇంజిన్ తీసేసి కన్వర్షన్ కిట్‌తో ఎలక్ట్రిక్ బస్సుగా మార్చి నడిపిస్తున్నారు. ఉప్పల్




క్రాస్‌రోడ్ నుంచి మెహిదీపట్నం మధ్య 300 నంబరుతో రోజూ 141 కిలో మీటర్ల ప్రయాణం చేస్తుంది. ఛార్జింగ్‌తో 117 యూనిట్ల కరెంటు వాడుతున్నారు. దీనికి యూనిట్‌కు రూ.10.16 చొప్పున రోజుకు రూ.1188.72 ఖర్చు అవుతోంది. డీజిల్‌తో పోలిస్తే రోజుకు రూ.1,491 మిగులు ఏర్పడింది. డిపో అవతల ఛార్జింగ్ పాయింట్ లేకపోవడంతో ఇప్పుడా బస్సును ఒక్క పూటే నడిపిస్తున్నారు. రెండు పూటలా తిప్పితే రోజుకు రూ.2,982 చొప్పున ఏడాదికి రూ.10.88 లక్షల ఆర్థిక ప్రయోజనం కలుగుతుందని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు.

దశల వారీగా అందుబాటులోకి : హైదరాబాద్? నగరాన్ని భవిష్యత్? తరాలకు కాలుష్య రహితంగా అందించాలనే ఉద్దేశంతో తెలంగాణ ఆర్టీసీ ఇప్పటికే ఎలక్ట్రిక్? బస్సులను నడుపుతోంది. ఇప్పటికే వీటి సంఖ్య నగరంలో 775కి చేరుకుంది. రానున్న మూడు నెలల్లో మరో 275 అందుబాటులోకి రానున్నాయి. 2027 నాటికి దశలవారీగా మరో రెండు వేల పైచిలుకు బస్సులు హైదరాబాద్ నగరంలో అందుబాటులోకి వస్తాయని ఆర్టీసీ అధికార వర్గాలు చెబుతున్నాయి. ఎలక్ట్రిక్? వాహనాల వైపు ప్రజలను ప్రోత్సహించేందుకు రిజిస్ట్రేషన్? ఫీజును కూడా మినహాయింపును ఇచ్చింది. ఇవే కాకుండా పలు రకాల పన్నులను కూడా తీసివేసింది.

# కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచేలా ఇంగ్లీష్ అల్గారిథమ్

(హైదరాబాద్)

రాష్ట్రంలోని ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు ఆంగ్ల భాషా ప్రావీణ్యాన్ని పెంచే లక్ష్యంతో తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ (ట్రస్మా), తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్‌తో చేతులు కలిపింది. ఈ మేరకు ఇంగ్లిష్ అల్గోరిథం అనే వినూత్న కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయడానికి టీజీసీహెచ్‌ఈ చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డిని ట్రస్మా ప్రతినిధి బృందం టీజీసీహెచ్‌ఈ కార్యాలయంలో కలిసింది. ఈ సందర్భంగా విద్యార్థులలో నైపుణ్యం ఆధారిత అభ్యాసం, ముఖ్యంగా ఇంగ్లిష్ భాషా ప్రావీణ్యాన్ని మెరుగుపరచడం ద్వారా విద్యావిజయం, ఉపాధి, పోటీ పరీక్షల సంసిద్ధతను సాధించాలనే సీఎం దార్శనికతను అనుగుణంగా ఉన్నత విద్యా మండలి "ఇంగ్లీష్ అల్గోరిథం" అనే వినూత్న పాఠ్య ప్రణాళిక, పద్ధతిని అభివృద్ధి చేసింది.

ఇది విద్యార్థుల ఇంగ్లీష్ కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమంలో కృత్రిమ మేధస్సు (ఏఐ) ఉపయోగించి రూపొందించిన డిజిటల్ లెర్నింగ్ కంటెంట్, ప్రత్యేకించి వినడం, మాట్లాడటం ప్రావీణ్యంపై దృష్టి సారించే నిర్మాణాత్మక అభ్యాసాలు ఉన్నాయి. ఇది తెలంగాణ ఉన్నత విద్యా శాఖ అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆసక్తిగల విద్యార్థులందరికీ ఉచితంగా అందుబాటులో ఉంటుంది.

తమ సభ్య పాఠశాలల్లో విద్యార్థులలో, ముఖ్యంగా ప్రారంభ తరగతుల నుండే, ఇంగ్లిష్ కమ్యూనికేషన్‌ను బలోపేతం చేయడానికి ఈ కార్యక్రమాన్ని స్వీకరించడానికి ట్రస్మా ప్రతినిధి బృందం ఆసక్తి చూపింది. కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి ఉపాధ్యాయ శిక్షణ సెషన్లను ఏర్పాటు చేయాలని ట్రస్మా ప్రతిపాదించింది. ట్రస్మా చొరవను ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి, ప్రోగ్రామ్ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రొఫెసర్ రాజేష్ అభినందించారు. ట్రస్మా సభ్య పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ మద్దతు ఇవ్వడానికి సానుకూలంగా అంగీకరించారు. ఈ సహకారం వల్ల రాష్ట్రంలోని 34 లక్షల మంది ప్రైవేట్ విద్యార్థులందరికి ఉచితంగా ఇంగ్లీష్ అల్గోరిథం వేదిక అందుబాటులోకి వస్తుందన్నారు.

ఈ సందర్భంగా ట్రస్మా అధ్యక్షుడు మధుసూదన్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం రాష్ట్రంలోని ప్రతి చిన్నారికి నాణ్యమైన, నైపుణ్యం ఆధారిత విద్యను అందించాలనే ట్రస్మా లక్ష్యానికి అనుగుణంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం పాఠశాల, ఉన్నత విద్యా ప్రమాణాల మధ్య అంతరాన్ని తగ్గిస్తుందన్నారు. విద్యార్థులకు అవసరమైన 21వ శతాబ్దపు కమ్యూనికేషన్ నైపుణ్యాలను అందిస్తుందన్నారు. ట్రస్మా ప్రతినిధి బృందంలో రాష్ట్ర అధ్యక్షుడు సాదుల మధుసూదన్, జనరల్ సెక్రటరీ ఎన్. రమేష్ రావు, నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ట్రస్మా ఎన్నికల కమిషన్ సభ్యుడు పోలపల్లి సుందర్, నిర్మల్ జిల్లా అధ్యక్షుడుఎస్. శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

# జీఎస్టీ తగ్గిన వస్తువులను అధిక ధరలకు అమ్ముతున్నారా?.. ఈ విధంగా ఫిర్యాదు చేయండి!



(హైదరాబాద్)

ఓ వ్యక్తి తన ఇంటి నిర్మాణానికి కావాల్సిన కొన్ని వస్తువులు కొనుగోలు చేస్తే జీఎస్టీతో సహా రూ.65,000 లెక్కతేలింది. "జీఎస్టీ తగ్గింది కదా ఎందుకు ఇంత రేట్లు" అని షాపు యజమానిని అడిగితే అన్నింట్లో తగ్గలేదని చెప్పారు. ఈ విషయంపై ఎవరిని అడగాలో తెలియక డబ్బు చెల్లించి వస్తువులు తీసుకెళ్లాల్సి వచ్చింది. జీఎస్టీ తగ్గించారు. కానీ మాకా ప్రయోజనాలు అందలేదు. ఇది చాలా మంది వినియోగదారులు చెబుతున్నారు. మరి దీనిపై ఎవరిని అడగాలి? ఫిర్యాదులు ఎవరికి చేయాలి? తెలుసుకుందాం..

దేశవ్యాప్తంగా జీఎస్టీ 2.0 సంస్కరణలు అమల్లోకి వచ్చినా ఏ వస్తువులపై జీఎస్టీ తగ్గిందనే అవగాహన లేక చాలా మంది వినియోగదారులే కాక దుకాణాల యజమానులు ఇబ్బందులు పడుతున్నారు. కొన్నిచోట్ల నూతన స్టాక్‌కే వర్తిస్తుందని, పాతదానికి కుదరదని చెబుతుండడంతో మాకు జీఎస్టీ ఫలాలు అందడం లేదని ప్రజలు అంటున్నారు. దీనిపై ఎవరికి కంప్లైంట్? చేయాలో తెలియక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఇబ్బందులకు చెక్ పెట్టేందుకు, సీబీఐసీ (సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్‌డైరెక్ట్ ట్యాక్సెస్ అండ్ కస్టమ్స్), నేషనల్ కన్స్యూమర్ హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేసింది. వినియోగదారులు నేరుగా కాల్ చేసి కంప్లైంట్ చేయవచ్చు. లేదా వాట్సప్ నంబర్‌కు మెసేజ్ చేయవచ్చు. వారు స్పందించి మీరు తీసుకున్న వస్తువుకు జీఎస్టీ తగ్గిన రేటు వర్తిస్తుందా లేదా అనేది నిర్ధారించి, అవసరం అయితే చర్యలు తీసుకుంటారు.

కేంద్రం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలు-2025ను జాతీయ వినియోగదారుల హెల్ప్‌లైన్‌కు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ అనుసంధానం చేసింది. సవరించిన జీఎస్టీ ధరలు, మినహాయింపులపై వినియోగదారుల అనుమానాలు, కంప్లైంట్ పెరుగుతాయనే అంచనాతో పోర్టల్‌లో ప్రత్యేకంగా ఒక విభాగాన్ని ఏర్పాటు చేసింది.

బ్యాంకింగ్, ఆటోమొబైల్స్, ఈ-కామర్స్, ఎఫ్ఎంసీజీ తదితర ప్రధాన రంగాలకు సంబంధించిన జీఎస్టీపై కంప్లైంట్స్? వినియోగదారులు నేరుగా తెలియజేయవచ్చు.

షాపింగ్ మాల్స్, దుకాణాలు, సూపర్ మార్కెట్లు, రెస్టారెంట్స్ వద్ద జీఎస్టీ తగ్గించిన విధానాన్ని తెలియజేస్తూ బోర్డులు ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం దిశానిర్దేశం చేసింది.

జీఎస్టీ 2.0 రాకముందు ఉన్న స్టాక్‌పై సవరించిన ఎమ్మార్పీని స్టాంపింగ్, స్టిక్కర్ లేదా ఆన్‌లైన్ ప్రింటింగ్ ద్వారా మార్చుకునే అవకాశాన్ని ఇచ్చింది.

**ఎలా ఫిర్యాదు చేయాలంటే? : -**

జీఎస్టీ ప్రయోజనాలపై కంప్లైంట్స్?ను టోల్ ఫ్రీ నంబరు 1915 ద్వారా తెలియజేయవచ్చు. 17 భాషల్లో ఈ అవకాశం ఉంది.

consumerhelpline.gov.in పోర్టల్‌లో వన్-టైమ్ సైన్‌అప్, ఈ-మెయిల్ ధ్రువీకరణ ద్వారా యూజర్ ఐడీ, పాస్‌వర్డ్ సృష్టించుకుని కంప్లైంట్స్ నమోదు చేయవచ్చు.

ఇందులో వినియోగదారులు తమ కంప్లైంట్స్‌కు సంబంధించిన పత్రాలను కూడా అప్‌లోడ్ చేయవచ్చు.

8800001915 నంబరుకు ఎస్ఎంఎస్ పంపిస్తే వినియోగదారులను హెల్ప్‌లైన్ బృందం సంప్రదిస్తుంది. ఇదే నంబర్?కు వాట్సప్ ద్వారా కూడా సమాచారం అందించవచ్చు.

ఎన్‌సీహెచ్ యాప్, ఉమంగ్ యాప్ ద్వారా కూడా కంప్లైంట్స్ చేయవచ్చు.

ఇలా వచ్చిన కంప్లైంట్స్‌కు పరిష్కారం చూపుతారు, లేదా వినియోగదారులకు అవగాహన కలిగిస్తారు.

జీఎస్టీ సంస్కరణల తరువాత అక్టోబరు నెల మొదటి వారం వరకు జాతీయ వినియోగదారుల హెల్ప్‌లైన్‌కు 3,981 మంది కంప్లైంట్స్ చేశారు.

ఎక్కువగా కంప్లైంట్ వచ్చింది : పాల రేట్లపై

తరువాత స్థానం : ఎలక్ట్రానిక్ ఉత్పత్తులపై

# భాగ్యనగరానికి వన్నెతెస్తున్న కళాత్మక అందాలు..

## పర్యాటకులను ఆకట్టుకునేలా థీమ్ ఆధారిత ప్రతిమలు





(హైదరాబాద్)

విశ్వనగరంగా పేరుగాంచిన హైదరాబాద్‌ను మరింత సుందరంగా చేసేందుకు నగరపాలక సంస్థ ప్రధాన కూడళ్లను అందంగా ముస్తాబు చేస్తోంది. పర్యాటకులతోపాటు ప్రజలను ఆకట్టుకునేలా థీమ్ ఆధారిత కూడళ్లతోపాటు పైవంతెనల కింద అందమైన చిత్రాలు, పూల మొక్కలు, ఇతర అలంకరణలతో చేస్తోంది. కొన్నిచోట్ల సందేశాత్మక చిత్రాలు, బొమ్మలతో నగర కూడళ్లను తీర్చిదిద్దుతోంది బల్దియా..

పర్యాటకులను ఆకట్టుకునేవిధంగా : హైదరాబాద్ నగరం అంటే కిక్కిరిసిపోయిన ట్రాఫిక్, రణగొణ ధ్వనులు, నిత్యం రోడ్లపై బారులు తీరే వాహనాలు ఎటు చూసినా పెద్దపెద్ద భవనాలతో కాంక్రీట్ జంగిల్ లా కన్పిస్తుంది. అయితే దేశ విదేశీ పర్యాటకులను ఆకట్టుకునేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది నగరపాలక సంస్థ. నగర సుందరీకరణ కోసం బల్దియా ప్రత్యేక ప్రాజెక్టు చేపట్టింది.

దీనిలోభాగంగా ఫుట్‌పాత్ పక్కనున్న గోడలు, పైవంతెనలు, పాదచారుల బాట వెంట తెలంగాణ అస్తిత్వాన్ని, నగర చరిత్రను కళ్లకు కట్టేలా చిత్రాలు గీయించటంతోపాటుగా ప్రధాన సర్కిళ్లలో ప్రత్యేకమైన సందేశం ఇచ్చేలా విగ్రహాలు, బొమ్మలు ఏర్పాటు చేశారు. ఇవి సందర్శకులను మంత్రముగ్ధులను చేసేలా ఉంటున్నాయి. 12 ట్రాఫిక్ కూడళ్లను అభివృద్ధి చేసి సుందరంగా తీర్చిదిద్దాలని జీహెచ్ఎంసీ నిర్ణయించింది. దీనికోసం రూ.149 కోట్లు కేటాయించి ఒక్కో కూడలికి సుమారు 3 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని అధికారులు చెబుతున్నారు.

సందేశాన్నిచ్చేవిధంగా : రద్దీగా ఉండే రోడ్ల మధ్య కూడళ్లలో ఏర్పాటు చేసిన ప్రత్యేక అలంకరణ మనసును దోచేస్తున్నాయి. ఒక్కో సర్కిల్‌లో ఉన్న బొమ్మలు ఒక్కో సందేశాన్ని ఇస్తున్నాయి. సికింద్రాబాద్‌లోని ఓ కూడలిలో వీణ వాయిద్యాల అలంకరణ సంగీత స్ఫూర్తిని గుర్తుచేస్తోంది. మన సంప్రదాయ కళలకు ఇది ఒక ప్రతీకగా నిలుస్తోంది. నారాయణగూడ కూడలిలో మనిషి చేతుల్లో గ్లోబ్ విశ్వనగర స్ఫూర్తిని తెలుపుతూ పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత అనే విషయాన్ని గుర్తుచేస్తోంది. సీతాకోక చిలుకలు, బాతులు, డాల్ఫిన్స్ జంతువుల విగ్రహాలతో అలంకరించిన కూడళ్లు నగరంలో జీవ వైవిధ్యాన్ని గుర్తు చేసేలా ఉన్నాయి.

సందర్శకులకు ప్రత్యేక అనుభూతిని కలిగిస్తూ : అబిడ్స్ వద్ద ఏర్పాటు చేసిన పోస్టాఫీసు అలంకరణ ఇది భాగ్యనగర వారసత్వానికి ప్రతీకగా కనిపిస్తోంది. సమీపంలో పోస్టాఫీసు ఉండటంతో అక్కడి ప్రత్యేకత చాటుతోంది. ప్రతీ సర్కిల్ వెనుక ఒక అర్థం, సందేశం ఉంది. మరీ ముఖ్యంగా రాత్రి వేళ మిరుమిట్లు గొలిపే రంగు రంగుల విద్యుత్ దీపాలంకరణలు నగర కూడళ్లకు వన్నె తెస్తూ ఓ ప్రత్యేక అనుభూతి కలిగిస్తున్నాయి. సుందరీకరణలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రతీకలు నగర వాసులకే కాదు సందర్శకులను నయనానందాన్ని కలగజేస్తున్నాయి.

వర్టికల్ గార్డెన్స్‌తో పచ్చదనం : నగర సుందరీకరణ కోసం జీహెచ్ఎంసీ ఇప్పటికే అనేక చర్యలను చేపట్టింది. ముఖ్యంగా ఫ్లైఓవర్స్ కింద, నాళాల దగ్గర వర్టికల్ గార్డెన్స్‌ను ఏర్పాటు చేసింది. వర్టికల్ విధానంలో మొక్కలను పెంచుతూ నగర వాసులకు పచ్చదనాన్ని ఇంపుగా కనిపించే విధంగా చర్యలు చేపట్టింది. ఖైరతాబాద్ వద్ద ఉన్న వర్టికల్ గార్డెన్ 10 ఫీట్ల ఎత్తు 260 అడుగుల పొడవు ఉంటుంది. ఇక్కడ రూ.32 లక్షల వ్యయంతో 14000 మొక్కలను నాటారు. నాలాల దగ్గర చిన్న చిన్న ప్లాస్టిక్ కుండీలను వరసుగా చేర్చి నిలువుగా అమర్చుతారు వాటిలో మొక్కలను పెడతారు. దీని ద్వారా చూపరులకు పచ్చదనం ఇంపుగా కనిపిస్తుంది.

# ఎంఎన్‌జేలో క్యాన్సర్ రోగులకు కొత్త జీవితం



(హైదరాబాద్)

"తీవ్ర అస్వస్థతకు గురైన ఓ చిన్నారిని తల్లిదండ్రులు ఆసుపత్రికి తీసుకెళ్తే...వివిధ రకాల పరీక్షలు చేసి రక్త క్యాన్సర్‌తో బాధపడుతున్నట్లు తేల్చారు. చికిత్స చేసే స్థోమత లేకపోవడంతో ఎంఎన్‌జేలో చేర్పించారు. భారమంతా వైద్యులపై వేశారు. ఎముక మజ్జ(బోన్‌మ్యారో)తో తిరిగి చిన్నారి కోలుకుంటుందని వైద్యులు భరోసా ఇచ్చారు. చిన్నారి సోదరి నుంచి సేకరించిన మూల కణాలను క్యాన్సర్‌తో బాధపడుతున్న చిన్నారికి మార్పిడి చేయడంతో మూడు నెలల్లోనే తిరిగి కోలుకోవడంతో ఆ తల్లిదండ్రుల ఆనందంతో వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు."

ఎంతోమంది రోగులకు ప్రభుత్వ ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రి కొత్త జీవితం ప్రసాదిస్తోంది. తీవ్రమైన రక్త క్యాన్సర్లతో బాధపడుతూ ఇక జీవితంపై ఆశలు సన్నగిల్లుతున్న తరుణంలో బోన్‌మ్యారో మార్పిడితో క్యాన్సర్ మహమ్మారి నుంచి కోలుకునేలా చేస్తోంది. కార్పొరేట్ ఆసుపత్రిలో రూ.15 లక్షల నుంచి రూ.30 లక్షల వరకు అయ్యే ఈ చికిత్సలను ఇక్కడ ఉచితంగా అందిస్తున్నారు. గడిచిన 2 ఏళ్లలో దాదాపు 130 బోన్‌మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ సర్జరీలు విజయవంతంగా పూర్తి చేశారు. లుకేమియా, లింఫోమా, మల్టిపుల్ మైలోమాతోపాటు తలసీమియా, మరికొన్ని ఆటోఇమ్యూన్ వ్యాధులకు బోన్‌మ్యార్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జరీలు అవసరమవుతాయి. ఎంతో సంక్లిష్టమైన ఈ మార్పిడి సర్జరీలు గతంలో కేవలం కార్పొరేట్ ఆసుపత్రిలో ఉండేవి. అధిక మొత్తం ఖర్చుతో కూడిన వ్యవహారం కావడంతో సామాన్యులకు ఈ చికిత్సలు దూరమే. రెండేళ్ల క్రితం ఎంఎన్‌జేలో దీనికి సంబంధించి ల్యాబ్, యంత్రాలు అందుబాటులోకి రావడంతో ఈ చికిత్సలు సాధ్యమవుతున్నాయి.

**రెండు పద్ధతుల్లో..** ఆటోలోగస్ పద్ధతిలో రోగి సొంత మూల కణాలను సేకరించి వాటిని ల్యాబ్‌లో బలోపేతం చేసిన తర్వాత తిరిగి రోగికి ఎక్కిస్తారు. ఆలోజెనిక్ పద్ధతిలో హ్యూమన్ ల్యూకోసైట్ యాంటిజెన్(హెచ్ఎల్ఏ) మ్యాచ్ అయిన దాత(రోగి సోదరుడు లేదా సహోదరి) మూలకణాలను సేకరించి తిరిగి వాటిని రోగి శరీరంలో ప్రవేశపెడతారు. ఇలా చేయడం వల్ల శరీరంలో కొత్త కణాలు ఉత్పత్తి అయిన క్యాన్సర్ కణాలను నశింపజేస్తారు. ఈ ప్రక్రియ చేసేముందు రోగికి హైడోస్ కీమో లేదా రేడియేషన్ థెరపీ ద్వారా ఎముక మజ్జలోని అనారోగ్య కణాలను చనిపోయేలా చేస్తారు. అనంతరం దాత నుంచి సేకరించి కొత్త మూలకణాలను ట్రాన్స్‌ఫ్యూజన్ ద్వారా ఇంజక్ట్ చేస్తారు. వీటితో ఆరోగ్యకరమైన కొత్త కణాలు ఉత్పత్తి అవుతాయి. ఈ ప్రక్రియ తర్వాత రోగిని ఐసీయూలో ఉంచి కొన్ని రోజులు పర్యవేక్షిస్తారు. క్రమేపీ కోలుకొని క్యాన్సర్ నుంచి బయట పడతారు.

**బోన్‌మ్యారో మార్పిడి చికిత్సలు ఇలా...**

**1 నుంచి 15 ఏళ్లలోపు వారు: 60 మంది**

**15 నుంచి 25 లోపు వారు: 40 మంది**

**25 ఏళ్లు దాటిన వారు: 30 మంది**

## సంపాదకీయం

# 'మహాగట్' సవాల్

బీహార్ శాసనసభ ఎన్నికలను ఎదుర్కొంటున్న ఇండియా బ్లాక్ (మహా గట్‌బంధన్) తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్‌ను ఏకాభిప్రాయంతో ప్రకటించి అధికార జేడీయూ నేతృత్వంలోని ఎన్డీయేకి తిరుగులేని సవాల్ విసిరింది. అంతేకాదు, ఎన్నికలకు ముందుగానే తమ ఉప ముఖ్యమంత్రి అభ్యర్థిగా వికాశ్ శీల్ ఇన్సాన్ పార్టీ (విఐపి) అధ్యక్షుడైన ముఖేష్ సహాని పేరును సైతం ప్రకటించి ఎన్నికల సమరానికి సై అంది. ఇండియా బ్లాక్ తీసుకున్న ఈ నిర్ణయంతో ఇంతకాలం ప్రతిపక్ష ఇండియా బ్లాక్‌లో ఐక్యత లేదంటూ బీజేపీ, జేడీయూ దళం లంకించుకున్న ప్రచారాన్ని తిప్పికొట్టినట్లయింది. మహా గట్‌బంధన్ ఇచ్చిన షాక్‌తో ఎన్డీయే పరిస్థితి గుక్కతిప్పుకోలేకుండా ఉంది. తమ భాగస్వామ్య పార్టీల మధ్య సీట్ల సర్దుబాటులో ఎలాంటి ఇబ్బందులూ లేవని డాంబికాలు పలుకుతున్న ఎన్డీయే తమ సీఎం అభ్యర్థి ఎవరో ఎన్నికల అనంతరమే ప్రకటిస్తామని బీజేపీ, అమిత్‌షా దాటవేస్తూ వచ్చారు. జేడీయూ చీఫ్, ముఖ్యమంత్రి నితీష్ కుమార్ నేతృత్వంలో ఎన్డీయే ఎన్నికలకు వెళుతోందని అంటూనే, ఈ సారి నితీష్ సీఎం అవుతారన్న గ్యారంటీ లేదని చెప్పకనే చెప్పారు. దీన్నిబట్టి నితీష్ మెడపై బీజేపీ కత్తి వేలాడతీసిందని అర్థమవుతుంది.

బీహార్‌లో గత దశాబ్దంన్నరలో నితీష్ వేసిన వేషాలు అన్నీ ఇన్నీ కావు. పదవే లక్ష్యంగా కూటములు ఫిరాయించిన చరిత్ర ఆయన స్వంతం. ఆయన విధానాన్ని బీజేపీ అందివచ్చిన ప్రతిసారీ వల వేసి ఉపయోగించుకుంది. 2020 అక్టోబర్-నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తొలుత బీజేపీ పంచన చేరి నితీష్ ముఖ్యమంత్రి అయ్యారు. ఆ పార్టీ తనను ఇబ్బంది పెడుతోందని పదవికి రాజీనామా చేసి మహా గట్‌బంధన్ వైపు వచ్చి తిరిగి సీఎంఅయ్యారు. రెండేళ్లన్నా గడవక ముందే, సరిగ్గా సార్వత్రిక ఎన్నికల ముంగిట 2024 జనవరిలో ఎన్డీయే తీర్థం పుచ్చుకొని పదవి కాపాడుకున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి కావాల్సిన సీట్లు తగ్గగా తన సీట్లతో భుజం కాసి కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో నితీష్ పార్టీకి బిజెపి కంటే తక్కువ సీట్లచ్చినా ఆయన్నే సిఎం కుర్చీలో కూర్చోబెట్టామంటున్న బీజేపీ పస్తుత ఎన్నికల్లో తన గొంతును సవరిస్తోంది. మొత్తం 243 సీట్లలో బీజేపీ,జేడీయూ చెరో 101 పోటీ చేసి, తతిమ్మా స్థానాలను తమ పార్టనర్లకు కేటాయించాయి. కూటమి విస్తృత ప్రయోజనాల కోసం తాము గతంలో పోటీ చేసిన సీట్ల కంటే ఇరువురం దిగొచ్చి తగ్గించుకున్నామని బీజేపీ చెబుతున్నదాంట్లో నిజం కనిపించదు. రాష్ట్రంలో బలమైన ప్రాంతీయ పార్టీ జేడీయూను మింగేసి ఆ స్థానాన్ని బీజేపీ ఆక్రమిస్తోందని కొన్నేళ్ల బీహార్ రాజకీయ పరిణామాలను బట్టి తెలుస్తుంది.

బీజేపీ ఈ నైజం పలు రాష్ట్రాల్లో ఇప్పటికే రుజువైంది. అందుకు తార్కాణం మహారాష్ట్రనే. సిఎం ఏక్‌నాథ్ షిండే (శివసేన గ్రూపు) నేతృత్వంలో ఎన్‌డిఎ అసెంబ్లీ ఎన్నికల్లో పాల్గొన్నప్పటికీ.. బీజేపీకి ఎక్కువ సీట్లు రావడంతో సీఎం పదవిని బీజేపీ తీసుకొని కూటమి పొత్తు ధర్మానికి నీళ్లదిలింది. అటువంటిదే బీహార్‌లో నితీష్ విషయంలో బీజేపీ చేయదని గ్యారంటీ లేదు.

బీహార్‌లో గెలిచేందుకు బీజేపీ తొక్కని అడ్డదార్లు లేవు. ఎన్నికల సంఘాన్ని ప్రభావితం చేసి ప్రత్యేక ఓటర్ల సవరణ (ఎస్‌ఐఆర్)ను ప్రయోగించింది. ఈ.సి కి ఎంతమాత్రం సంబంధం లేని పౌరసత్వ నిర్ధారణ అంశాన్ని చేర్చేలా పావులు కదిపింది. దీనిపై ప్రతిపక్షాలు సుప్రీం కోర్టు వరకు వెళ్లాల్సి వచ్చింది. ఏకంగా 65 లక్షల ఓట్లు తొలగించారు. దీనిపై విచారణకు సుప్రీం కోర్టు ఆదేశించినా ఇంకా పూర్తి స్థాయిలో విచారణ లేదు. ఓట్ల చోరీపై మహా గట్‌బంధన్ పెద్ద ఆందోళనే చేసింది. రెండు దశల ఎన్నికల్లో అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహరణకు గురువారంతో తుది గడువు ముగిసింది. మహా గట్‌బంధన్‌కు సంబంధించి 11 సీట్లలో స్నేహపూర్వక పోటీలు కొనసాగుతున్నాయి. నితీష్ ప్రభుత్వంపై ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోందని ఇప్పటికే ముందస్తు సర్వేలు చెప్తున్నాయి. రాజ్యాంగ విధ్వంసానికి, నిరంకుశత్వాన్ని పాదుకొల్పుతున్న బీజేపీని నిలువరించడం అత్యవసరం. బీహార్‌లో బీజేపీ, దాని మిత్రులను ఓడిస్తేనే కేంద్రంలో బీజేపీ సంకీర్ణ ప్రభుత్వ మతతత్వ-కార్పొరేట్ విధానాలకు కొంత మేరకైనా బ్రేకులు పడతాయి. ఆ లక్ష్య సాధన కోసం తమలోని చిన్న చిన్న ఇబ్బందులను పరిష్కరించుకొని మహా గట్ బంధన్ పని చేయాలని రాజ్యాంగ ప్రేమికులు, ప్రజాస్వామ్యవాదులు కోరుకుంటున్నారు.

# ఫ్యూచర్ లీడర్ లోకేష్ నా..?



విజయవాడ, : చంద్రబాబు తర్వాత ఎవరు.. ఈ ప్రశ్నకు టీడీపీలో అయితే ఆన్సర్ వెంటనే వస్తుంది నారా లోకేష్ అని..! మరి కూటమి ప్రభుత్వంలో ఎవరు..? అది చెప్పడం కొంచం కష్టం.. అయితే ఆ కష్టాన్ని ప్రధాని మోదీ ఈజీ చేస్తున్నారా.. ? నారా లోకేష్‌ను ఫ్యూచర్ లీడర్‌గా రెడీ చేస్తన్నారా..?ఏపీలో ఎన్నికలు కొత్త 'సన్‌రైజ్'ను తీసుకురావచ్చు, కానీ 'సన్ సెట్' కూడా జరుగుతుంది" అని మోదీ చంద్రబాబు, లోకేష్‌లను ఉద్దేశించి విమర్శించారు. ఇక్కడ సన్‌సెట్ అంటే నారా లోకేష్ రాజకీయ భవితవ్యం ఆ ఎన్నికలతో ముగిసిపోతుందన్నది మోదీ మాటల అంతరార్థం అదే నరేంద్రమోదీ .. అదే కర్నూలులో ఇప్పుడు ప్రధానిగా అధికారిక హోదాలో నారా లోకేష్ కు ఎనలేని ప్రాధాన్యత ఇచ్చారు. అవసరానికి మించి ఎలివేషన్ ఇస్తున్నారు. చిన్నబాబుతో ప్రత్యేక సమావేశాలు.. ఆయన్ను ప్రత్యేకంగా పొగడటాలు.. ట్వీట్‌లలో ప్రత్యేక ప్రస్తావనలు..వీటన్నింటి ద్వారా ప్రధాని మోదీ నారా లోకేష్ ఫ్యూచర్ లీడర్ అన్న సంకేతాలు ఇస్తున్నారా..?ప్రస్తుతానికి ఇది అప్రస్తుతమే కానీ? ఓ చర్చ అయితే పార్టీలో నడుస్తుంటుంది కదా.. టీడీపీలో అయితే దీనిపై పెద్దగా ఆలోచించడానికేం ఉండదు.. చంద్రబాబు తర్వాత లోకేషే.. ! అయితే పార్టీలో పొజిషన్ కాకుండా.. ప్రభుత్వంలో పొజిషన్ గురించి మాట్లాడుకున్నప్పుడు దీనికి ఆన్సర్ చెప్పడం అంత సులభం కాదు. పైగా చంద్రబాబు యాక్టివ్‌గా ఉన్నంత కాలం ఆయన నాయకత్వమే ఉండే అవకాశం ఉంటుంది. ఏపీలో బీజేపీ మైనర్ పార్టీ కాబట్టి.. ఈ కూటమిలో కీలకంగా ఉన్న జనసేన, బాగా పాపులారిటీ ఉన్న జనసేనాని, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా లోకేష్ కు పోటీదారు అవుతారు. అయితే ఈ డిస్కషన్ రాకుండా చేసేందుకు రెండు పార్టీల నేతలు ఈ చర్చను రానివ్వరు. పైగా పవన్ కల్యాణ్ చంద్రబాబు నాయకత్వంలోని ప్రభుత్వంలో ఇంకో 15 ఏళ్లు ఉండాలని పలు సందర్భాల్లో చెప్పారు. లోకేష్ కూడా తన రాజకీయ భవితవ్యంపై చర్చ రాకుండా జాగ్రత్త పడతారు.. కూటమి ప్రభుత్వ ప్రమాణ స్వీకారం జరిగిన విషయాన్ని గుర్తుచేసుకుంటే.. అప్పట్లో పవన్ కల్యాణ్‌కు ప్రధాని మోదీ ఇచ్చిన ప్రాధాన్యత తెలుస్తుంది. ప్రమాణ స్వీకార వేదికపై పవన్‌ను ప్రత్యేకంగా పక్కకు పిలవడం? ఆ తర్వాత అమరావతి 2.0 కార్యక్రమంలోనూ పవన్ కు ప్రాధాన్యత ఇవ్వడం? మరో సందర్భంలో ఆయన్ను పెనుగాలిగా అభివర్ణించారు. ఇప్పటికీ పవన్ కల్యాణ్ పట్ల ఆ ప్రత్యేకమైన అభిప్రాయం ఉంది. అయితే ఈ మధ్య కాలంలో లోకేష్ ఢిల్లీ స్థాయిలో రైజ్ అయ్యారు.

కూటమిలో కీలకంగా ఉన్నప్పటికీ జాతీయ స్థాయిలో మాత్రం లోకేష్ లో ప్రొఫైల్ మెయింటెయిన్ చేసేవారు. అయితే విశాఖలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం తర్వాత లోకేష్ రేంజ్ పెరిగింది. గిన్నీస్ రికార్డ్ స్థాయిలో దాని నిర్వహణ విషయంలో లోకేష్ చూపిన చొరవను ప్రధాని గుర్తించారు. వేదిక మీదనే ప్రత్యేక స్థానాన్నిచ్చారు. ఆ తర్వాత వచ్చి తనను కలవాలంటూ పిలిచారు. ప్రధాని ఆహ్వానం మేరకు లోకేష్ కుటుంబంతో సహా వెళ్లి మోదీని కలిశారు. ఆయనతో కలిసి దాదాపు గంటన్నర సేపు డిన్నర్ మీటింగ్ చేశారు. అప్పటి నుంచే మోదీతో లోకేష్ అటాచ్‌మెంట్ పెరిగింది. ఆ తర్వాత లోకేష్ ఢిల్లీ వెళ్లడం కూడా పెరిగింది. చాలామంది కేంద్రమంత్రులను తరుచూ కలుస్తున్నారు. గుగూల్ ను విశాఖకు రప్పించడంతో ఆయన ఖ్యాతి అమాంతం పెరిగిపోయింది. ప్రధాని సహకారం లేకుండా ఇది జరిగే అవకాశం లేదు. యోగాంధ్ర సక్సెస్ గురించి ఆయన కేంద్ర కేబినెట్‌లో మాట్లాడారు. నిన్న కర్నూల్ పర్యటన తర్వాత.. ట్వీట్ చేసిన ప్రధానమంత్రి? ప్రత్యేకంగా లోకేష్‌ను మెన్షన్ చేశారు. దీనిని బట్టే ఆ ట్వీట్‌కు ఉన్న ప్రాధాన్యత తెలుసుకోవచ్చు. ప్రత్యేకంగా చెప్పడానికి లోకేష్ ఏమీ ముఖ్యమంత్రి కాదు కదా? లోకేష్‌కు ఆ స్థాయి ఎలివేషన్ ఇవ్వడానికి ప్రధానికున్న ప్రధానమైన కారణం ఏంటి.ఈ ఎన్నికల్లో అప్రతిహత విజయంతో కూటమి ఏపీలో తిరుగులేని స్థానంలో ఉంది కానీ.. 2019కి ముందు పరిస్థితి వేరు. ప్రధాని హోదాలో నరేంద్ర మోదీతో సహా.. బీజేపీ మొత్తం లోకేష్‌ను కూడా టార్గెట్ చేసింది. అంటే 2019కి ముందు నారా లోకేష్ పై ప్రధాని మోదీకి తీవ్రమైన వ్యతిరేకత భావం ఉంది. వారసత్వంగా వచ్చి ప్రజలపై పెత్తనం చేయాలనుకుంటున్నారని భావనకు వచ్చారు. సమర్థత ఉన్న వారసులను ప్రోత్సహించడానికి మోదీ వెనుకాడరు. కానీ ప్రజలపై బలవంతంగా రుద్దితేనే వ్యతిరేకిస్తున్నారు. లోకేష్ విషయంలో అప్పట్లో ఆయన అదే ఫీల్ అయ్యారని ప్రచారసభల్లోని మాటలను బట్టి అర్థమైపోతుంద ఆ తర్వాత ఐదేళ్లకు పరిస్థితులు మారాయి. 2024లో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అయితే ఈ కూటమి కట్టడంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రత్యేక చొరవ చూపారని.. బీజేపీని టీడీపీని కలపడానికి తన వంతు కృషి చేశారని జనసేన నేతలు .. పవన్ కల్యాణ్ కూడా చెబుతుంటారు. దానికి తగ్గట్లుగా ప్రధాని ఆయనకు ప్రాధాన్యం కూడా ఇచ్చారు. "రాష్ట్రవ్యాప్తంగా 'సూపర్ జీఎస్టీ , సూపర్ సేవింగ్స్' ప్రచారాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, ముఖ్యంగా మంత్రి నారా లోకేష్ గారికి అభినందనలు తెలియజేస్తున్నాను. సృజనాత్మక పోటీల ద్వారా, యువతలో జీఎస్టీ పట్ల అవగాహన పెంచగలిగారు.." అని అభినందించారు. ప్రత్యేకంగా ట్వీట్ కూడా చేశారు. ఇటీవలి కాలంలో ప్రధాని మోదీ .. నారా లోకేష్ పై ప్రత్యేకమైన అభిమానం చూపిస్తున్నారు. వ్యక్తిగత అంశాలపైనా సలహాలు ఇస్తున్నారు. కర్నూలులో హెలికాప్టర్ వద్ద ఆహ్వానం పలికినప్పుడు బాగా బరువు తగ్గావు అని లోకేష్‌ను అభినందించారు. లోకేష్ పై ప్రధాని మోదీ.. కూటమిలో పార్టీ నేత అయినందునే అభిమానం చూపిస్తున్నారని అనుకోలేము. వారసుడు అనే వ్యతిరేకతను మోదీ తుడిచేసుకున్నారని ఆయన సామర్థ్యాన్ని గుర్తించారని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. చంద్రబాబు తర్వాత లోకేష్ నాయకత్వాన్ని అన్ని రకలుగా మోదీ గుర్తిస్తున్నారా అన్న వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. జరుగుతన్న సంఘటనలు దానిని బలపరుస్తున్నాయి కూడా.,!ఇక్కడ ఇంకో విషయం జాగ్రత్తగా చూడాలి. పొత్తులతో పార్టీలను నడుపుతున్నప్పుడు.. మిత్రుల మనోభావాలను పట్టించుకోవాలి. పవన్ కల్యాణ్ నిర్ద్వందంగా చంద్రబాబు నాయకత్వాన్ని సమర్థిస్తున్నారు. ఇంకో 15 ఏళ్లైనా ఆయన నేతృత్వంలో పనిచేయడానికి సిద్ధమే అన్నట్లు మాట్లాడుతున్నారు. పవన్ కల్యాణ్ అలా అంటున్నారుని కానీ.. ఆయన పార్టీ క్యాడర్ మాత్రం ఆయన్ను ఎప్పుడు సీఎంగా చూద్దామా అన్న ఆతృతలో ఉంది.పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు వారికి నచ్చడం లేదు కూడా .. ఇక్కడ ఇంకో విషయం జాగ్రత్తగా చూస్తే.. పవన్ చంద్రబాబు నాయకత్వాన్ని అన్నారు కానీ.. టీడీపీ నాయకత్వం అనలేదు. అంటే టీడీపీలో ఎవరైనా అని చెప్పలేదు. అదే సమయంలో లోకేష్‌పైన వ్యతిరేకత కూడా వ్యక్తం చేయలేదు.

ఆయనతో చాలా సోదర, సుహృద్భావ రిలేషన్‌ను కొనసాగిస్తున్నారు. అంతేకాదు.. మరికొన్ని మంత్రిత్వ శాఖలను లోకేష్ నిర్వహించగలరు అని చెప్పడం ద్వారా ఆయన కూడా లోకేష్‌కు ఎలివేషన్ ఇస్తున్నట్లే అనుకోవచ్చు. ప్రస్తుతానికి అమరావతి, పోలవరం, విశాఖ ఆర్థిక రాజధాని, రాయలసీమ ఇండస్ట్రియల్ కేపిటల్ అనే స్పష్టమైన ఫోకస్‌తో కూటమి నడుస్తోంది. చంద్రబాబు నాయకత్వం విషయంలో కూటమిలో వాళ్లకు ఇసుమంతైనా వ్యతిరేకత లేదు. కాకపోతే.. ఈ మధ్య జరిగిన కొన్ని సంఘటనలు.. ప్రధాని స్థాయి వాళ్లు స్పందనలు లోకేష్ ప్రాధాన్యతను పెంచాయి. అందుకే ఆయన ఫ్యూచర్ లీడర్ అనే చర్చకు దారితీశాయి.

# పురుషుల్లో టెస్టోస్టిరాన్ స్థాయిలు తగ్గితే ఏమవుతుంది..?



స్త్రీ ఆరోగ్యానికి ఈస్ట్రోజెన్, ప్రొజెస్టిరాన్ అనే హార్మోన్లు ఉపయోగపడితే పురుషుల ఆరోగ్యానికి టెస్టోస్టిరాన్ హార్మోన్ ఉపయోగపడుతుంది. టెస్టోస్టిరాన్ పురుషుల్లో వృషణాల్లో ఉత్పత్తి అవుతుంది. ఇది పురుషుల్లో అనేక రకాల విధులను నిర్వహిస్తుంది. టెస్టోస్టిరాన్ వల్ల పురుషుల్లో శృంగార సామర్థ్యం పెరుగుతుంది. వీర్యం ఉత్పత్తి అవుతుంది. శుక్ర కణాలు నాణ్యంగా ఉంటాయి. అంగ స్తంభన సమస్య తగ్గుతుంది. టెస్టోస్టిరాన్ వల్ల పురుషుల్లో కండరాల నిర్మాణం జరుగుతుంది. దేహం దృఢంగా మారుతుంది. పురుషుల్లో ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉండేందుకు కూడా ఈ హార్మోన్ ఉపయోగపడుతుంది. టెస్టోస్టిరాన్ వల్ల పురుషుల్లో కొవ్వు పేరుకుపోవడం తగ్గుతుంది. దీని వల్ల దేహం దృఢంగా మారుతుంది. అలాగే శిరోజాల పెరుగుదలకు ఈ హార్మోన్ పనిచేస్తుంది. ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి, పురుష శక్తి సామర్థ్యాలకు, మూడ్ సరిగ్గా ఉండేందుకు, గొంతు లేదా కంఠ స్వరానికి కూడా టెస్టోస్టిరాన్ హార్మోన్ ఉపయోగపడుతుంది.

టెస్టోస్టిరాన్ ఎంత ఉండాలి..?: అయితే వృద్ధాప్యం వచ్చే వరకు పురుషుల్లో టెస్టోస్టిరాన్ స్థాయిలు అధికంగానే ఉంటాయి. కనుక ఆ వయస్సులో కూడా పురుషులు సంతానం పొందే సామర్థ్యాన్ని కలిగి ఉంటారు. 40 నుంచి 50 ఏళ్ల వయస్సు దాటిన తరువాత క్రమంగా టెస్టోస్టిరాన్ స్థాయిలు తగ్గుతాయి. దీంతో పురుషులు శక్తిహీనంగా మారుతారు. అయితే కొందరు యుక్త వయస్సులో ఉన్నవారికి టెస్టోస్టిరాన్ స్థాయిలు తక్కువగా ఉంటాయి. దీని వల్ల వారు శృంగారంలో చురుగ్గా పాల్గొనలేకపోతుంటారు అలాగే శక్తి సామర్థ్యాలు సైతం తక్కువగా ఉంటాయి. సంతాన లోపం కూడా ఉంటుంది. టెస్టోస్టిరాన్ స్థాయిలు తక్కువగా ఉంటే పలు లక్షణాలు కనిపిస్తాయి. పురుషుడిలో ఒక డెసిలీటర్‌కు గాను 300 నానోగ్రాముల వరకు టెస్టోస్టిరాన్ ఉంటుంది. అంతకన్నా తక్కువగా ఉంటే టెస్టోస్టిరాన్ లోపం ఉన్నట్లు భావించాలి. దీంతో శరీరంలో పలు లక్షణాలను గమనించవచ్చు.

టెస్టోస్టిరాన్ లోపిస్తే ఏమవుతుంది..?: పురుషులు శృంగారం పట్ల ఆసక్తిగా లేరంటే టెస్టోస్టిరాన్ స్థాయిలు తక్కువగా ఉన్నట్లు భావించాలి. అలాగే ఈ హార్మోన్ సరిగ్గా లేకపోతే అంగస్తంభనలు ఉండవు. వీర్యం చాలా తక్కువగా ఉత్పత్తి అవుతుంది. లేదా అసలు ఉత్పత్తి ఆగిపోతుంది.ఇక వీర్యంఉత్పత్తి అయినా శుక్ర కణాల సంఖ్య చాలా తక్కువగా ఉంటుంది. కొవ్వు అధికంగా ఉన్న వారిలో టెస్టోస్టిరాన్ స్థాయిలు తక్కువగా ఉంటాయి. స్త్రీలలో లాగా కొందరు పురుషులకు స్తనాలు పెరుగుతాయి.అలాంటి వారిలోనూ టెస్టోస్టిరాన్ సరిగ్గా ఉత్పత్తికాదు. ఈ హార్మోన్‌తక్కువగాఉంటేకొందరుపురుషులకు జననావయవాలదగ్గర టచ్ చేస్తే ఎలాంటిస్పందనఉండదు. టెస్టోస్టిరాన్ స్థాయిలు తక్కువగా ఉన్న పురుషులు ఎలాంటి శారీరక శ్రమ చేయకపోయినా తరచూ అలసటకు గురవుతుంటారు. తరచూ డిప్రెషన్‌తో బాధపడే పురుషుల్లోనూ ఈ హార్మోన్ స్థాయిలు తక్కువగా ఉంటాయి. ఈ హార్మోన్ తగ్గిన పురుషులు శక్తి లేనట్లు, నిస్సత్తువగా ఫీలవుతారు. కండరాలు బలహీనంగా మారుతాయి. ఎముకల సాంద్రత తగ్గుతుంది. ఎముకలు దృఢత్వాన్ని కోల్పోయి సులభంగా విరిగిపోతాయి. ఈహార్మోన్ తక్కువగా ఉండేపురుషులుతరచూచిరాకు పడుతుంటారు.

## ఈ లెవల్స్‌ను ఎలా పెంచుకోవాలి..?

ఇలా పెంచుకోవాలి..: టెస్టోస్టిరాన్ లోపం ఉంటే సాధారణంగా వైద్యులు మందులను ఇస్తారు. దీంతో ఈ సమస్య సులభంగా తగ్గిపోతుంది. అలాగే రోజూ వ్యాయామం చేయడం, వేళకు నిద్రించడం, ఒత్తిడి, ఆందోళనను తగ్గించడం, మద్యపానం, ధూమపానం మానేయడం వంటివి అలవాటు చేసుకుంటే టెస్టోస్టిరాన్ స్థాయిలను పెంచుకోవచ్చు. ఇక ఈ హార్మోన్ స్థాయిలను పెంచేందుకు గాను పలు ఆహారాలు కూడా ఎంతో మేలు చేస్తాయి. జింక్ అధికంగా ఉండే బాదంపప్పు, జీడిపప్పు, గుమ్మడికాయ విత్తనాలు, పొద్దు తిరుగుడు విత్తనాలను ఆహారంలో భాగం చేసుకుంటే టెస్టోస్టిరాన్ స్థాయిలను పెంచుకోవచ్చు. అలాగే విటమిన్ డి ఉండే చేపలు, పాలు, కోడిగుడ్లను తింటుండాలి. మెగ్నిషియం ఉండే పాలకూరను తింటున్నా మేలు జరుగుతుంది. పప్పు దినుసులు, ఆలివ్ ఆయిల్, అవకాడో, దానిమ్మ పండ్లు, బ్రోకలీ, కాలిఫ్లవర్ వంటి ఆహారాలను తీసుకుంటున్నా ఉపయోగం ఉంటుంది. ఇలా పురుషులు తమ టెస్టోస్టిరాన్ స్థాయిలను పెంచుకుని ఆరోగ్యంగా ఉండవచ్చు.

# ఓలా, ఉబర్ సంస్థలకు పోటీగా కేంద్రం 'భారత్ ట్యాక్సీ'- త్వరలో సేవలు ప్రారంభం!



(ఢిల్లీ)

ప్రజా రవాణాలో రాజ్యమేలుతున్న ఓలా, ఉబర్ వంటి సంస్థలకు పోటీగా కేంద్రం భారత్ ట్యాక్సీని డ్రైవర్లకు, ప్రజలకు అందుబాటులోకి తీసుకురానుంది. దీన్ని కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ, నేషనల్ ఇ-గవర్నెన్స్ డివిజన్ అభివృద్ధి చేసింది. పైలట్ ప్రాజెక్ట్ కింద ఢిల్లీలో నవంబర్ నుంచి ఈ సేవలు ప్రారంభంకానున్నాయి. మొదట భారత్ ట్యాక్సీ ద్వారా సొంతవాహనాలు కలిగిన 650 మంది డ్రైవర్లు దేశ రాజధానిలో ఈ సేవలు అందించనున్నారు. అనంతరం ఈ సేవలు ఇతర ప్రధాన నగరాలకు విస్తరించనుంది. ప్రైవేట్ సంస్థల యాప్ అధారిత ట్యాక్సీ సర్వీసులపై కొన్ని ఏళ్లుగా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ధరలు, క్యాన్సిలేషన్లతో పాటు తమ ఆదాయం నుంచి కంపెనీలు 25 శాతం వరకు కమీషన్ తీసుకోవడంపై చాలా మంది డ్రైవర్లు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వీటన్నింటికీ సమాధానంగా కేంద్రం తీసుకువస్తున్న ఈ భారత్ ట్యాక్సీలో నమోదుకు డ్రైవర్లు ఎలాంటి కమీషన్ చెల్లించాల్సిన అవసరంలేదు. మెంబర్‌షిప్ కింద స్వల్ప మొత్తం ఫీజు చెల్లిస్తే సరిపోతుంది. అయితే ఈ సేవల ద్వారా డ్రైవర్లు తమ సంపాదనలో ఎక్కువ వాటాను నిలుపుకోవడానికి వీలు కల్పిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. అదేవిధంగా 2026 మార్చి నాటికి మెట్రో నగరాల్లో ఈ భారత్ ట్యాక్సీ సేవలు అందుబాటులో తీసుకురావలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రారంభ దశలో దేశవ్యాప్తంగా దాదాపు 5000 మంది పురుష, మహిళా డ్రైవర్లను ఇందులో భాగస్వామ్యం చేయనుంది.

ముంబయి, పుణే, భోపాల్, లఖ్‌నవూ, జైపూర్‌తో సహా 20 నగరాల్లో కూడా ఈ సేవలు అందుబాటులోకి రానున్నాయి. మరోవైపు 2030 నాటికి సుమారు లక్షమంది డ్రైవర్లను ఈ ప్లాట్‌ఫామ్‌లో భాగం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అయితే భారత్ టాక్సీ, ప్రైవేటు యాజమాన్యంలోని కార్పొరేషన్‌గా కాకుండా సహకార సంస్థగా పనిచేస్తుంది. ఈ సేవలను సహకార్? టాక్సీ కోఆపరేటీవ్ లిమిటెడ్ నిర్వహిస్తుంది.

**డ్రైవర్లకు మేలు!..** ఈ సహకార్ ట్యాక్సీని గతంలోనే కేంద్ర మంత్రి అమిత్ షా ప్రకటించారు. సహకార సంఘాల మాదిరిగా ఇది పనిచేస్తుందని, ఇందులో నమోదు చేసుకున్న డ్రైవర్లకు మేలు చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు. టూవీలర్, ఆటోలు, ఫోర్ వీలర్లు సహకార్ ట్యాక్సీలో భాగంగా సేవలందిస్తాయని ఆయన చెప్పారు. ఇందులోని లాభాలన్నీ ఏ ఒక్క కంపెనీకో పరిమితం కాకుండా డ్రైవర్లకు లబ్ధి చేకూరుతుందని మంత్రి వివరించారు.

**ఈ సేవను ఎలా ఉపయోగించాలి?..** ఈ సేవను ఉపయోగించడం ఓలా, ఉబర్ యాప్‌ను ఉపయోగించినంత సులభం. ముందుగా ఆండ్రాయిడ్ వినియోగదారులు గూగుల్ ప్లే స్టోర్ నుంచి "భారత్ టాక్సీ" యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలి. ఐఫోన్ వినియోగదారులు ఆపిల్ స్టోర్ నుంచి దీన్ని ఇన్‌స్టాల్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇది హిందీ, ఇంగ్లీష్, గుజరాతీ, మరాఠీ భాషల్లో అందుబాటులో ఉండనుంది.

# కార్మికులకు చేరువయ్యేలా ఈఎస్ఐ సేవలు

## అందిస్తున్నసర్వీసులపై విస్తృత ప్రచారం

## వైద్య సేవలే కాకుండా వైద్య విద్య ప్రవేశాలు, చందాదారుల కుటుంబాలకు ఆసరా




(హైదరాబాద్)

కార్మిక రాజ్య బీమా సంస్థ (ఈఎస్ఐసీ) చందాదారులకు అమలు చేస్తున్న సేవలపై విస్తృత ప్రచారం చేస్తోంది. ఈఎస్ఐ ఆస్పత్రులు, డిస్పెన్సరీలతోపాటు చందాదారులు పనిచేస్తున్న సంస్థల్లోనూ ఈఎస్ఐసీ ద్వారా అమలయ్యే కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తూ వాల్‌పోస్టర్లు, బ్యానర్లు ఏర్పాటు చేస్తోంది. నిర్మాణ ప్రాంతాల్లో పెద్ద పెద్ద ఫ్లెక్సీల ఏర్పాటుకు ఉపక్రమించింది. రూ.21 వేల వేతనంలోపు కార్మికులు ఈఎస్ఐ పథకం కింద అర్హత పొందుతారు. ఉద్యోగం పొందిన కార్మికుడు తన వివరాలతోపాటు కుటుంబ సభ్యుల వివరాలను కూడా నమోదు చేయించడంతోపాటు అందరి ఆధార్ కార్డు వివరాలను యాజమాన్యం ద్వారా వెబ్‌సైట్‌లో ఎంట్రీ చేయించాలి.

సాధారణంగా ఈఎస్ఐ ద్వారా కేవలం వైద్య సదుపాయాలు మాత్రమే అందుతాయనేది కార్మిక వర్గాల్లో ఉన్న ప్రచారం. కానీ అంతకు మించిన మరెన్నో ప్రయోజనాలను ఈఎస్ఐ ద్వారా పొందొచ్చని ఇప్పుడు కార్పొరేషన్ విస్తృత అవగాహన కల్పిస్తోంది.

దేశవ్యాప్తంగా 8 మెడికల్ కాలేజీలు, రెండు డెంటల్ కాలేజీలు, మరో రెండు నర్సింగ్ కాలేజీలున్నాయి. ఈ కాలేజీల్లో ప్రవేశాల విషయంలో 15 శాతం సీట్లు ఆలిండియా కోటాకు కేటాయించగా, 50 శాతం సీట్లు స్థానిక అభ్యర్థులకు, 35 శాతం సీట్లు మాత్రం ఈఎస్ఐ చందాదారుల పిల్లలకు కేటాయించారు. ర్యాంకు ఆధారంగా ఈఎస్ఐ చందాదారు కోటాలో ప్రవేశాలు పొందొచ్చు.

మహిళా చందాదారులు ప్రసూతి సెలవులు తీసుకోవొచ్చు. ఇద్దరు పిల్లల వరకు 26 వారాల పాటు నూరుశాతం వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇస్తారు. దత్తత తీసుకుంటే 12 వారాల పాటు సెలవులు పొందొచ్చు. ఈ సేవలు పొందేందుకు ముందుగా ఈఎస్ఐ ఆస్పత్రిలో వైద్యులతో చికిత్స చేయించి ధ్రువీకరించుకున్న తర్వాత యాజమాన్యం సహాయంతో పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

చందాదారులు విధుల్లో మరణిస్తే వేతనంలో 90 శాతాన్ని పింఛన్ రూపంలో పొందొచ్చు. భార్యకు జీవితాంతం, కుమారుడికి 25 సంవత్సరాలు వచ్చే వరకు, కూతురుకు వివాహం అయ్యే వరకు పింఛన్ నిబంధనల మేరకు ఈఎస్ఐ చెల్లిస్తుంది. దివ్యాంగులైన కుమారుడు లేదా కుమార్తె ఉంటే వారికి బెనిఫిట్స్ ఇస్తారు. ఇందుకు సంబంధించి ఫారం-15, బ్యాంకు ఖాతా, కుటుంబ వివరాలను సమీప ఈఎస్ఐ కార్యాలయంలో సమర్పించాలి.

కార్మికులు జబ్బు పడితే వారికి వేతనంలో 75 శాతాన్ని కార్పొరేషన్ సాయం చేస్తుంది. ఏడాదిలో గరిష్ఠంగా మూడు నెలల (91 రోజుల) పాటు చెల్లిస్తారు.

టుబెక్టమీ చేయించుకుంటే 14 రోజులు, వ్యాసెక్టమీ చేయించుకుంటే 7 రోజుల పూర్తి వేతనం ఈఎస్ఐ కార్పొరేషన్ అందిస్తుంది. పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి అర్హత లభిస్తుంది.

# మ్యాట్రి'మనీ' మోసాలు - పెళ్లి సంబంధాల కోసం ఎదురు చూసే వారే టార్గెట్..




(హైదరాబాద్)

గత కొంతకాలంగా ఆన్‌లైన్‌లో పెట్టుబడులు, ట్రేడింగులు, బెట్టింగులు అంటూ మోసాలు చేశారు. రోజు రోజుకీ ఈ తరహా మోసాలు ఎక్కువ అవుతున్నాయి. కాగా నేరగాళ్లు ఇప్పుడు మరో కొత్త మార్గాన్ని ఎంచుకున్నారు. పెళ్లి చేసుకుంటాం అని నమ్మించి చివరకు డబ్బులు దోచుకుని మాయమవుతున్నారు. ఇటీవలి కాలంలో మ్యాట్రిమోనీ మోసాల సంఖ్య పెరుగుతోంది. ఇప్పటి వరకు తెలుగు రాష్ట్రాలకు చెందిన పాత నేరస్థులే ఈ మోసాలు చేస్తుండగా తాజాగా సైబర్ నేరగాళ్లు వీరికి తోడయ్యారు.

మంచి సంబంధం చేజారిపోవద్దు : ముందుగా వీరు మాటలతో మభ్యపెడతారు. పెళ్లి సంబంధాల కోసం ఎదురు చూసే తల్లిదండ్రులు వధువు లేదా వరుడి గురించి ఏ చిన్న సమాచారం వచ్చినా ఆరా తీస్తుంటారు. మంచి సంబంధం చేజారిపోవద్దనే ఉద్దేశంతో తొందర పెడుతుంటారు. ఫొటో, ప్రొఫైల్‌లో ప్రాథమిక వివరాలు చూసి మంచివారనే భావనతో ప్రజలు వీరిని సంప్రదించి చివరికి మోసపోతున్నారు.

ఆలోచనలు కలిశాయంటూ మాయ మాటలు : అబ్బాయి విదేశాల్లో ఐటీ, వైద్య వృత్తిలో ఉన్నామని వారు చెబుతారు. కొన్ని నెలల్లో భారత్‌కు వచ్చాక పెళ్లి చేసుకుందామని అమ్మాయిల్ని నమ్మిస్తారు. ఆపై ఫోన్ నంబర్లు తీసుకుంటారు. అచ్చం ఒకే వృత్తిలో ఉన్నామని ఆలోచనలు కలిశాయని నకిలీ ఫొటోలు పంపిస్తూ అనుమానం రాకుండా మభ్యపెడుతారు. డబ్బు ఖర్చు పెడుతూ పుట్టిన రోజున వివిధ సందర్భాల్లో బహుమతులు పంపిస్తూ నమ్మకం పొందుతారు. యువతులు దగ్గరైనట్లు భావించాక అత్యవసరం, ఇతర కారణాలతో డబ్బు వసూలు చేస్తారు.

ఒక్కొక్కరి నుంచి రూ.లక్షల్లో వసూలు : ఇటీవల హైదరాబాద్ జూబ్లీహిల్స్?కు చెందిన ఓ వైద్యురాలు మ్యాట్రిమోనీ మోసంలో రూ. 10 లక్షలు పోగొట్టుకున్నారు. విచారణ జరిపిన పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకలో 24 మంది మహిళలను ఇదే తరహాలో మోసగించినట్లు తేలింది. సికింద్రాబాద్?కు చెందిన ఇద్దరు మహిళలు 50 మందికి పైగా పురుషులను మోసగించారు.

పాకిస్థాన్ మోడల్ ఫొటోతో మోసం : హైదరాబాద్ పాతబస్తీకి చెందిన ఓ యువకుడు పెళ్లి సంబంధం కోసం ఒక మ్యాట్రిమోనీ వేదికలో వెతికాడు. అందమైన యువతి ఫొటో ఉన్న ప్రొఫైల్?ను చూసి మెసేజ్? పంపాడు. అవతలి నుంచి రిప్లై వచ్చింది. పెళ్లికి సిద్ధమని చెప్పి తల్లి అనారోగ్యంతో ఉందని వైద్యం కోసం డబ్బు అవసరమంటూ బాధితుడి నుంచి రూ.25 లక్షలు వసూలు చేసింది. పదే పదే ఏదో కారణంతో డబ్బు అడగడంతో యువకుడిని అనుమానమొచ్చి ఆరా తీయగా అది మోసమని తేలింది. పాకిస్థాన్? మోడల్ ఫొటోతో ఓ మహిళ మరొకరితో కలిసి ఇలా చేసినట్లు తేలింది.

**ఈ జాగ్రత్తలు తీసుకోండి :**

మ్యాట్రిమోనీ వేదికల్లో పరిచయమైన వ్యక్తులతో సాన్నిహిత్యం పెరిగాక డబ్బు అడిగితే ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వకూడదు. వ్యక్తిగత ఫొటోలు పంచుకోవద్దు.

ఏదైనా సంబంధం వచ్చినప్పుడు ముందు ఆరా తీయాలి. కుటుంబ సభ్యులతో వెళ్లి అవతలి వ్యక్తి ఇంటిల్లిపాదితో మాట్లాడుకున్నాకే ముందుకెళ్లాలి.

విదేశాల్లో ఉన్నానని చెబితే తొందరపడి ముందుకెళ్లొద్దు. అవసరమైతే ఇక్కడ ఉండే వారి తల్లిదండ్రులతో మాట్లాడాలి.

సంబంధిత వ్యక్తిపై అనుమానం వస్తే తనిఖీ చేసేందుకు డిటెక్టివ్? ఏజెన్సీలను సంప్రదించాలి.

# విల్లాలకు అప్‌గ్రేడ్ అవుతున్న నగరవాసులు





(హైదరాబాద్)

హైదరాబాద్ నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. ఇక్కడ ఆకాశహర్మ్యాలే కాదు విల్లా ప్రాజెక్టులు సైతం అత్యధికంగా పశ్చిమ హైదరాబాద్‌లో నిర్మాణంలో ఉన్నాయి. ఫ్లాట్ అయినా, విల్లా అయినా ఐటీ కారిడార్‌కు సమీపంలో అధిక డిమాండ్ ఉండటంతో ఇక్కడ ఎక్కువ ప్రాజెక్టులు వస్తున్నాయని బిల్డర్లు చెబుతున్నారు. నగరానికి తూర్పు, ఉత్తరం, దక్షిణం వైపు విల్లాలు అందుబాటులో ఉన్నాయని వృత్తి, ఉద్యోగం, కుటుంబ అవసరాలు, బడ్జెట్ ఆధారంగా ఎంపిక చేసుకుంటున్నారని రూ.కోటి నుంచి రూ.25 కోట్ల వరకు వీటి ధరలు ఉన్నాయని అంటున్నారు. నగరవాసులు బహుళ అంతస్తుల నివాసాల నుంచి విల్లాలకు అప్‌గ్రేడ్ అవుతున్నారు.

పిల్లల చదువులు, ఉద్యోగ కారణాలరీత్యా నగరంలో అపార్ట్‌మెంట్లలోని ఫ్లాట్లలో ఉన్నప్పటికీ ఇప్పుడు ఆ అవసరాలు తీరడం వల్ల పచ్చదనం నడుమ, ప్రశాంత వాతావరణంలో సొంతింట్లో ఉండాలనే ఉద్దేశంతో విల్లాల వైపు ఆసక్తి చూపిస్తున్నారు. కాలనీల్లో వ్యక్తిగత నివాసాల్లో ఉన్నవారు సైతం సకల సౌకర్యాలతో శివార్లలో నిర్మిస్తున్న గేటెడ్ కమ్యూనిటీ విల్లా ప్రాజెక్టులకు తరలుతున్నారు. జీవన ప్రమాణాలు పెరగడంతో ఇంటిని అప్‌గ్రేడ్ చేస్తున్నారు.

150-1000 చ.గజాల విస్తీర్ణంలో : ఇటీవల నిర్మిస్తున్న విల్లాల్లో అధికంగా ట్రిప్లెక్స్‌లు ఉంటున్నాయి. గ్రౌండ్ ఫ్లోర్‌లో కిచెన్, పెద్దల పడక గది ఉంటే.. మొదటి అంతస్తులో పిల్లలు, పెద్దల కోసం పడక బెడ్? రూంలు, రెండో అంతస్తులో హోంథియేటర్, అభిరుచులు, గెస్ట్?ల కోసం గదులను ఏర్పాటు చేసుకుంటున్నారు. 150 చదరపు గజాల నుంచి 1000 చదరపు గజాల విస్తీర్ణంలో వీటిని నిర్మిస్తున్నారు. ఎక్కువ స్థలం ఉంటే ఇంటి ముందు గార్డెన్, వెనక బ్యాక్‌యార్డ్ లాంటి సదుపాయాలను సమకూర్చుకుంటున్నారు.

పాశ్చాత్య దేశాల్లో విల్లాల తరహాలో : విల్లాల నిర్మాణంలో కొంతమంది బిల్డర్లు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. విదేశాల్లో మాదిరి విభిన్న థీమ్‌లతో నివాస సముదాయాలను అభివృద్ధి చేస్తున్నారు. చుట్టూ అటవీ వాతావరణంతో (ఫారెస్ట్ థీమ్) కడుతున్న ఇళ్లు కూడా ఉన్నాయి. ప్రస్తుతం సిటీ నలువైపుల వందకు పైగా విల్లా ప్రాజెక్టులు నిర్మాణంలో ఉంటే ఇలా కడుతున్నవి సుమారు 10 వరకు ఉంటాయని బిల్డర్లు చెబుతున్నారు.

సాధారణంగా నగరం మధ్యలో విల్లాలను ఊహించలేం. కానీ గుట్టల బేగంపేట, జూబ్లీహిల్స్ ప్రాంతంలో విలాసవంతమైన విల్లా ప్రాజెక్టులు చేపట్టారు. 4500 చ.అ నుంచి 10 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు. ఇవన్నీ 4, 5 పడకగదుల ట్రిప్లెక్స్‌లు.

తూర్పు హైదరాబాద్ నగరంలో అందుబాటు ధరల్లో విల్లాలు ఉన్నాయి. ఇక్కడ ఘట్‌కేసర్, రాంపల్లి, బ్రాహ్మణపల్లి, కొర్రెముల, హయత్‌నగర్, తట్టి అన్నారం, బండ్లగూడ, ఇబ్రహీంపట్నం, ఆదిభట్ల, రావిర్యాల వరకు పెద్ద సంఖ్యలో విల్లాలను నిర్మిస్తున్నారు.

దక్షిణ హైదరాబాద్‌లో ఎయిర్?పోర్ట్?కు చేరువలో ఇటీవల పలు ప్రాజెక్టులు మొదలయ్యాయి. జీవో 111 పరిధికి బయట వీటిని నిర్మిస్తున్నారు. రాజేంద్రనగర్, అత్తాపూర్, సాతంరాయి, తుక్కుగూడ, శంషాబాద్, మహేశ్వరం, మన్సాన్‌పల్లి, కొత్తూరు వరకు విల్లాలు విస్తరించాయి. ఉత్తర హైదరాబాద్‌లో కొంపల్లి, గౌడవెల్లి, మేడ్చల్, దుండిగల్ చుట్టుపక్కల అధికంగా విల్లాలను నిర్మిస్తున్నారు.

పశ్చిమ హైదరాబాద్‌లో బాచుపల్లి, బౌరంపేట, బీరంగూడ, గోపన్‌పల్లి, కొల్లూరు, వెలిమల, మంచిరేవుల, నల్లగండ్ల, ఉస్మాన్‌నగర్, పటాన్‌చెరు, ఇస్నాపూర్ ప్రాంతాల్లో విల్లా ప్రాజెక్టులు వస్తున్నాయి.

# పర స్త్రీ నీడ సోకనివ్వని సౌశీల్యం.!

రామ రావణ యుద్ధం ముగిసింది.! రావణుని మరణ వార్తను విన్న మండోదరి రణక్షేత్రానికి పరుగు తీసింది.! రావణుడు మరణించడం, మానవుడైన రాముడు గెలవడం ఆమె నమ్మలేని కఠోర సత్యం అది.! ఆమె యక్షుని(మయుడు) కూతురు. యక్షులు సహజంగా బలిష్టులు.! దానికి తోడు తన భర్త ముల్లోకాలను గెలిచిన వాడు.! అల్పులైన మానవులు గెలవడం ఎలా సంభవం.!! సత్యమైనా జీర్ణయించుకునే మానసిక స్థైర్యం లేని స్థితి ఆమెది.!మండోదరి విడిపోయిన కొప్పు ముడితో సరైన వస్త్రధారణ లేక శోకాతురయై పరుగు పరుగున యుద్ధంగానికి వస్తుంది. మనసులో రాముని మీద కోపం.. రాముని నిందించాలనే ఆత్రుత.! రాముడిని ఇదివరకు తాను చూడలేదు.! అతని వ్యక్తిత్వం పరిచయం లేదు.! అతనిపై ఆక్రోశంతో కూడిన కోపం మాత్రం ఉంది.! ఆవేదనతో కూడిన ఉక్రోషం ఉంది.!!

రావణ వధ జరిగింది.! ఉభయ సైన్యాలు యుద్ధం చాలించి యుద్ధ భూమిలో నిలుచున్నాయి.! రాముడు కూడా ఒక బండ రాయిపై కూర్చున్నాడు.! సూర్యకిరణాలు పడడం వల్ల తన నీడ దూరంగా పడుతున్నది.! దూరం నుండి వస్తున్న మండోదరి యొక్క నీడ కూడా దూరం నుండి కనిపించిందతనికి.! ఎవరో తెలియదు కాని నీడను చూస్తే ఆ ఆకారం స్త్రీ మూర్తిదని అతని కర్థమైంది.! దగ్గరగా వచ్చే ఆ స్త్రీమూర్తి నీడ తన నీడను తగలకుండా దిగ్గున లేచి ప్రక్కకు తప్పుకున్నాడు.! ఆ సన్నివేశాన్ని చూచిన మండోదరి అంతటి దుఃఖ సమయంలో కూడా అతని స్ఫురణను గమనించింది.! అతని వ్యక్తిత్వ విలువలు ఎంత గొప్పవో గ్రహించింది.! తన నీడ కూడా పరాయి స్త్రీ పయి పడకూడదని ప్రక్కకు తొలగిన రాముని అంతరంగ సౌందర్యాన్ని అర్థం చేసుకుంది.! కాబట్టే రాముని పై తనకున్న క్రోధం ఆమెలో మాయ మయింది.!!

యుద్ధంలో శత్రువును జయించామా లేదా అన్నది కాదు ప్రశ్న. జయం అపజయం శాశ్వతం కావు.! విజయాన్ని నిర్వచించేందుకు కావలసింది వ్యక్తిత్వ వికాసం మాత్రమే.! డబ్బు, హోదా, పలుకుబడి, అధికారం ఇవన్నీ మత్తు నిచ్చేవే.! వ్యక్తుల నుండి విడదీసేవే.! మానవతతో కూడిన అంతరంగ వికాసం మాత్రమే నిజమైన విజయం అంటుంది రామాయణం.! అలాంటి నాయక పాత్రకు ప్రతీక శ్రీరాముడు.!! అధమాః ధనమిచ్ఛంతి,/ధనం మానంచ మధ్యమాః/ ఉత్తామాః మానమిచ్ఛంతి/మానోహి మహోతాం ధనం!/ ధనం కోసం ఏమయినా చేసేందుకు వెనుకాడని వారు, ధనం మానం రెంటికై , యత్నించే వారు, మానం కోసమే జీవించే వారు ఈ మూడు రకాలయిన వ్యక్తులు సమాజంలో మనకు కనిపిస్తారు. మొదటి రకం అధములు, రెండవ రకం మధ్యములు మూడవ రకం ఉత్తములు అంటున్నారు, సుభాషిత కర్త.!!

# ఈ పువ్వులతో దేవున్ని పూజిస్తే మహాపాపం..



మనం ప్రతి రోజూ దేవున్ని ఎన్నో రకాల పువ్వులతో పూజిస్తూ ఉంటాం. ఎటువంటి పూజ చేసినా కూడా పూల దండను దేవుడి మెడలో వేస్తూ ఉంటాం. దేవుడి మెడలో, ఇంటి గుమ్మాలకు రకరకాల పూల దండలను వేలాడదీస్తూ ఉంటాం. ప్రతిరోజూ ఈ పూల దండలను వేయలేని వారు ప్లాస్టిక్ పూల దండలతో అలంకరిస్తూ ఉంటారు. ఇలా చేయడం వల్ల ప్రతిరోజూ పూల దండను మార్చాల్సిన పని ఉండదు. అంతేకాకుండా ఇవి ఎక్కువ రోజులు వస్తాయని చాలా మంది భావిస్తూ ఉంటారు. అసలు దేవుడికి ఏయే పూలతో పూజ చేయకూడదు, ఎటువంటి పూల మాలలను వేయకూడదు.. అలాగే ఇంట్లో చనిపోయిన వారి ఫోటోలకు ఎటువంటి పూల మాలలను వేయకూడదు.. అన్న విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.

ఇంట్లో దేవుడి ఫోటోలకు కానీ, పెద్ద వారి ఫోటోలకు కానీ ప్లాస్టిక్ పూల మాలలను అస్సలు వేయకూడదు. ప్లాస్టిక్ పువ్వులను కూడా పెట్టకూడదు. ఎప్పటికప్పుడు తాజా పువ్వులను మాత్రమే పెట్టాలి. ఇలా ప్లాస్టిక్ పువ్వులను, పూల దండలను వేయడం వల్ల అరిష్టం వాటిల్లుతుందని పండితులు చెబుతున్నారు. అలాగే కాగితపు పువ్వులను కానీ, దండలను కానీ ఎటువంటి ఫోటోలకు వేయకూడదు. ఇలా చేయడం వల్ల మనం చేసిన పూజలకు ఫలితం ఉండదు. తాజా పువ్వులు ప్రత్యేక వాసనను కలిగి ఉంటాయి. వాటిని చూడగానే మన మనసుకు ఎంతో ఆనందంగా ఉంటుంది. మనకు ఎంతో ప్రశాంతత లభిస్తుంది. తాజా పువ్వులను చూడగానే మనం ఏవిధంగా అయితే సంతోషిస్తామో భగవంతుడు కూడా అలాగే సంతోషిస్తాడట. రోజూ తాజా పువ్వులను సమర్పించి పూజ చేయడం వల్ల మనుషులల్లో కోపం, క్రూరత్వం తగ్గి ప్రశాంతంగా ఉంటారు. ప్లాస్టిక్ పువ్వులను సమర్పించడం వల్ల ఇలాంటి భావనలు మన మనసులో కలగవు. తాజా పువ్వులను భగవంతునికి సమర్పించి భగవంతుడి నామస్మరణ చేయాలి. అప్పుడే మనం చేసిన పూజకు ఫలితం లభిస్తుంది. ఇంట్లో ఉండే ఎటువంటి ఫోటోలకైనా సరే ప్లాస్టిక్ పువ్వులను, ప్లాస్టిక్ పూల మాలలను వేయకూడదని.. దీని వల్ల మనకు చెడు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పండితులు చెబుతున్నారు.

# పరకామణి కేసు.. రంగంలోకి దిగిన సీఐడీ






తిరుమల, : తిరుమల.. కోట్లాది మంది హిందువులకు.. అత్యంత పవిత్రమైన పుణ్యక్షేత్రం. కోరిన కోరికలు నెరవేర్చిన శ్రీనివాసుడికి.. అత్యంత భక్తిశ్రద్ధలతో కానుకలు సమర్పిస్తారు భక్తులు. వాటిని.. టీటీడీ అధికారుల పర్యవేక్షణలో.. పరకామణిలో లెక్కిస్తారు. ఇలాంటి చోట చోరీ జరగడం.. భక్తుల విశ్వాసాన్ని తీవ్రంగా దెబ్బతీసింది. అంతేకాదు.. ఈ చోరీ కేసుని లోక్ అదాలత్ ద్వారా రాజీ చేసుకోవడం సంచలనంగా మారింది. దీనిపై పూర్తి స్థాయి విచారణ జరగాలని, నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలనే డిమాండ్లు ఎప్పటి నుంచో వినిపిస్తున్నాయ్. మొత్తానికి.. మళ్లీ ఇన్నాళ్లకు ఈ కేసులో కదలిక వచ్చింది. ప్రకంపనలు సృష్టించిన పరకామణి వ్యవహారంపై.. సీఐడీ దర్యాప్తునకు ఏపీ హైకోర్టు ఆదేశించింది. చోరీపై నమోదైన కేసుని.. లోక్ అదాలత్‌లో రాజీ చేసుకోవడంపై న్యాయస్థానం కీలక ఉత్తర్వులు ఇచ్చింది. చోరీకి పాల్పడిన రవికుమార్ ఆస్తులపై దర్యాప్తు చేయాలని ఏసీబీని ఆదేశించింది. కేసు రాజీ వ్యవహారంలో టీటీడీ బోర్డు, అధికారుల పాత్రపై దర్యాప్తు చేయాలని స్పష్టం చేసింది. రవికుమార్, ఆయన కుటుంబ సభ్యుల ఆస్తులు, బ్యాంకు ఖాతాలు పరిశీలించాలని సూచించింది. ఆస్తులు ఎవరి పేర్ల మీదకైనా బదిలీ చేశారా? అనే అంశంపైనా దర్యాప్తు చేయాలని ఆదేశించింది. దీనికి సంబంధించిన రిపోర్టుని.. తదుపరి విచారణలోగా అందించాలని సీఐడీ, ఏసీబీని ఆదేశించింది హైకోర్టు. పూర్తి స్థాయిలో దర్యాప్తు జరపకుండానే రాజీ చేయించారు:. వైసీపీ ప్రభుత్వ హయాంలో.. 2023లో తిరుమల పరకాణిలో చోరీ జరిగింది. దీనిపై.. కేసు నమోదైంది. ఈ ఘటనపై.. అదే ఏడాది టీటీడీ విజిలెన్స్‌కి కూడా ఫిర్యాదు అందింది. ఉద్యోగి రవికుమార్ పెద్దఎత్తున పరకామణిని కొల్లగొట్టారని అందులో తెలిపారు. దీనిపై.. అప్పటి టీటీడీ అధికారులు పూర్తి స్థాయిలో దర్యాప్తు జరపకుండా.. లోక్ అదాలత్‌లో హడావుడిగా రాజీ చేయించారు. ఈ ఘటనపై.. పిటిషన్ దాఖలు కావడంతో.. హైకోర్టు విచారణకు స్వీకరించింది. పరాకమణిలో భారీగా అక్రమాలు జరిగాయనడానికి.. ఈ ఘటనే ఉదాహరణ అనే వాదనలు కూడా వినిపిస్తున్నాయ్. ఇలా.. పరకామణి చోరీ వ్యవహారం మళ్లీ ప్రకంపనలు రేపుతోంది. తిరుమలలో ఇలాంటి దొంగతనం జరగడం, ఆ కేసుని పక్కదోవ పట్టించడంపై.. భక్తులతో పాటు పౌర సమాజంలోని ప్రముఖులు కూడా తీవ్రంగా ఆక్షేపిస్తున్నారు. ఈ ఒక్క ఘటనతో.. కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని చెబుతున్నారు. రవికుమార్ చేతివాటం ఎలా బయట పడింది? తిరుమల పెద్ద జియ్యంగార్ మఠంలో క్లర్క్‌గా పనిచేసే రవికుమార్.. 2023 ఏప్రిల్ 29న ఎప్పటిలాగే పరకామణిలో స్వామి వారికి భక్తులు సమర్పించిన హుండీ కానుకలు లెక్కించేందుకు వెళ్లాడు. అక్కడ.. వెంకటేశ్వరస్వామికి కానుకగా వచ్చిన అమెరికన్ డాలర్లలో.. రవికుమార్ 900 డాలర్లు దొంగిలించాడు. వాటిని దాచు కొని బయటకు తీసుకెళ్తుండగా.. టీటీడీ విజిలెన్స్ అధికారి సతీష్ కుమార్‌కు దొరికిపోయారు. రవికుమార్ దగ్గర్నుంచి 72 వేల విలువైన అమెరికన్ డాలర్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ చోరీపై.. తిరుమల వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో రవికుమార్‌పై.. ఇంూా సతీశ్ కుమార్ ఫిర్యాదుచేశారు.దాని ఆధారంగా..అతనిపై ఎఫ్ఐఆర్‌నమోదు చేశారు. తర్వాత విచారణలో భాగంగా రవి కుమార్ దగ్గర్నుంచి.. అమెరికన్ డాలర్లను స్వాధీనం చేసుకున్నారు. మే 19న టీటీడీకి తనకు చెందిన 7 ఆస్తులను దానం చేస్తానని ప్రతిపాదించారు. అయితే.. వాటి విలువ కోట్లలో ఉంది. ఆస్తులు దానం చేయాలంటే.. వాటి వివరాలను పత్రికల్లో ప్రచురించి.. ఎవరికీ అభ్యంతరం లేకపోతేనే తీసుకోవాల్సి ఉంటుంది. కానీ.. ప్రకటన ఇచ్చేంత సమయం లేదని, దాని నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరడంతో.. బోర్డు అంగీకారం తెలిపింది. త్వరగా ప్రక్రియ ముగించేందుకు కారణాలు మాత్రం చెప్పలేదు. ఆ ఆస్తుల రిజిస్ట్రేషన్ విలువే 14 కోట్లు ఉంది. కానీ.. రవికుమార్ దొంగిలించింది కేవలం 70 వేల విలువైన.. అమెరికన్ డాలర్లు మాత్రమే. ఆ తర్వాత విజిలెన్స్ అధికారి సతీశ్, చోరీకి పాల్పడిన రవికుమార్ లోక్‌అదాలత్‌కు వెళ్లారు. సమస్యని తామే పరిష్కరించుకుంటామని అనుమతి తీసుకున్నారు. అయితే.. పోలీసుల ఒత్తిడితోనే తాను రాజీకి అంగీకరించినట్టు సతీశ్ చెబుతున్నారు. ఎవరి సాయం లేకుండానే రవికుమార్ చోరీ చేశాడా? లోక్ అదాలత్‌లో కాంప్రమైజ్ అయ్యేందుకు సతీశ్ కుమార్‌కి ఎలాంటి అధికారాలు లేవు. లోక్ అదాలత్‌లో కాంప్రమైజ్ అవ్వాలంటే.. నిందితుడు, ప్రాపర్టీ ఓనర్ ఇద్దరూ ఒప్పుకొని తీరాలనే వాదన బలంగా వినిపిస్తోంది. కానీ.. ఇక్కడ ఓనర్ సతీశ్ కాదు. అతను కేవలం విజిలెన్స్ అధికారి మాత్రమే. ఒరిజినల్ ఓనర్.. ఆ వేంకటేశ్వరస్వామియే. అలాంటప్పుడు.. సతీశ్ ఎలా కాంప్రమైజ్ అవుతారనే ప్రశ్నలు వస్తున్నాయి. సతీశ్ కుమార్‌కు కాంప్రమైజ్ చేసే అధికారమే లేదంటున్నారు. అందువల్ల.. ఈ చోరీ ఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయించాలనే డిమాండ్లు వస్తున్నాయి. 2023 ఏప్రిల్‌లో.. రవికుమార్‌పై నమోదైన ఎఫ్ఐఆర్‌లోనూ సాధారణ దొంగతనంగానే చూపారు. 2023 మే 30న.. ఈ కేసులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. రవికుమార్, ఆయన భార్య.. 2023 జూన్ 13న 7 ఆస్తులను స్వామివారికి దానం ఇచ్చారు. దాదాపు 20 ఏళ్లుగా శ్రీవారి సన్నిధిలో పనిచేస్తున్న వ్యక్తి దొంగతనానికి పాల్పడితే.. నమ్మకద్రోహం కింద కేసు పెట్టాలి కానీ.. ఎఫ్ఐఆర్ చాలా సాధారణంగా ఉందనే వాదన వినిపిస్తోంది. అసలు.. డబ్బు లెక్కించే స్థానంలో లేని రవికుమార్ దగ్గరకి డాలర్ల కట్ట ఎలా వచ్చింది? ఎవరి సాయం లేకుండానే ఇదంతా జరిగిందా? 2023 ఏప్రిల్‌లో దొంగతనం జరిగితే.. సెప్టెంబరు నాటికి ఎలా రాజీ చేశారు? పాలకవర్గం అనుమతి లేకుండా లోక్ అదాలత్‌తో.. ఎలా రాజీకి అనుమతి అడిగారు? అయినా.. వంద కోట్ల ఆస్తులున్న వ్యక్తి.. క్లర్క్‌గా పనిచేయడమేంటి? అనేది కూడా ఇప్పుడు చర్చకు వస్తోంది. పరకామణిలో చోరీ కేసును కదిలిస్తే.. లెక్కలేనన్ని డౌట్స్ వస్తున్నాయ్. స్వామివారి కానుకని దొంగిలించిన వ్యక్తితో.. రాజీ కుదర్చడమేంటి? నష్టపరిహారం కింద.. ఆస్తుల్ని రాసివ్వమనడమేంటి? చోరీ చేసిన వ్యక్తికి.. సరైన శిక్ష పడకుండా కేసు నుంచి తప్పించడమేంటి? ఇలా.. ఎన్నో సందేహాలున్నాయ్? అప్పట్లో.. కొందరు రాజకీయ పెద్దలు.. రవి కుమార్ కేసుల పాలవకుండా రక్షించారనేదే ఆరోపణలు కూడా ఉన్నాయ్. ఇలాంటి ఘటనలతో.. తిరుమలపై భక్తుల నమ్మకం సన్నగిల్లకుండా.. టీటీడీ ఎలాంటి చర్యలు చేపట్టాలి? హుండీ నుంచి ఎంత డబ్బు మాయమైందనే దానిపై దర్యాప్తు:. పరకామణిలో చోరీ వ్యవహారం సృష్టించిన ప్రకంపనలు అంతా ఇంతా కాదు. తిరుమల లాంటి గొప్ప ఆధ్యాత్మిక క్షేత్రంలోనే ఇలాంటి దొంగతనం జరిగితే.. మిగతా ఆలయాల్లో పరిస్థితులు ఎలా ఉంటాయనే ప్రశ్న తలెత్తుతోంది. హుండీ కానుకల లెక్కింపులో.. అన్ని రకాల పర్యవేక్షణ ఉండగా కూడా.. ఇలాంటి దొంగతనం ఎలా చేయగలిగారనేదే మేజర్ డౌట్. ఎందుకంటే.. తిరుమల శ్రీనివాసుడికి ప్రతిరోజూ భారీ ఎత్తున విరాళాలు వస్తుంటాయ్. అందులో.. ఇంకెన్ని అక్రమాలు జరుగుతున్నాయనే సందేహం తలెత్తుతోంది. అయినప్పటికీ.. రవికుమార్ ఈ దొంగతనం ఎలా చేయగలిగారు? ఎవరో సహకరిస్తేనే.. దొంగతనం చేశారనే అనుమానం బలపడుతోంది. దీని వెనక ఎవరున్నారు? స్వామివారి హుండీ నుంచి మొత్తం ఎంత డబ్బు మాయమైందనే దానిపైనా దర్యాప్తు జరగాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయ్. పరకామణి చోరీ వ్యవహారం పై పెద్ద కథే ఉందంటున్నారు:. పరకామణిలో చోరీ వ్యవహారం కేవలం.. 72 వేల విలువ చేసే డాలర్లకు సంబంధించింది కానే కాదు. దీని వెనుక.. చాలా పెద్ద కథే ఉందంటున్నారు. రవికుమార్ కొన్నేళ్లుగా పరకామణి నుంచి డాలర్లు దొంగిలిస్తున్నాడనే ఆరోపణలున్నాయ్. అతనికి మిగతా వాళ్లలా తనిఖీలు ఉండకపోవడం.. కలిసొచ్చింది. అలా.. డాలర్లను మార్చి.. కోట్లు వెనకేసినట్లు తెలుస్తోంది. కేవలం 72 వేల విలువైన అమెరికన్ డాలర్ల కోసమైతే.. తన ఆస్తుల్ని టీటీడీకి రాసివ్వడు. కేసును ఎదుర్కొంటాడు. బెయిల్ కూడా త్వరగానే వచ్చేస్తుంది. అయినప్పటికీ.. కోట్లు విలువ చేసే ఆస్తుల్ని రాసిచ్చేశాడంటే.. కచ్చితంగా లోపాయికారిగా కొందరు పెద్దలకు డబ్బులు, ఆస్తులు ముట్టజెప్పాడనే ప్రచారం జరుగుతోంది. చోరీకి పాల్పడిన వ్యక్తి ఆస్తుల్ని.. టీటీడీకి రాయించేశాం కాబట్టి.. అతని మీద కేసులవీ వద్దని.. లోక్ అదాలత్‌లో రాజీ చేశారు. అసలు.. ఓ నిందితుడు విరాళం ఇస్తే అప్పటి టీటీడీ పెద్దలు ఎలా తీసుకున్నారు? శ్రీనివాసుడి పరకామణిలో కొట్టేసిన విదేశీ కరెన్సీతో సంపాదించిన కోట్లు విలువ చేసే ఆస్తుల్ని.. మళ్లీ శ్రీవారికే విరాళం ఇవ్వడమేంటి? టీటీడీ విజిలెన్స్ అధికారులపై పోలీసులు ఎందుకు ఒత్తిడి తెచ్చారు? ఈ వ్యవహారాన్ని వెనకుండి నడిపించిందెవరు? అయినా.. ఓ దొంగతనం కేసులో నష్టపరిహారం కట్టించడమేంటి? పోలీసులు కూడా బలహీనమైన సెక్షన్లు ఎందుకు పెట్టాల్సి వచ్చింది? ఇవే ప్రశ్నలు.. అన్ని వర్గాల నుంచి వ్యక్తమవుతున్నాయ్. అధికారుల పాత్రపై దర్యాప్తు చేయాలని హైకోర్టు స్పష్టం:. టీటీడీ ఉద్యోగులు, అధికారులపై భక్తులు ఎంతో నమ్మకం ఉంచుతారు. అలాంటి చోట.. చోరీ జరగడం, లోక్ అదాలత్ ద్వారా కేసు రాజీ కుదర్చడం, పూర్తి స్థాయి విచారణ జరగకుండా అడ్డుకున్నారనే ఆరోపణలు రావడం.. టీటీడీ నైతికతపై ప్రశ్నల్ని లేవనెత్తుతాయ్. ఇలాంటి ఘటనలు.. ఆలయ నిర్వహణలో పారదర్శకత లోపించిందనే భావనని కలగజేస్తాయ్. పూర్తిగా దైవకార్యానికే అంకితం కావాల్సిన వ్యవస్థలో.. అవకతవకలు జరుగుతున్నాయంటే.. భక్తుల విశ్వాసం సన్నగిల్లే ప్రమాదం ఉంటుందనే చర్చ జరుగుతోంది. ఈ కేసులో.. ఏపీ హైకోర్టు సీఐడీ దర్యాప్తునకు ఆదేశించడం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పవిత్ర క్షేత్రంలో జరిగిన వ్యవహారంలో.. చట్టం తన పని తాను చేస్తుందనే భరోసానిస్తుంది. చోరీకి పాల్పడిన వ్యక్తిపై చర్యలు తీసుకోవడంతో పాటు, కేసుని లోక్ అదాలత్ ద్వారా రాజీ చేసుకోవడంలో.. టీటీడీ బోర్డు సభ్యులు గానీ, అధికారుల పాత్ర గానీ ఏమైనా ఉందా? అనే విషయంపైనా.. దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉందంటున్నారు. స్వామి వారి సేవ , హుండీ లెక్కింపులో పాల్గొనే వారికి ట్రైనింగ్:. ముఖ్యంగా.. పరకామణిలో చోరీ ఘటనతో ఒక విషయం మాత్రం క్లియర్‌గా అర్థమవుతోంది. టీటీడీ మరింత పారదర్శకంగా, జవాబుదారీతనంతో ఉండాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతోంది. హుండీ లెక్కింపు ప్రక్రియ, ఉద్యోగుల పర్యవేక్షణ, అంతర్గత విజిలెన్స్ వ్యవస్థని.. మరింత కట్టుదిట్టం చేయాల్సిన అవసరం ఉంది. అంతేకాదు.. స్వామి వారికి సేవ చేసేవారికి, హుండీ లెక్కింపులో పాల్గొనే వారికి కచ్చితంగా ట్రైనింగ్ ఇవ్వాలనే సూచనలు కూడా చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చూడాలని శ్రీనివాసుడి భక్తులు చెబుతున్నారు. స్వామివారి హుండీ డబ్బులు ముట్టుకోవాలంటేనే భయపడే విధంగా.. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలంటున్నారు. నేరచరిత్ర ఉన్నవాళ్లెవరూ.. ఆధ్యాత్మిక క్షేత్రాల్లో ఉండకూడదని చెబుతున్నారు. ఏదేమైనా.. భక్తుల మనోభావాలను పరిగణనలోకి తీసుకొని.. తిరుమల పవిత్రతని పునరుద్ధరించేందుకు.. సీఐడీ దర్యాప్తు ముఖ్యమైన చర్యగా భావిస్తున్నారు

## సర్దార్ వల్లభాయ్ పటేల్ చూపిన మార్గంలో..

# యువతీ యువకులు ముందుకు సాగాలి

- సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయుడు
- జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్
- జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్






మహబూబాబాద్, :సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి పురస్కరించుకుని మహబూబాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన రన్ ఫర్ యూనిటీ, 2కె రన్ ను “జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, లు జెండా ఊపి రన్ ప్రారంభించారు. రన్ ఫర్ యూనిటీ 2కె, 25, కార్యక్రమం నెహ్రూ సెంటర్, జనరల్ హాస్పిటల్, మీదుగా ఎన్టీఆర్ స్టేడియం వరకు కొనసాగిన ఈ రన్ లో జిల్లా కలెక్టర్, ఎస్పీ, అదనపు కలెక్టర్, డీఎస్పీలు, పోలీస్ యంత్రాంగం, రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు, స్థానిక యువతీ, యువకులు, వాకర్స్, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఎన్టీఆర్ స్టేడియం వరకు పరుగును కొనసాగించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం ఎన్టీఆర్ స్టేడియం వరకు కొనసాగిన ర్యాలీలో పాల్గొన్న వారందరితో కలిసి ప్రముఖులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ చూపిన మార్గంలో యువతి, యువకులు, ప్రతి ఒక్కరూ ఐక్యతగా ఉండి ప్రయాణిస్తే మెరుగైన సమాజ నిర్మాణం కోసం మరింత కృషి చేసినట్లు అవుతుందని ఆయన ఐడియాలజీ, యూనిటీని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ మాట్లాడుతూ ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయి పటేల్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శంమని తెలుపుతూ, మెరుగైన సమాజం కోసం ఆయన చూపిన మార్గాన్ని ఐకమత్యంతో అనుసరించాలని సూచించారు, జిల్లా వ్యాప్తంగా అమర వీరుల సంస్కరణ వారోత్సవాలు వివిధ కార్యక్రమాల ద్వారా జరుపుకొని వారి యొక్క త్యాగాలను గుర్తుకు చేసుకున్నామని, సర్దార్ వల్లభాయ్ పటేల్ ఐడియాలజీ ప్రకారం జిల్లాలో ఎలాంటి విపత్కర పరిస్థితిలోనైనా ధైర్యంగా జిల్లా కలెక్టర్ యంత్రాంగం ఎదుర్కొని సమస్యలను అధిగమించి ప్రజలకు సేవలు అందించడం జరుగుతుందని, అందులో భాగంగానే గతంలో వరదలు వచ్చిన సమయంలో యూరియా పంపిణీలో చేసిన కృషి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో పోలీసు యంత్రాంగం జిల్లా యంత్రాంగం పకడ్బందీ ప్రణాళికతో రైతులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని భవిష్యత్తులో కూడా ఇలా ముందుకు వెళ్ళడానికి సిద్ధంగా ఉన్నామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు తిరుపతిరావు, శ్రీనివాసరావు, విజయ ప్రతాప్, మోహన్, సిఐలు మహేందర్ రెడ్డి, సర్వయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ఇల్లందకుంటలో ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి నివాళులు



జమ్మికుంట : శుక్రవారం రోజున దివంగత ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా, ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్ది కుమార్, ఆధ్వర్యంలో ఇందిరాగాంధీకి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇందిరాగాంధీ స్వాతంత్ర్య పోరాటం మొదలు భారత ప్రధాని వరకు దేశానికి ఎనలేని సేవలు అందించిన గొప్ప నాయకురాలు అని అన్నారు. ఇందిరా గాంధీ, ప్రధానిగా అనేక సంస్కరణలు తీసుకువచ్చి దేశ ప్రగతికి బాటలు వేశారని అన్నారు. ప్రధానంగా ఆమె హయంలో రాజభరణాల రద్దు, గరీబీ హటావో, 20 సూత్రాల కార్యక్రమం, హరిత విప్లవం, బంగ్లాదేశ్ విమోచన, 1971 పాకిస్తాన్తో యుద్ధంలో గెలుపు మొదలగు సంఘటనల వల్ల ప్రజాదరణ పొన్నారని అన్నారు. ఇందిరా గాంధీ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం అన్నారు, ఆ మహా నాయకురాలి ఆదర్శంతో నేటి తరం ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు, మార్కెట్ డైరెక్టర్ ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గూడెపు సారంగపాణి, కనుమల్ల సంపత్, వంగ రామకృష్ణ, అన్నం ప్రవీణ్, పెద్ది శివ కుమార్, దేవస్థానం డైరెక్టర్లు గుడిశాల పరమేశ్వర్, గోలి కిరణ్, మూడెత్తుల మల్లేష్, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, మరియు సుమారు 50 మంది వరకు నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు...

## సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయుడు

### జాతీయ సమైక్యతలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి
### తాండూర్ సీఐ దేవయ్య



తాండూర్ : కుల,మత, వర్గ,లింగ భేదాలు లేకుండా ప్రజలందరూ ఐకమత్యంతో మెలుగుతూ, జాతీయ సమైక్యతలో భాగస్వామ్యం కావాలని తాండూర్ సీఐ దేవయ్య పిలుపునిచ్చారు. భారత తొలి ఉప ప్రధాని, హొం మంత్రి, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా శుక్రవారం తాండూర్ లో పోలీసు శాఖ ఆధ్వర్యంలో “రన్ ఫర్ యూనిటీ” కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఐ దేవయ్య హాజరయ్యారు. తాండూర్ లోని మాధారం పోలీస్ గ్రౌండ్ నుండి 2కే రన్ ను జెండా ఊపి ప్రారంభించారు. రన్ లో పోలీసులు, విద్యార్థులు, యువతతో పాటు పలు రాజకీయ, సామాజిక సంఘాల నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ “ఐక్యతా స్ఫూర్తితో సమాజంలో శాంతి, సహకారం నెలకొల్పేలా ప్రజలు కృషి చేయాలి. ప్రతి ఒక్కరూ జాతీయ సమైక్యతలో భాగస్వామ్యం కావాలి” అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్, మాధారం ఎస్సై సౌజన్య, మాజీ ఎంపీటీసీ సిరంగి శంకర్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు పెట్టం విష్ణ కళ్యాణ్, రాజన్న, మండల యువత, వాకర్స్ క్లబ్ సభ్యులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## పలువురికి సహాయం అందించిన మాజీ ఎంపీటీసీ



కమాన్ పూర్ : కమాన్ పూర్ మాజీ ఎంపీటీసీ సుందరం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బోనాల వెంకటస్వామి పలు కుటుంబాలకు తమ ఫౌండేషన్ ద్వారా సహాయ సహకారాలు అందించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన చిప్పకుర్తి సాగర్ ఇటీవలే ప్రమాదవశాత్తు ప్రహరీ గోడ పైనుండి పడిపోగా అతని కాలు విరగడం జరిగింది. దీంతో విషయం తెలుసుకున్న బోనాల వెంకటస్వామి పరామర్శించి 3000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. దీంతోపాటు అనారోగ్యంతో బాధప డుతున్న జూలపల్లి వాసి అయిన కందుల రవికి 25 కిలోల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు అందజేయడం జరిగింది. ఆర్థిక సహా యం మరియు నిత్యవసర సరుకులు అందజేసిన బోనాల వెంకటస్వా మికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామికార్యదర్శి చిప్పకుర్తిఅరవింద్సభ్యులు చంద్రశేఖ ర్, దండే తిరుపతి, మాజీ వార్డు సభ్యుడు జంగపల్లి లక్ష్మణ్, గన్నేవరపు రవి, నామముని రాజేశం, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి మహా హారతి కరపత్రాల ఆవిష్కరణ



మంథని : మంథని గోదావరి హారతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఈ నెల 3.సోమవారం సాయంత్రం 5 గంటలకు లోక కళ్యాణార్థం నిర్వహించబోవు గోదావరి మహా హారతి కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను శుక్రవారం గోదావరి హారతి ఉత్సవ సమితి రాష్ట్ర కార్యదర్శి క్యాతం వెంకటరమణ మరియు ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. మంథని మరియు పరిసర ప్రాంతాల ప్రజలు భక్తులు, హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని గోదావరి మాత ఆశీస్సులు పొందాలనివారు కోరారు. ఈ కార్యక్రమం లో కొత్త శ్రీనివాస్ గుప్తా, రావుల సతీష్ బత్తుల సత్యనారాయణ, మేడగొని రాజమౌళి గౌడ్, బోట్ల ఆంజనేయులు, గర్రెపల్లి వెంకటేశ్వ ర్లు, నామని నగేష్, బోయిని నారాయణ, నాంపల్లి రమేష్, మురళి, నారమల్ల కృష్ణ, వంగల తిరుమలేష్ , ఇసంపెల్లి కొమురయ్య,గుడ్ల గురువేష్, కొమరవెల్లి హరీష్, కుమ్మరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన క్రీడాకారుడు కిరణ్ క్రిస్టోఫర్‌కు సన్మానం

రామగుండం : సింగరేణి ఆర్జి-2 ఏరియా వర్క్‌షాప్‌లో జనరల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ శుక్రవారం ఉద్యోగ విరమణ పొందిన కోల్ ఇండియా స్థాయి క్రికెట్, ఫుట్‌బాల్ క్రీడాకారుడు జూపాక కిరణ్ క్రిస్టోఫర్‌ను సింగరేణి క్రీడాకారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్జి-2 ఏరియా వర్క్‌షాప్‌లో నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి వివిధ ఏరియాలకు చెందిన సింగరేణి క్రీడాకారులు హాజరై, కిరణ్ క్రిస్టోఫర్-నళిని దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు బహూకరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కిరణ్ ఒక మంచి ఉద్యోగి, పూర్తి స్థాయి నైపుణ్యం కలిగిన క్రీడాకారుడని కొనియాడారు. పలు స్థాయి పోటీలలో పాల్గొని సింగరేణికి విశిష్ట గౌరవం తీసుకువచ్చారని పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో క్రీడాకారులు ముకేష్ కుమార్, అసిఫ్ యాసిన్, కెఎల్ఎన్ ప్రసాద్, కుశనపల్లి శంకర్, ఆరె శ్రీనివాస్, బుర్ర దేవేందర్ గౌడ్, అల్లం రమేష్, పాముల శేషగిరి, గంధం శ్రీనివాస్, దగ్గుల శ్రీనివాస్, నరసింహారెడ్డి, చంద్రపాల్, తాండూరి సత్యనారాయణ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



-నేడు ఆయన జయంతి

## అయ్యోనివా.. నువ్వు అవ్వోనివా... తెలంగాణకు నువ్వు పాలోడివా అంటూ ప్రశ్నించిన కవి రచయిత

# గూడ అంజన్న



( పెండ్యాల రామ్ కుమార్, మంథని ): అయ్యోనివా.. నువ్వు అవ్వోనివా... తెలంగాణకు నువ్వు పాలోడివా అంటూ ప్రశ్నించిన కవి రచయిత గూడ అంజన్న. ఆయన తెలంగాణ రాష్ట్రానికి చెందిన ప్రముఖ గేయ కవి, కథా రచయిత.లక్ష్మమ్మ, లక్ష్మయ్య దంపతులకు 1955లో ఆదిలాబాద్ జిల్లా, దండేపల్లి మండలం, లింగాపురం గ్రామంలో అంజయ్య జన్మించాడు. ఆయనకు ఐదుగురు సహోదరులున్నారు. ఆయన ప్రాథమిక విద్యను లింగాపురం గ్రామంలో చదివారు. ఇంటర్మీడియట్ వరకు లక్సెట్టిపేటలో చదివిన ఆయన. తర్వాత హైదరాబాద్ లో బీ ఫార్మసీ పూర్తి చేశారు. ఫార్మసిస్టుగా కూడా పనిచేశారు.నలభై ఏళ్లుగా కవిగా, రచయితగా ఎన్నో కథలు, పాటలు రాసిన అంజయ్య కలకాలం నిలిచిపోయే పాటలు రాశాడు. వీటన్నింటికి తోడు సినిమాల్లో పాటలు రాసిన తర్వాత తెలుగు నేల నలుమూలలా ఆబాలగోపాలం అందరి నోళ్లలో నానుతున్నాడు. వృత్తిరీత్యా హైదరాబాద్‌లో ఫార్మసిస్ట్‌గా పనిచేశాడు. ఆయన పక్షవాతం వ్యాధితో బాధపడుతున్నప్పుడు తెలంగాణ ప్రభుత్వం వైద్యం చేయడానికి ముందుకు వచ్చింది.ఆయన వ్రాసిన “ఊరు మనదిరా” పాట 16 భాషలలో అనువాదమయింది. ఆయన తెలంగాణ సాంస్కృతిక సంఘ నాయకునిగా పనిచేసాడు.పల్లెలో పుట్టి పెరిగారు కాబట్టే.. ఆ వాతావరణం.. అక్కడి పరిస్థితులే ఆయన పాటలకు ప్రాణమయ్యాయి. పేదల కన్నీళ్లే ఆయన కలంలో సిరా అయ్యాయి. వారి గోసను ప్రపంచానికి చాటి చెప్పాయి. అందుకే ప్రజా కవుల్లో గూడ అంజయ్యది ప్రత్యేక స్థానం. ఆయన ఎవరికి అందని సాహితీ శిఖరం.బడికి పోతున్న సమయంలో దారినపోతున్న ఒక రైతును పలకరించగా ఊరిడిసి పోవన్నా..ఉరిపెట్టుకోవన్నా... అన్న మాటలే తన తొలి పాటకు అన్న ప్రాసన చేశాయని..తను కళ్లారా చూసిన కష్టాలకు, వాటిని అనుభవిస్తున్న వారి నోట వచ్చిన మాటల స్ఫూర్తిగా పాటలల్లడం తనకు బాల్యంలోనే అబ్బిన విద్య అని అసలేని వానల్ల ముసలెద్దు కుట్టుకొని.. అనే ఆయన తొలిపాట పుట్టుకకు నేపథ్యం అదేనని అంజయ్య ప్రతి సభలోనే చెప్పేవాడు.చిరుత ప్రాయమునాడే అన్నన్నివేశం బాధ కలిగిస్తే ముందుగా తానే ఏడుస్తారు. అందుకే ఆయన పాటలు ప్రజల గుండెలను అంతలా హత్తుకుంటాయి. కేవలం ప్రజా సమస్యలే కాదు.. తెలంగాణ పోరాటంలోనూ గూడ అంజయ్య కీలక పాత్ర పోషించారు. తొలి దశ ఉద్యమంలో అనేక ఆందోళనల్లో పాల్గొన్నారు. 1975లో ఎమర్జెన్సీ టైంలో తెలంగాణ నినాదంతో ముందుకెళ్లడంతో.. జైలు జీవితం కూడా గడపాల్సి వచ్చింది. అయినా ప్రజా ఉద్యమ బాటను వీడలేదు. మలిదశ ఉద్యమంలోనూ తనవంతు పాత్ర పోషించారు అంజయ్య. పాటలతో ఉద్యమానికి ప్రాణం పోశారు. రసమయి బాలకిషన్ తో కలిసి ధూం%ౌ%ధాం.. ప్రారంభించి ఉద్యమానికి కొత్త శక్తినిచ్చారు. అయ్యోనివా.. అవ్వోనివా అంటూ వలస పాలకులను ప్రశ్నిస్తూ.. ఉస్మానియా క్యాంపస్ లో ఉదయించిన కిరణమా అంటూ యువతలో పోరాట స్ఫూర్తిని నింపారు. దళితులపై కొనసాగుతున్న వివక్షపైనా పోరాటం చేశారు అంజయ్య. చిన్న వయస్సులోనే జనం కష్టాలకు అక్షర రూపమిచ్చారు. అంటే అప్పటికే ఆయన సమాజాన్ని ఎంత లోతుగా అర్థం చేసుకున్నారో దీన్ని తెలుసుకోవచ్చు. ఆ రోజుల్లో ఊళ్లో వడ్డీ వ్యాపారుల అకృత్యాలకు బలైన ఓ పెద్దాయన చెప్పిన మాటలను%ౌ% పాటగా మార్చి రచనారంగంలో తొలి అడుగేశారు అంజయ్య. ఏదో పాట రాయాలని రాసే వ్యక్తి కాదు గూడ అంజయ్య. పరిస్థితిని, సంఘటనను ముందుగా తాను ఫీల్ అయ్యి రాసే వ్యక్తి. జనం బాధను తన బాధగా భావించే సాహితీవేత్త అంజయ్య. ఆయన పాట సజీవమైనది. వారిపైన జరుగుతున్న దాడులను ప్రశ్నించారు. అంజయ్య పాటలు మనసును హత్తుకోవడమే కాదు.. ఆలోచన రేకెత్తిస్తాయి. అందుకే.. జీవిత సత్యాలు తెలియకుంటే పాటలు రాయలేమంటారు అంజయ్య. అదీలాబాద్, కరీంనగర్ జిల్లాల్లో విప్లవోద్యమ నిర్మాణం జరుగుతున్న సమయంలో ఈ పెత్తందార్ల పాలనలో పీడిత జనానికి విముక్తి లేదని, జన ఐక్యతతో ప్రజోద్యమాల ద్వారా శ్రామిక రాజ్యం స్థాపించడమే ఏకైక మార్గమని నమ్మి ఉద్యమ బాటలో పయనించాడు. ఉన్నత చదువులకోసం హైదరాబాద్ హాస్టల్‌కు మకాం మార్చిన అంజన్నకు ప్రపంచ ఉద్యమాల పరిచయం ఏర్పడింది. తనలాగే జనం కోసం పాకులాడే వారు హైదరాబాద్‌లో చాలామంది ఉన్నారని తెలుసుకున్న అంజయ్య వారందరిని కలుపుకున్నాడు. అరుణోదయ సాంస్కృతిక సంస్థను స్థాపించి జనంనోట విన్న పదాలనే పాటలుగా రాసి బాణీలు కట్టి తెలుగురాష్ట్రం మెత్తం తిరుగుతూ ప్రజల నుండి నేర్చుకుంటూ, ప్రజల ఆలోచనల్లో మార్పుకోసం తన పాటల ద్వారా ప్రజల్లో చైతన్యాన్ని కలిగించాడు. మహాకవి శ్రీశ్రీతో అనేక సభల్లో పాల్గొన్నారు. ప్రజానాట్యమండలి, అరుణోదయ కళాసంస్థల ద్వారా తన గళాన్ని ప్రపంచానికి వినిపించారు. తెలంగాణ సాంస్కృతిక సంఘ నాయకుడిగా కూడా పనిచేశారు. పలు సినిమాల్లోనూ నటించారు. అవార్డుల కోసం ఏనాడు పాట రాయలేదంటారాయన. కేవలం పేదోడికోసమే తన పాటను అంకితం చేశానని ధైర్యంగా చెబుతారు. వచ్చిన అవార్డులతోనే సంతృప్తి చెందారు. జనంలోంచి వచ్చిన జానపదమే తన ప్రాణపాదమని నమ్మి%ౌ% చివరివరకు అదే మాటపై ఉన్నారు. 1988 రజనీ తెలుగు సాహితీ సమితి అవార్డు, 1986లో సాహిత్య రత్న బంధు, 2000 లో గండె పెండేరా బిరుదుతో సత్కారం, 2004లో నవ్య సాహిత్య పరిషత్ నుంచి డాక్టర్ మలయశ్రీ సాహితీ అవార్డు అంజయ్యను వరించాయి. 2015లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాహితీ పురస్కారంతో సత్కరించింది. 2015లో సుద్దాల హన్మంతు-జానకమ్మ స్మారక పురస్కారాన్ని అందుకున్నారు.కొంతకాలంగా కామెర్లు, మూత్రపిండాల వ్యాధితో బాధపడిన ఆయన జూన్ 21, 2016 రంగారెడ్డి జిల్లా రాగన్నగూడలోని స్వగృహంలో ప్రాణాలు విడిచాడు.

## కేరళలో సంక్షేమ సంబరాలు



తిరువనంతపురం : కేరళలో వామపక్ష ప్రజాతంత్ర ఫ్రంట్ (ఎల్‌డిఎఫ్) ప్రభుత్వం తీసుకున్న సంక్షేమ నిర్ణయాల పట్ల ఆ రాష్ట్ర మహిళలు, యువత హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తోంది. రాష్ట్రంలో 35 %-% 60 ఏళ్ల మధ్య వయస్సున్న పేద మహిళలకు, యువకులకు నెలకు రూ.1000 ఆర్థిక సాయం అందజేస్తామని ముఖ్యమంత్రి పినరయి విజయన్ నేతృత్వంలో బుధవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ నిర్ణయాలన్నీ నవంబరు 1 నుంచి అమలు కానున్నాయి. దీంతో పాటు రాష్ట్ర ప్రజల సంక్షేమానికి అనేక నిర్ణయాలను ప్రకటించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా గురువారం నాడు అనేక ప్రాంతాల్లో సంక్షేమ సంబరాలు జరుపుకున్నారు. ర్యాలీలు నిర్వహించారు.

కాగా కేరళ ప్రభుత్వ విధానాలను, ప్రజా సంక్షేమానికి ప్రకటించిన తాజా నిర్ణయాలను అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) ఒక ప్రకటనలో స్వాగతించింది. ముఖ్యంగా రబ్బరు, వరి రైతులకు ప్రోత్సాహకాలు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేసింది.

## రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం అద్భుత విజయం ప్రజల్లో జాతీయ ఐక్యతా స్ఫూర్తి






కరీంనగర్ ఫ ముఖ్య అథిదులుగా కేంద్ర ప్రభుత్వము ప్రధానం చేసే కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత మరియు రాష్ట్ర ప్రభుత్వం అందించే కాళోజి అవార్డు గ్రహీత నలిమెల భాస్కర్ దాశరధి అవార్డు గ్రహీత అన్నవరం దేవేందర్ పాల్గొన్నారు. భారత దేశ ఉక్కు మనిషి, స్వతంత్ర భారత తొలి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని, రాష్ట్రీయ ఏక్తా దివస్ (జాతీయ ఐక్యతా దినోత్సవం) సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 5 కిలోమీటర్ల రన్ ఫర్ యూనిటీ’ కార్యక్రమం విజయవంతమైంది. జాతీయ ఐక్యతను పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన ఈ పరుగులో విద్యార్థులు, యువత, క్రీడాకారులు, పోలీస్ అధికారులు, సిబ్బంది అత్యంత ఉత్సాహంగా పాల్గొని జాతీయ సమైక్యత పట్ల తమ నిబద్ధతను చాటుకున్నారు. ఈ సందర్భంగా సీపీ శ్రీ గౌష్ ఆలం మాట్లాడుతూ , భారతదేశాన్ని సంఘటితం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారని సీపీ కొనియాడారు. యూనిటీ ఇన్ డైవర్సిటీ (భిన్నత్వంలో ఏకత్వం) మన దేశ గొప్పతనమని, ఇది మన సంస్కృతికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.దేశ ఐక్యత, సమగ్రత కోసం పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని, ఆయన ఆదర్శాలు నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు. రన్ ఫర్ యూనిటీ వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో జాతీయ ఐక్యత పట్ల చైతన్యం పెరుగుతుందని సీపీ పేర్కొన్నారు. మాతృదేశ సేవలో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించి, యావత్ భారతావనిలోని ప్రజలందరూ ఒకే కుటుంబ సభ్యులుగా భావించినప్పుడే స్వాతంత్ర్య సమరయోధులకు నిజమైన నివాళి అర్పించినట్టు అవుతుందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా కరీంనగర్ నగరంలో జాతీయ ఐక్యతా స్ఫూర్తి, దేశభక్తి వెల్లివిరిశాయని సీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ భీం రావు కమీషనరేటులోని అన్ని విభాగాల పోలీసుఅధికారులు వివిధ కళాశాల విద్యార్థులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి

### -మండలంలో తుపాన్ తీవ్రతతో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన బీజేపీ నాయకులు





మంథని : మంథని మండలంలోని ఉప్పట్ల, చిల్లపల్లి, గుంజపడుగు గ్రామాలలో తుపాన్ తీవ్రతతో నేలకు ఒరిగిన పంట పొలాలను, తడిసిన పత్తి చెట్లను శుక్రవారం బిజెపి నాయకులు పరిశీలించారు, బీజేపీ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు ఎల్కా సదానందం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బీజేపీ మంథని మండల అధ్యక్షుడు విరబోయిన రాజేందర్ మాట్లాడుతూ తుఫాన్ కారణంగా మంథని మండల పరిధిలో అనేక గ్రామాలలో వరి పంటలు నేలకొరిగి , పత్తి పూర్తిగా తడిసిపోయి నల్లగా మారే అవకాశం ఉందని దీని ద్వారా రైతులు నష్టపోయారని వ్యవసాయ అధికారులను ప్రభుత్వం వెంటనే ఆదేశించి నష్టాన్ని అంచనా వేసి రైతులకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.గత రెండు నెలల కిందట గోదావరి ప్రవాహం ద్వారా నష్టపోయిన రైతులలో కేవలం పత్తి పంటలను మాత్రమే పరిశీలించి వరి పంటలను పరిగణలోకి తీసుకోలేదని అధికారులు పరిశీలించిన పత్తి రైతులకు కూడా ఇప్పటి వరకు నష్టపరిహారం అందలేదని ఇప్పటికైనా గతంలో జరిగిన నష్టానికి మరియు ప్రస్తుతం జరిగిన నష్టానికి పూర్తి స్థాయిలో అంచన వేసి రైతులకు కష్టపరిహారం అందించి వారికి సహాయ పడాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ప్రభుత్వం రైతుల విస్మరిస్తే భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బూడిద రాజు , జిల్లా నాయకులు చిదురాల మదుకర్ రెడ్డి, మండల కోశాధికారి గుమ్మడి శ్రీనివాస్, కిసాన్ మోర్చా మండలం ఉపాధ్యక్షుడు గుమ్మడి మల్లయ్య ,ఓబిసి మోర్చా మండల ప్రధాన కార్యదర్శి పిట్టల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మంథనిలో అక్రమ నిర్మాణం నేలమట్టం



మంథని : మంథని పట్టణంలో అక్రమ నిర్మాణాన్ని అధికారులు నెల మట్టం చేశారు. శుక్రవారం ఉదయం మంథని నుండి కాటారం కు వెళ్లే ప్రధాన రహదారిని అనుకోని ఉన్న మంథని శివారులోని సర్వే నెం 314 లో ప్రభుత్వ భూమిలో అక్రమంగా బిల్డింగ్ నిర్మించడంతో కలెక్టర్ ఆదేశాలతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రెవెన్యూ, పోలీసు అధికారుల బందోబస్తు నడుమ అక్రమ నిర్మాణాన్ని నేలమట్టం చేశారు. ఓ మాజీ ప్రతినిధి ప్రభుత్వ భూమిలో అక్రమంగా భవనాన్ని నిర్మించాడని బాధితుల నుండి అధికారులకు ఫిర్యాదుల వెళ్లాయి. ఇంకా సోషల్ మీడియా దీనిపై పలు మార్లు బాధితులు పోస్ట్ లు కూడా చేశారు. దీంతో అధికారులు విచారణ చేసి.. ఇది అక్రమమేనని నిర్ధారించడం తో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో కూల్చి వేశారు. ఇంకా మంథనిలో అక్రమ నిర్మాణాలను కూల్చి వేసి ప్రభుత్వ భూములను కాపాడాలని స్థానిక ప్రజల నుండి గట్టిగా డిమాండ్లు వినబడుతున్నాయి. దీంతో మంథనిలో అక్రమ నిర్మాణ దారులకు గుండెల్లో గుబులు పుడుతున్నది.

# మోడీ హత్యకు కుట్ర జరిగిందా?



అతిపెద్ద ప్రజాస్వామ్యానికి ప్రధానమంత్రిగా ఉన్నారు నరేంద్ర మోడీ. అంతేకాదు అమెరికా లాంటి దేశాలను సైతం సవాల్ చేస్తూ ముందుకు దూసుకెళ్తున్నారు. స్నేహాన్ని ఇతర దేశాలతో కొనసాగిస్తూనే.. అవసరమైన సందర్భాల్లో భారత సైనిక సత్తాను ఇతర దేశాలకు అర్థమయ్యేలా చెబుతున్నారు. రక్షణ రంగంలో.. సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో.. వైద్యరంగంలో అనేకమార్పులకు శ్రీకారం చుడుతున్నారు. ఒకరకంగా ఆధునిక భారత్ ను నిర్మిస్తున్నారు నరేంద్ర మోడీ. అమెరికా నుంచి మొదలు పెడితే ఆఫ్రికా వరకు భారతదేశంతో గతంలో ఉన్న దానికంటే గొప్పగా దౌత్య సంబంధాలను మెరుగుపరిచారు. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత.. భారత్ మీద లేని విషాన్ని కక్కుతున్నారు. అనవసరమైన ఆంక్షలు విధిస్తూ ఇబ్బంది పెడుతున్నారు. ఈ క్రమంలో భారత్ తన స్వీయ సాధికారతను సాధించుకోవడానికి ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగానే అన్ని దేశాలతో వ్యాపార భాగస్వామ్యాలను మెరుగుపరుచుకుంటున్నది. ఎగుమతుల విషయంలో స్పష్టమైన వైఖరిని అవలంబిస్తున్నది. ఇది సహజంగానే అమెరికాకు కంటగింపుగా మారింది. అందువల్లే అమెరికా లేనిపోని కుట్రలను భారత ప్రధాని మీద చేస్తున్నట్టు కనిపిస్తోంది. ఈ క్రమంలో చైనాలో షాంగై సదస్సుకుప్రధానమంత్రి వెళితే.. ఓ గుర్తుతెలియని వ్యక్తి హత్యకు ప్రయత్నించినట్టు తెలుస్తోంది. అయితే దానిని రష్యా, చైనా వ్యూహాత్మకంగా తిప్పి కొట్టాయని అంతర్జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. మోడీపై హత్యకు ప్రయత్నించిన ఆ వ్యక్తి బంగ్లాదేశ్లో అత్యంత అనుమానాస్పదంగా చనిపోయాడు. అతని వద్ద భారీగా నగదు లభ్యమైంది. వాస్తవానికి ఈ విషయాన్ని నరేంద్ర మోడీ నేరుగా చెప్పలేదు. ఈ విషయాన్ని బయట పెట్టడంలో ఆయన అత్యంత చాకచక్యంగా వ్యవహరించారు. సద్దాం హుస్సేన్ లేదా గడాఫీ లాగా అమెరికాపై విమర్శలు చేయలేదు. కేవలం పత్రికల ద్వారానే ఈ వార్తను లీక్ చేయించారు. హత్యాయత్నం జరిగిన మాట వాస్తవం. అయితే రష్యా ప్రయత్నం వల్ల ఇది ఆగిపోయిందని ప్రజలకు తెలిసే మాదిరిగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేశారు. మనదేశంలో 1966, 1984 తర్వాత ప్రధానమంత్రి పై జరిగిన మూడవ హత్యాయత్నం.. ఒకవేళ నరేంద్ర మోడీని చంపడం లేదా తొలగించేందుకు ప్రయత్నాలు గనుక జరిగితే.. దీనికి గనక ప్రతిపక్షం సహాయం చేస్తోందని కేంద్రం కనుక ప్రకటిస్తే.. ఆ తర్వాతి పరిణామాలు అత్యంత దారుణంగా ఉంటాయి. ఒకవేళ గనుక రాహుల్ గాంధీ బడాయి మాటలు మాట్లాడి.. నరేంద్ర మోడీపై దాడి జరిగితే.. ఆ సమయంలో రాహుల్ గాంధీ ద్వేషాన్ని గనక వ్యాప్తి చేస్తే.. అప్పుడు జరిగే పరిణామాల వల్ల కాంగ్రెస్ కార్యకర్తలు తీవ్రంగా ఇబ్బంది పడతారు..రాహుల్ గాంధీకి రక్షణ ఉన్నప్పటికీ.. కాంగ్రెస్ కార్యకర్తలు బిజెపి, ప్రజల ఆగ్రహానికి ఖచ్చితంగా గురవుతారు. ఇది కాంగ్రెస్ పార్టీని పెనం నుంచిపొయ్యిలోకి లాగే ప్రయత్నంలాంటిదే.. అయితే ఈ కుట్ర వెనుక రాహుల్గాంధీ పేరు వినిపించడం లేదు. ఇటీవల అమెరికాకు రాహుల్ గాంధీ వెళ్లారు. ఆయన కొంతమంది వ్యక్తులను కలిశారు. అయితే ఆ వ్యక్తులను అక్కడి డీప్ స్టేట్ కూడా ఇష్టపడకపోవడం విశేషం. అమెరికాలో కూడా రాహుల్ గాంధీకి విశ్వసనీయత లేకపోవడం అత్యంత బాధాకరం. ఇక అమెరికా కూడా ప్రపంచవ్యాప్తంగా ఎన్నో ప్రభుత్వాలను కూల్చింది. హమీద్ కర్జాయ్, మహమ్మద్ యూసఫ్ లాంటి వ్యక్తులను మాత్రమే గద్దెనెక్కించింది. దీనిని బట్టి అమెరికా ప్రణాళిక ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. పరిస్థితులు ఎలా ఉన్నప్పటికీ మన దేశ ప్రజలు ఇలాంటి ఉద్రిక్తతలో సమయమనం పాటించాలి. పుతిన్-మోదీ భేటీ జరిగిన ఆగస్టు 31వ తేదీనే, బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలోని ఓ హోటల్లో టెర్రెన్స్ జాన్సన్ అనే ఉన్నత స్థాయి అమెరికన్ అధికారి అనుమానాస్పద స్థితిలో మరణించాడు. ఇతను అమెరికన్ ఆర్మీలో 20 ఏళ్ల అనుభవం ఉన్న, 'స్పెషల్ ఆపరేషన్స్ ఆఫ్ ఆసియా' విభాగానికి చెందిన కీలక వ్యక్తి అని సమాచారం. మోదీపై కుట్రను అమలు చేసే ఆపరేషన్ కోసమే టెర్రేన్స్ జాన్సన్ కొద్ది నెలలుగా ఢాకాలో మకాం వేశాడని, అక్కడి నుంచి కొందరు తీవ్రవాదులను భారత్లోకి పంపేందుకు సిద్ధం చేశాడని ఈ విశ్లేషణలు ఆరోపిస్తున్నాయి. అయితే ఎలాంటి పోస్ట్మార్టం నిర్వహించకుండా, ఈ మరణాన్ని 'సహజ మరణం'గా చిత్రీకరించి, అమెరికా అధికారులు అతని మృతదేహాన్ని హడావుడిగా తరలించడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పుతిన్ నుండి అందిన పక్కా సమాచారంతో భారత 'రా' లేదా రష్యా ఇంటెలిజెన్స్ ఏజెంట్లు రంగంలోకి దిగి, అసలు కుట్ర అమలు కాకముందే ఢాకాలోని అమెరికన్ అధికారిని 'ఎలిమినేట్' చేసి ఉండవచ్చని గట్టిగా ప్రచారంజరుగుతోంది. సమ్మిట్ ముగించుకుని భారత్ వచ్చిన తర్వాత, ప్రధాని మోదీ తీవ్రవాదంపై మాట్లాడుతూ.. "కొన్ని దేశాలు తీవ్రవాదంపై ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నాయి. వారే అసలైన తీవ్రవాదులు" అని వ్యాఖ్యానించడం ఈ సంఘటనలకు బలం చేకూరుస్తోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ ఘటన తర్వాతే ప్రధాని మోదీ, డొనాల్డ్ ట్రంప్తో భేటీని కూడా రద్దు చేసుకున్నారని గుర్తుచేస్తున్నారు. అయితే ఈ సంచలనాత్మక కథనాలను భారత్, రష్యా, అమెరికా, బంగ్లాదేశ్ ప్రభుత్వాలు అధికారికంగా ధృవీకరించలేదు. ఇవి కేవలం వెరిఫైడ్ సోర్సులు లేని జియో-పొలిటికల్ థియరీలు మాత్రమేనని పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారుదేశంలో అరాచకం సృష్టించకుండా ఉండాలి.. ఇప్పుడు ఇక చైనా అధ్యక్షుడు జీ జిన్ పింగ్ తన వ్యతిరేకుల మీద యుద్ధాన్ని మొదలుపెట్టాడు. ఏకంగా చంపడాన్ని కూడా ప్రారంభించాడు. తనపై హత్యాయత్నం జరిగిన తర్వాత.. దానికి పాల్పడిన వ్యక్తి బంగ్లాదేశ్లో అత్యంత అవమానకరంగా చనిపోయాడు. ఈ ప్రకారం నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్న వారికి ఎటువంటి ట్రీట్మెంట్ ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదనుకుంటా.

# సొంత జిల్లాపై ఫుల్ ఫోకస్

తిరుపతి, : మ్మడి చిత్తూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు అంతర్గత సంక్షోభంలో కూరుకుపోయాయి. అధికారంలోకి వచ్చి నెలలు గడిచినా, స్థానిక నాయకత్వం కొరవడడం, ముఖ్యంగా ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలకు ఇన్ఛార్జ్ బాధ్యతలు అప్పగించడం పార్టీ క్యాడర్ను కలవరానికి గురిచేస్తోంది. తంబళ్లపల్లి, తిరుపతి, సత్యవేడు, పుంగనూరు? ఇలా ప్రతి నియోజకవర్గంలోనూ ఇన్ఛార్జ్ల పనితీరుపై క్యాడర్ తీవ్ర అసంతృప్తితో ఉందట. అధికారం ఉన్నా తమను తాము రక్షించుకోలేని స్థితిలో ఉన్నామంటూ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారట. ఈ నేపథ్యంలో జిల్లాలో పార్టీని మళ్లీ గాడిలో పెట్టేందుకు అధినేత చంద్రబాబు ఏ మేరకు కఠిన నిర్ణయాలు తీసుకుంటారనే దానిపైనే ఉమ్మడి చిత్తూరు భవిష్యత్తు ఆధారపడి ఉంది. ఇన్ఛార్జ్ల నియామకం, పనితీరపై అసంతృప్తి:. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీ క్షేత్రస్థాయిలో తీవ్రమైన నాయకత్వ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ముఖ్యంగా ఇన్ఛార్జ్ల నియామకం, వారి పనితీరుపై పార్టీ క్యాడర్ తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నదట. నాలుగు కీలక నియోజకవర్గాల్లో పరిస్థితి 'చుక్కాని లేని నావ' వలె మారిందట. ఈ సంక్షోభానికి ప్రధాన కారణం, ఇతర పార్టీల నుంచి అరువు తెచ్చుకున్న నేతలకు కీలక పదవులు ఇవ్వడం, వారు లోకల్ నాయకులను విస్మరించి, తమ సొంత కార్యకలాపాలకు ప్రాధాన్యత ఇవ్వడమేనని క్యాడర్ ఆరోపిస్తోంది. శంకర్ యాదవ్, దొరస్వామి నాయుడు ప్రయత్నాలు:. తంబళ్లపల్లి నియోజకవర్గంలో పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా మారింది. గత ఎన్నికలకు ముందు వైసీపీ నుంచి టీడీపీలో చేరి టికెట్ పొందిన జయచంద్రారెడ్డి ఇటీవలే నకిలీ మద్యం వ్యవహారంలో చిక్కుకోవడంతో పార్టీ నుంచి సస్పెండ్ అయ్యారు. ఆయన పార్టీలో చేరిన సమయంలోనే స్థానిక క్యాడర్ తీవ్రంగా వ్యతిరేకించినా, కడప జిల్లాకు చెందిన కొందరు నేతల సహకారంతో టికెట్ సంపాదించారట. గత 16 నెలలుగా ఆయన పార్టీ శ్రేణులను అనేక ఇబ్బందులకు గురిచేశారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇన్ఛార్జ్ నియామకం కంటే, సమన్వయ కమిటీని ఏర్పాటు చేయాలని స్థానిక క్యాడర్ పట్టుబడుతోందట. మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ కుమార్ రెడ్డి తిరిగి వస్తారని ప్రచారం జరుగుతున్నా, గతంలో ఆయన చంద్రబాబుపై చేసిన విమర్శల కారణంగా టీడీపీ కార్యకర్తలు అంతగా ఇంట్రెస్ట్ చూపట్లేదట. మరోవైపు, శంకర్ యాదవ్, తెలుగు యువత నాయకుడు కట్టా దొరస్వామి నాయుడు ఇన్ఛార్జ్ పదవి కోసం ప్రయత్నాలు చేస్తుండగా, క్యాడర్ మాత్రం ద్విసభ్య కమిటీ ఏర్పాటు చేసి, స్థానిక సంస్థల ఎన్నికల్లో ముందుకు వెళ్లాలని కోరుకుంటోందట. త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్:. తిరుపతి నియోజకవర్గంలో కూడా ఇదే విధమైన నాయకత్వ శూన్యత నెలకొని ఉందట. మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ ఇన్ఛార్జ్గా ఉన్నప్పటికీ, ఆమెకు సహకరించే నాయకత్వం లేకపోవడంతో ఆమె ప్రయత్నాలు ఫలించడం లేదు. చాలామంది నాయకులు ఇన్ఛార్జ్ పదవి కోసం ప్రయత్నించి, ఆశలు వదులుకుని సైలెంట్ అయ్యారు. ఇక్కడ జనసేన ఎమ్మెల్యే ఉండటం, అధిక సంఖ్యలో వైసీపీ నుంచి వచ్చిన కార్పొరేటర్లు జనసేన వైపు మొగ్గు చూపడం పార్టీని బలహీనపరుస్తోంది. దీనికి తోడు, నగర పాలక సంస్థలో అవినీతి, దందాలు పెరిగిపోవడంతో సామాన్య ప్రజలు అల్లాడుతున్నారు, ఫలితంగా టీడీపీ క్యాడర్ తీవ్రమైన మానసిక క్షోభకు లోనవుతోందట. ఈ పరిస్థితుల దృష్ట్యా, క్యాడర్ త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తోందట. జె.బి. శ్రీనివాస్, మబ్బు నారాయణ రెడ్డి, దంపూరి భాస్కర్ యాదవ్ లతో కూడిన కమిటీ ఏర్పాటు చేస్తే మూడు బలమైన సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం లభించి, పార్టీ బలోపేతం అవుతుందని వారి అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. డివిజన్ ఇన్ఛార్జ్ల నియామకంలో కూడా బలహీనులను పెట్టారనే విమర్శలున్నాయి. సత్యవేడులో కన్వీనర్గా శ్రీపతి బాబు



తొలగింపు:. సత్యవేడులో పరిస్థితి మరింత విచిత్రంగా ఉంది. ఎన్నికల ముందు వైసీపీ నుంచి వచ్చి, అందరి వ్యతిరేకత మధ్య విజయం సాధించిన సిట్టింగ్ ఎమ్మెల్యే ఆదిమూలం తర్వాత జరిగిన పరిణామాలతో ఇరుక్కుపోయారు. ముఖ్యంగా గ్రావెల్ మాఫియా చేసిన కుట్ర, ఓ మహిళా టీడీపీ నాయకురాలితో ఆయన వీడియో బయటకి రావడం వంటి వాటితో పార్టీ నుంచి సస్పెండ్ అయ్యారు. ఆ తర్వాత శ్రీపతి బాబును కన్వీనర్గా నియమించినప్పటికీ, అధిష్టానం ఆయన్ను తొలగించి కాంట్రాక్టర్ శంకర్ రెడ్డిని ప్రోగ్రామ్ కన్వీనర్గా నియమించింది.. ఆయనే ఇన్ఛార్జ్గా చెప్పుకుంటున్నారు. శంకర్ రెడ్డి పార్టీలో చేరిన వెంటనే తన సామాజిక వర్గాన్ని మొత్తం పార్టీలోకి చేర్చి, వారికి అన్ని వ్యవహారాలు అప్పగించడంతో స్థానిక టీడీపీ క్యాడర్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. తాజాగా, ఓ దేవాలయం ధర్మకర్తల నియామకంలో వివాదస్పద మాజీ టీటీడీ బోర్డు మెంబర్ శేఖర్ రెడ్డి అనుచరుడికి అవకాశం కల్పించడం, అనేక కేసులు ఉన్న వ్యక్తిని చైర్మన్గా నియమించడం మరింత వివాదాన్ని రేపింది. ఇక్కడ కూడా తంబళ్లపల్లి మాదిరిగానే భవిష్యత్తులో పార్టీకి నష్టం చేకూర్చవచ్చని క్యాడర్ ఆందోళన చెందుతోంది. కోల్డ్ స్టోరేజ్లో పార్లమెంటరీ అధ్యక్షుల నియామకం:. ప్రతిష్టాత్మకమైన పుంగనూరు నియోజకవర్గం లోనూ ఇదే సమస్య తలెత్తింది. ఇన్ఛార్జ్ అయిన చల్లా బాబు రెడ్డి చుట్టూ ఉన్న కోటరీతో స్థానిక కార్యకర్తలు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది. గతంలో పార్టీ కోసం నష్టపోయిన, జైళ్లకు వెళ్లిన కార్యకర్తలను ఏమాత్రం పట్టించుకోకుండా, ఆయన కోటరీ తమను ఇబ్బంది పెడుతోందని, ముఖ్యంగా వైసీపీలో తమపై దాడులు చేసిన వారికి అండగా నిలుస్తోందని ఆరోపణలు వచ్చాయి. గతంలో రామకృష్ణ అనే టీడీపీ కార్యకర్త హత్యను కూడా దీనికి నిదర్శనంగా చూపుతున్నారు. అధికారం చేతికి వచ్చినా, కార్యకర్తలు తమ అధికార దర్పం చూపించుకోలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారని తెలుస్తోంది. పార్లమెంటరీ అధ్యక్షుల నియామకం కూడా కోల్డ్ స్టోరేజ్లో ఉండిపోయింది. మొత్తం మీద, ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి మంత్రి ప్రాతినిధ్యం లేకపోవడం, సీనియర్ నాయకులు పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టకపోవడం వంటి పరిస్థితుల్లో, కొత్త ఇన్ఛార్జ్లు, అధ్యక్షుల నియామకం తర్వాత అయినా తమను పట్టించుకునే వారు ఉంటారని కార్యకర్తలు ఆశగా ఎదురుచూస్తున్నారు

## టీజీఎస్ఆర్టిసి సంస్థ ప్రవేశపెట్టిన యాత్ర టూర్ ప్యాకేజీ లో భాగంగా మహబూబాబాద్ డిపో నుండి పంచారామాలు డీలక్స్ బస్సు

మహబూబాబాద్: మహబూబాబాద్ డిపో నుండి తేదీ 16/11/2025 రోజున టీజీఎస్ఆర్టిసి సంస్థ ప్రవేశపెట్టిన యాత్ర టూర్ ప్యాకేజీ లో భాగంగా మహబూబాబాద్ డిపో నుండి పంచారామాలు కు 40 సీట్ల డీలక్స్ బస్సు 16/11/2025.రాత్రి 11 గంటలకు వెళ్ళటకు సిద్ధంగా ఉంటుంది ఈ బస్సు 16/11/2025 రోజున పంచారామాలకు (అమరావతి భీమవరం పాలకొల్లు ద్రాక్షారామం సామర్లకోట)చేరుకుని 18/11/25 రోజున తిరిగి మహబూబాబాద్ చేరుకుంటుంది. అందుకుగాను. ఒక్కొక్కరికి పెద్దలకు:1700/ .పిల్లలకు 900/ రూపాయలు చార్జీల నిమిత్తముఅవుతుందని. బుకింగ్ కొరకు. ఎమ్మార.రెడ్డి 7396210102 ఎండి.నబి 9948214022 బుకింగ్ ఇంచార్జ్ అను నెంబర్కు ఫోన్ పే మరియు డైరెక్ట్ గా కూడా కలిసి సీట్లు బుక్ చేసుకోవచ్చునని ఆయన తెలిపారు. లిఇట్టి టూరు ప్యాకేజీలలో భోజన, వసతులు మీరే భరించవలెను. ఇట్టి సదా అవకాశాన్ని మహబూబాబాద్ పరిసర ప్రజలు వినియోగించుకొని పంచారామాల పుణ్యక్షేత్రాలను దర్శించుకోవాలని ఆర్టీసీ ప్రవేశపెట్టిన కార్యక్రమంలో భాగ్యశ్రమం కావాలని డిపో మేనేజర్ ప్రకటన తెలపడం జరిగింది.





శునకాల స్వైరవిహారం..

# ప్రజలు హడల్!



ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలో శునకాలు గుంపులుగా తిరుగుతూ హడలెత్తిస్తున్నాయి. దీంతో రోడ్లపై తిరగాలంటేనే ప్రజలు, ప్రయాణికులు భయపడుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కిసాన్ దాస్ పేటలో కుక్కల బెడద తీవ్రంగా ఉంది. రోడ్డుపై కుక్కలు గుంపులు గుంపులుగా ఉండి వాహనాల రాకపోకలకు, పాదాచారులకు ఇబ్బందిగా మారాయి. మటన్, చికెన్ దుకాణాలు, ఫంక్షన్ హాల్ల వద్ద కుక్కల బెడద మరింత తీవ్రంగా ఉందని కిసాన్ దాస్ పేట, స్థానికులు వాపోతున్నారు.

గతంలో కుక్కలు కాటు వేసి ఆస్పత్రి పాలైన ఘటనలు చాలా ఉన్నాయి. వాహనదారులు కుక్కల నుంచి తప్పించుకునే క్రమంలో వాహనాల వేగం పెంచి ప్రమాదాలు కొనితెచ్చుకుంటున్నారు. గ్రామంలో కుక్కల బెడద లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ఎల్లారెడ్డిపేట, కిషన్ దాస్ పేట, ప్రజలు, మండల అధికారులను గ్రామ పంచాయతీ ఈవోను కోరుతున్నారు.

## మహిళల చిన్న చిన్న కోరికలు తీరుస్తున్న ఫ్రీబస్ స్కీమ్..



హైదరాబాద్ : తెలంగాణలో ప్రవేశపెట్టిన ఉచిత బస్ పథకం మహాలక్ష్మి వల్ల మహిళల చిన్న చిన్న కోరికలు తీరుతున్నాయంటూ ఓ నెటిజన్ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. వంశీ అనే నెటిజన్ ఈ పోస్ట్ షేర్ చేయగా నెట్టింట తెగ వైరల్ అవుతోంది. పోస్టులో.. ఓ మహిళ హైదరాబాద్ నుండి కరీంనగర్ కు తన స్నేహితురాలి వివాహానికి వెళ్లిందని తెలిపాడు. అయితే తాను రూ.500 గిఫ్ట్ పెట్టాలని భావించగా మహాలక్షి పథకం ద్వారా ఉచిత ప్రయాణం దక్కడంతో టికెట్ డబ్బులు రూ.575 సేఫ్ అయ్యాయని దీంతో రూ.1000తో స్నేహితురాలికి గిఫ్ట్ ఇచ్చినట్టు తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా దాచుకున్న డబ్బును మహిళలు మహిళలు ఏమీ నల్లధనంలా స్విస్ బ్యాంకులకు తరలించరని తెలిపారు. దాచుకున్న డబ్బుమరో రూపంలో ఖర్చు చేస్తారని పేర్కొన్నారు. ఆ డబ్బుతో ఏమీ కోటీశ్వరులు అవ్వరని కానీ వారి చిన్నచిన్న కోరికలు తీర్చుకోగలరని తెలిపారు. అంతే కాకుండా ఈ పథకం ద్వారా ఆర్టీసీని కాపాడుకోగలం అని చెప్పారు. పథకం ద్వారా ఆర్టీసీకి ప్రభుత్వం నేరుగా డబ్బు చెల్లిస్తుందని పేర్కొన్నారు. మహిళా సాధికారతకు పాటుపడుతూ ఆర్టీసీని కాపాడుతున్నందుకు తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు అని పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన ప్రణవ్..

**- కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో నెరవేరుతున్న పేదింటివారి సొంతింటి కల..**



జమ్మికుంట, : కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో పేదింటి వారి సొంతింటి కళ నెరవేరుతుందని,ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరవ్వడం ఆనందంగా ఉందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శుక్రవారం రోజున జమ్మికుంట పట్టణ పరిధిలోని 11వ వార్డు మోత్కులగూడెంలో ఎడ్ల సునీత-సంపత్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదేళ్లలో ఒక్క ఇల్లు ఇవ్వని తె(భారాస) పార్టీ ఇళ్ల విషయంలో మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని,వారు చేయలేని పనిని తాము అధికారంలోకి వచ్చిన కొన్నాళ్లలోనే నియోజకవర్గానికి 3500 ఇళ్ల చొప్పున ప్రభుత్వం కేటాయించిందని, దాంట్లో భాగంగా జమ్మికుంట పట్టణ పరిధిలోని మిగతావి కూడా బేస్మెంట్, స్లాబ్ లెవల్ వరకు పూర్తి అయ్యాయని వాటి గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొంటామని తెలిపారు..ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీ మేరకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్,ఉచిత బస్ సౌకర్యం,సన్న బియ్యం,రేషన్ కార్డులు ప్రజలకు అందజేశామనీ ఇవి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అన్నారు. రానున్న రోజుల్లో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఇంటికి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ,మండల అధ్యక్షులు,జమ్మికుంట మాజీ తాజా కౌన్సిలర్లు,పట్టణ,మండల మహిళా అధ్యక్షురాల్లు, సీనియర్ నాయకులు,బ్లాక్ కాంగ్రెస్,బీసీ,ఎస్సీ,మైనారిటీ,యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

# ఆర్ఎస్ఎస్ గుప్పిట్లోకి విద్యా వ్యవస్థ




2014లో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పడిన కొద్ది మాసాల్లోనే అప్పటి విద్యామంత్రి స్మృతి ఇరానీ..ఆర్ఎస్ఎస్ లోపాయికారీ అనుబంధ సంస్థల నాయకులతో జనాంతికంగా సమావేశాలు జరుపుతున్నట్టు వార్తలు వచ్చాయి. మోడీ సర్కారు వచ్చాక మొదటి ఆరు నెలల కాలంలో ఆరు సమావేశాలు జరిగినట్టు 2014 నవంబర్ 23న 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' వెల్లడించింది. ఇలాంటి ఒక సమావేశంలోనే పాల్గొన్న ఒక వ్యక్తి చెప్పిన సంగతి ఆ పత్రిక పేర్కొంది. తన పేరు వెల్లడించలేదు. ఎన్‌డిఎ 1 (అంటే 1999–2004 మధ్య వాజ్‌పేయి ప్రభుత్వం) హయాంలో ప్రచారం చాలా ఎక్కువ జరిగింది గానీ పని తక్కువని ఆర్ఎస్ఎస్ సర్‌కార్యవా సురేష్ సోనీ ఆ సమావేశాలలో మాట్లాడుతూ చెప్పారట. 'ఈసారి మనం చాలా పని చేయాలి గనక మీరు దయచేసి పెద్దగా ప్రచారం చేయకండి' అని సోనీ కోరారట. ఇంతకూ విద్యామంత్రి కలుసుకుంటున్న ఈ సంస్థలేవి? విద్యా విధానంపై ఆర్ఎస్ఎస్ ఆసక్తి ఏమిటి, ఎందుకు? గత పదకొండేళ్ల బిజెపి పాలనలో ఈ ప్రశ్నలు కొన్నింటికి స్పష్టమైన సమాధానాలు దొరికాయి. అప్పటి నుంచి ఇప్పటికి అనేకమంది కేంద్ర విద్యామంత్రులు వచ్చారు, పోయారు. అనేక కుదుపులు, మలుపులతో ఒక నూతన విద్యావిధానం (ఎన్‌ఇపి) రూపొందించబడింది. అది చాలా స్పష్టంగా ఆర్ఎస్ఎస్ హిందుత్వ ముద్రతో తయారైంది. ప్రాచీన నాగరికతా విలువలు, సాంస్కృతిక ఏకత, దేశభక్తి, నైతిక మూలాల వంటి ఉదాత్త పదజాలం ముసుగులో అది రూపొందింది. ఈ విధానంలో కార్పొరేట్లతో కరచాలనానికి చోటు కల్పించిన తీరు మాత్రం పవిత్రంగా ఏమీ లేదు. ఏ ప్రభుత్వమైనా ప్రజలకు విద్యగరపడం ఒక ప్రధాన బాధ్యతగా వుంటుంది గానీ ఇందులో ఆ పని అక్రమ ప్రైవేటు బేహారులకు అప్పగించబడింది.

ఆమూలాగ్రం వీరే!: అయితే దేశమంతటా అనుమానం వున్నప్పటికి అంత బాగా తెలియని విషయం ప్రాథమిక దశ నుంచి పరిశోధనా సంస్థలు, విశ్వవిద్యాలయాల వరకూ మొత్తంగా హస్తగతం చేసుకున్న తీరు. ఆర్ఎస్ఎస్, దాని అనుబంధ సంస్థలకు సంబంధించిన సభ్యులను నియమించడం ద్వారా ఇది జరిగింది.

స్కూల్ టీచర్ల నుంచి వైస్ ఛాన్సలర్ల వరకూ విద్యా పరిశోధనా సంస్థల డైరెక్టర్ల నుంచి స్వయం పాలక సంస్థల అధిపతుల వరకూ విద్యాసంస్థలను గుండుగుత్తగా కబళించడం పచ్చిగా జరిగిపోయింది. అధ్యయనాలు, పరిశోధనల దారి మరల్చేందుకు ఈ నియామకాలు దారితీశాయి. పరస్పర ప్రాపకం, ఆశ్రిత పక్షపాతంతో విద్యావ్యవస్థను విషపూరితం కావడానికి కారణమైంది.

విద్యా వ్యవస్థ దారి మళ్లింపులో మరో అంశం ఎన్‌సిఇఆర్‌టి, సిబిఎస్‌ఇ, వివిధ రాష్ట్రాల విద్యా బోర్డుల వంటి సంస్థలు చేపట్టిన పాఠ్యాంశాలను తిరగదోడడం. ఈ మార్పునకు ప్రాథమిక లక్ష్యం చరిత్ర విభాగమే. మొఘలుల యుగం, స్వాతంత్ర్య పోరాటం రెండూ మొత్తంగా కత్తిరింపులకు గురైనాయి. స్కూళ్ల పాఠ్యపుస్తకాలలోనూ ఉన్నత విద్యా సిలబస్‌లోనూ వాటిని మళ్లీ రూపొందిస్తున్నారు. ఆర్ఎస్ఎస్ చెప్పే ముస్లిం వ్యతిరేక వైఖరికి అనుగుణంగానూ ఇతర హిందూత్వ అనుకూలతలను చరిత్రలో జొప్పించే విధంగానూ ఇది జరుగుతున్నది. వాస్తవానికి ఈ పరిణామాల చరిత్రలో వారి పాత్ర చాలా అప్రధానమైంది.

విద్యావ్యవస్థను ఆర్ఎస్ఎస్ కైవసం చేసుకునే క్రమంలో– కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్ఎస్ఎస్ ప్రేరిత సంస్థలు చురుగ్గా చేయడానికి ఆర్థిక మద్దతు అందించడం అనే అంశం అతి తక్కువగానే దృష్టిలోకి వచ్చింది. ఇది చాలా విధాలుగా జరుగుతుంది. వర్క్‌షాప్‌లు, సెమినార్‌లు స్పాన్సర్ చేయడం, తమకు అవసరమైన అంశాలపై స్కాలర్‌షిప్‌లు ఇవ్వడం నుంచి ఆర్ఎస్ఎస్ ప్రేరిత సంస్థలు తయారుచేసిన పుస్తకాలను పాఠ్యగ్రంథాలుగా నిర్ణయించడం వరకూ జరుగుతున్నది. ఈ ప్రక్రియలో రెండు ప్రయోజనాలున్నాయి. అది ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థలకు డబ్బు సమకూరుస్తుంది. మరోవైపు విషతుల్యమైన వారి సైద్ధాంతిక భావజాలాన్ని వ్యాపింపచేస్తుంది. అనేక సంస్థలు ఈ కోవలోకి వస్తాయి. అవేంటో ఓ సారి చూద్దాం.

ఆర్ఎస్ఎస్ ప్రేరిత సంస్థలు: ఆర్ఎస్ఎస్ 32 సంస్థలకు ఆ విధమైన గుర్తింపునిచ్చింది. అంటే వాటి ప్రతినిధులు 'అఖిల భారత ప్రతినిధి సభ' అనే ఆర్ఎస్ఎస్ జాతీయ వేదికలో వుంటారు. ఈ సంస్థల అగ్రపదాధికారులు ఏడాదికో సారి సమన్వయ బైఠక్ జరుపుతారు. అత్యున్నత నేత సర్ సంఘ్ చాలక్ మోహన్ భగవత్, ఆయన కార్యనిర్వాహక సహాయకుడు దత్తాత్రేయ హొసబ్లే తదితరులతో సహ దీనికి అధ్యక్షత వహించి నడిపిస్తారు. ఈ ఏడాది సెప్టెంబరు మొదట్లో రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో జరిగిన సమావేశం ఇదే. గత ఏడాది కేరళలోని పాలక్కాడ్‌లో జరిగింది. విశేషమేమంటే ఈ 32 సంస్థల్లో బిజెపి కూడా ఒకటిగా పరిగణించబడుతుంది. బిజెపి అధ్యక్షుడు జె.పి నడ్డా సైతం పైన పేర్కొన్న సమావేశాలకు హాజరైనారు. మోడీ ప్రభుత్వం పగ్గాలు చేపట్టాక ఆ 32 అనుబంధ సంఘాలను ఆరు విభాగాలుగా చేయడం మంచిదని ఆర్ఎస్ఎస్ భావించింది. అవే సమూహాలు. అవి పని చేసే రంగాలూ, క్షేత్రాలను బట్టి ఈ విభజన. ఆర్థిక, సేవా, శిక్ష (విద్య), సురక్ష, జన, విచార (ఆలోచన) అన్నవే ఆ ఆరు. ఈ విభాగాలు సంబంధిత మంత్రిత్వ శాఖలతో సమన్వయం చేసుకుని సూచనలు చేస్తాయనేది ఇక్కడ ఆలోచన. ఇందులోని విద్యావిభాగం మంత్రులు అధికారులు ఇంకా ఈ విషయంలో ప్రమేయం గలవారితో వరుసగా సమావేశాలు జరపడానికి నేపథ్యమిదే.

విద్యా విభాగం: ఈ విద్యా బృందంలో ఎవరెవరున్నారు? మీడియా నివేదికలను బట్టి 10 లేదా 11 సంఘాలున్నాయి. అవేంటో చూడ్డం అవగాహనకు దోహదకారి అవుతుంది.

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎబివిపి): ఇది ఆర్ఎస్ఎస్ విద్యార్థి విభాగం. 1948లో ఏర్పడింది. ప్రధానంగా ఉన్నత విద్యాకేంద్రాలలో పని చేస్తుంది. 24 మంది ఆర్ఎస్ఎస్ ప్రచారక్‌లు దీంట్లో పనిచేస్తారు. మోడీ సర్కారు వచ్చాక ఆర్ఎస్ఎస్ తరపున 'దుమార సమూహం'గా దీని పాత్ర పెరిగింది. విద్యార్థులు, అధ్యాపకులు, ప్రిన్సిపాళ్లు విశ్వవిద్యాలయాలోని ఇతర అధికారులపై దాడులలో పాల్గొంది (జెఎన్‌యులో చూసిందదే.). ఆర్ఎస్ఎస్ ను వ్యతిరేకించేవారి కార్యక్రమాలను విచ్ఛిన్నం చేస్తుంది.

విద్యా భారతి: దీన్ని భారతీయ శిక్షా సంస్థాన్ అని కూడా అంటారు. అధికారికంగా గుర్తింపు పొందిన 15 వేల పాఠశాలలు నిర్వహిస్తున్నది. అంతేగాక గిరిజన ప్రాంతాల్లో 4000 ఏకల్ శిక్షా కేంద్రాలు (స్నేహపూరక ఏకోపాధ్యాయ పాఠశాలలు) పట్టణ పేదల ఆవాసాల్లో 5000 సంస్కార కేంద్రాలు నడిపిస్తుంది. ఈ రెండు తరహా సంస్థల్లోనూ 'నైతిక సాంస్కృతిక' విద్యాబోధన అంటుంది. 60 సాంకేతిక సంస్థలు కాలేజీలను కూడా విద్యా భారతి (వి.బి) నిర్వహిస్తుంది. 1977లో ప్రారంభమైన వి.బి లో 50 మందికి పైగా ఆర్ఎస్ఎస్ ప్రచారక్‌లు పనిచేస్తుంటారని సమాచారం. పాఠశాలల ద్వారా ఆర్ఎస్ఎస్ భావజాల వ్యాప్తికి సాధనంగా ఇది వుంటుంది. "హిందూత్వకు నిబద్ధమై, దేశభక్తి భావంతో ప్రేరణ పొందిన యువతరాన్ని తీర్చిదిద్దేలా జాతీయ విద్యా వ్యవస్థను పెంపొందించడం" తన లక్ష్యంగా వి.బి ప్రకటించుకున్నది. కురుక్షేత్ర (హర్యానా)లో విద్యాభారతి సంస్కృత శిక్షా సంస్థాన్ ద్వారా భారతీయ (హిందూ) సంస్కృతిని పెంపొందిస్తున్నట్టు కూడా వి.బి చెబుతుంది. బడిపిల్లల కోసం వివిధ భాషల్లో పుస్తకాలు ముద్రించే ప్రధాన బాధ్యత కూడా దీనిదే. దేశం కోసం తాము దేశంలోని 127 సరిహద్దు జిల్లాల్లో 323 తాలూకాల్లోనూ 167 చోట్ల 211 స్కూళ్లను నిర్వహిస్తున్నట్టు వి.బి ప్రకటించుకుంది. సైనిక్ స్కూళ్లను ఎన్‌జివో లకు ప్రైవేటు సంస్థలకు అప్పగించాలన్న మోడీ ప్రభుత్వ పథకం కింద వి.బి కి ఏడు సైనిక పాఠశాలల నిర్వహణకు అవకాశం లభించింది. అనేక విధాలైన పూర్వ విద్యార్థుల నెట్‌వర్క్‌లను కూడా అది నడిపిస్తోంది.

అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక్ మహాసంఘ్: 1988లో స్థాపించబడింది. 35 రాష్ట్ర స్థాయి, 50 విశ్వ విద్యాలయాల స్థాయి ఉపాధ్యాయ సంఘాల సమాఖ్యగా వుంది. ఇందులో ప్రాథమిక టీచర్ల నుంచి యూనివర్సిటీ అధ్యాపకుల దాకా వున్నారు. విద్యారంగంలో సమాజంలో సాంస్కృతిక జాతీయత భావనను ప్రచారం చేయడం లక్ష్యంగా ప్రకటించుకుంది.

అఖిల భారతీయ ఇతిహాసిక్ సంకలన్ యోజన: భారత దేశ చరిత్రను తిరగరాయడంలో నిమగ్నమైన సంస్థ. 1994లో ఏర్పడిన ఈ సంస్థ భారత దేశ అసలైన చరిత్రను కూర్చడం, ప్రస్తుత చరిత్ర రచనలో నిర్మాణంలో తేడాలు, తప్పులుగా తాము చెప్పేవాటిని సరిదిద్దడం, 'ఆర్య జాతి ఆక్రమణ సిద్ధాంతం' వంటి వాటిని మార్చడం పనిగా పెట్టుకుంది. వేదాలలోని సరస్వతి నదిపై పరిశోధన, పుణ్యక్షేత్రాల చరిత్ర కూర్పు, పురాణాల నుంచి చరిత్ర వంటి పరిశోధనలు చేస్తుంటుంది. అనేక పుస్తకాలు ప్రచురించింది. చరిత్ర పాఠాల బోధకులు, ఇతర మేధావులు ఇందులో సభ్యులుగా వున్నారు. భారత ప్రభుత్వ సంస్థగా వున్న 'ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ హిస్టారికల్ రిసెర్చ్' (ఐసిహెచ్ఆర్) ఇందుకు సంబంధించిన ప్రాజెక్టులకు సహాయం చేస్తున్నట్టు చెబుతారు. శిక్షా సంస్కృతి ఉత్థాన్ న్యాస్: శిక్షా బచావో ఆందోళన నుంచి పుట్టిన ఈ సంస్థ భారత విద్యా వ్యవస్థలోని తప్పులను, వక్రాలను సరిచేస్తానంటుంది. విద్య ద్వారా భారతీయ విలువలను, విద్యార్థుల శీలాన్ని పెంపొందించి వారిలో ప్రాచీన సాంస్కృతిక వారసత్వాన్ని నింపడం లక్ష్యంగా చెబుతుంది. వేదగణితం నుంచి విద్య పర్యావరణ సంప్రదాయాల వంటి వాటిపై పుస్తకాలు ప్రచురిస్తుంది.

అఖిల భారతీయ సాహిత్య పరిషత్: 1966లో ఏర్పడింది. భారతీయ సాహిత్య భాషల సముద్ధరణ కోసం 22 రాష్ట్రాలలో శాఖలతో పని చేస్తున్నట్టు చెప్పుకుంటుంది. జాతీయ వాదం, ఉత్తమ సాహిత్యం ప్రోత్సహించం కోసం డజన్ల పుస్తకాలు తీసుకొచ్చింది. విజ్ఞాన్ భారతి: 1991లో ఆర్ఎస్ఎస్ అనుబంధ శాస్త్రజ్ఞులు దీన్ని ప్రారంభించారు. భౌతిక ఆధ్యాత్మిక శాస్త్రాల మధ్య సమ్మిళితం చేయడం, భారతీయ స్ఫూర్తి తీసుకురావడం, సైన్స్ ఉద్యమంలో స్వదేశీ భావనను, పురాతన భారతీయ శాస్త్ర పరిజ్ఞానాన్ని పునరుద్ధరించడం దీని లక్ష్యాలుగా చెబుతుంది. అంతర్జాతీయ వేద విజ్ఞానం, ఆయుర్వేద మహాసభ, స్వదేశీ సైన్స్ కాంగ్రెస్‌లను నిర్వహించింది. సంస్కృతి భారతి: సంస్కృతం మాట్లాడటాన్ని ప్రోత్సహించే ఉద్యమంగా 1991లో ఈరూపం తీసుకుంది. సంస్కృతం అన్ని భాషలకు తల్లి అంటుంది. ఈ భాష మాట్లాడేందుకు వేలమందిని ప్రోత్సహించినట్టు చెప్పుకునే ఈ సంస్థ అనేక పుస్తకాలు ప్రచురించింది. భారతీయ శిక్షణ్ మండల్: సనాతన నీతి ప్రాతిపదికగా భారతీయ విద్యావవస్థను పెంపొందించడం లక్ష్యంగా 1969లో స్థాపితమైంది. విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాలనాధికారులు అందరినీ కలుపుకొని పనిచేస్తుంది. సంస్కార్ భారతి: భారతీయ సంస్కృతి వారసత్వాన్ని, లోతుగా తీసుకువెళ్లేందుకు, వివిధ రూపాల్లో కళా వికాసాన్ని సాధించేందుకు పని చేస్తానంటుంది. 1981లో ఏర్పడిన ఈ సంస్థ ఎగ్జిబిషన్లు, ఉత్సవాలు, శిక్షణా తరగుతులు నిర్వహిస్తుంది.

ప్రక్షాళనకు ప్రాధాన్యత: ఈ రంగంలో సంఘాలకు సంబంధించిన కొన్ని వివరాలివి. వాటి లక్ష్యాలలో పునరావృతి కూడా వుంటుంది. 1960 తర్వాత ఏర్పడిన ఈ సంస్థలన్నీ భావజాల వ్యాప్తికీ, ప్రచారానికి సాధనాలే. ఆర్ఎస్ఎస్ పూర్తికాలపు కార్యకర్తలు వాటిలో పని చేస్తూ తీర్చిదిద్దారు. ఎబివిపి వంటివి కొంత భిన్నమైనవి. ముందే ఏర్పడిన ప్రజాసంఘాలు. ఆ లక్షణాలతో పాటు జాతి నిర్మాణం వంటి సాధారణ అంశాలు కూడా చెబుతాయి. వీటిలో బాగా విస్తృతమైంది విద్యాభారతి. 1950లో యు.పి లో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ప్రారంభించిన పాఠశాలలతో ఇది మొదలైంది. మహాత్మా గాంధీ హత్యలో పాత్ర కారణంగా ఆర్ఎస్ఎస్ కళంకం పాలైన కాలమది. తర్వాత ఆ తరహా పాఠశాలలనే ఇతర చోట్ల కూడా అనుసరించారు. తర్వాత కాలంలో అదే సమన్వయ కేంద్రంగా మారింది. శైక్షిక్ మహాసంఘ్ ఉపాధ్యాయుల సంఘంలా పనిచేస్తుంది. మిగిలినవన్నీ పరిమితమైనవి. కానీ మోడీ పాలనలో కొత్త ఊపిరి పోసుకున్నాయి. ఇప్పుడు వీటి పాత్ర, ప్రభావం, సలహాలు, ఆర్థిక సహాయం పొందే రీతులు అన్నీ విస్తరించాయి. ఆర్ఎస్ఎస్ భావజాలంతో పాటు మోడీ ప్రభుత్వ ప్రచారక పాత్ర కూడా పోషిస్తున్నాయి. ఇవన్నీ ఇప్పుడు ఎన్‌ఇపి భజనలో మునిగితేలుతున్నాయి. దీంతోపాటే ప్రైవేటు పెట్టుబడి పట్టు పెరుగుతున్నది. లౌకిక ప్రజాస్వామిక వ్యవస్థకు, వైజ్ఞానిక దృష్టికీ నూతన ఆలోచనకూ ఇదే ముప్పు అవుతున్నది. బిజెపి, ఆర్ఎస్ఎస్ లను భవిష్యత్‌లో అధికారం నుంచి తొలగించబడిన వెంటనే ఈ వ్యవస్థలపై సమగ్ర ప్రక్షాళనకు ప్రాధాన్యత ఇవ్వాల్సి వుంటుంది.

# గిరిజన హక్కుల కోసం దేశవ్యాప్త పోరాటం

## రాజకీయ, సామాజిక, గిరిజన సంఘాల ఐక్య వేదిక తీర్మానం

రాంచీ : దేశంలో అడవి బిడ్డలపై వివిధ రూపాల్లో దాడులు పెరిగిపోతుండటం పట్ల రాజకీయ, సామాజిక, గిరిజన సంఘాల ఐక్య వేదిక తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ దాడులను ప్రతిఘటిస్తూ గిరిజన హక్కుల కోసం దేశవ్యాప్త ఉద్యమానికి పిలుపునిచ్చింది. ఆదివాసీ అధికార్ మంచ్ (ఎఎం) ఆధ్వర్యంలో గురువారం జార?ండ్‌లోని నమ్‌కమ్‌లో ఐక్య వేదిక ప్రతినిధుల సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పొలిట్‌బ్యూరో మాజీ సభ్యులు బృందాకరత్, త్రిపుర ప్రతిపక్ష నేత జితిన్ చౌదరి, జార్ఖండ్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ రత్నాకర్ భెంగ్రా తదితరులు ఈ సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు.



జార్ఖండ్‌లోని ఛారుబసలో పనిచేస్తున్న గిరిజనులు కాలుష్యం, ప్రమాదాల బారినపడకుండా చర్యలు చేపట్టాలని, వారి రక్షణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఈ సదస్సు ముందు.. అక్రమ కేసులు బనాయించడం, జైలులో చిత్రహింసలు గురిచేయడం వంటి కేంద్ర ప్రభుత్వ వేధింపులకు బలైపోయిన ఆదివాసీ హక్కుల కార్యకర్త స్టాన్‌స్వామి విగ్రహానికి బృందాకరత్ తదితరులు నివాళులర్పించారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో బృందాకరత్ మాట్లాడుతూ గిరిజన హక్కులకోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని మోడీ సర్కార్ అనుసరిస్తున్న కార్పొరేటీకరణ విధానాలతో అడవి బిడ్డలను అడవుల్లో ఉండకుండా తరిమివేస్తోందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివాసీలపై బిజెపి ప్రభుత్వ కుట్రల్ని అడ్డుకునేలా సిపిఎం తన పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. హక్కుల పరిరక్షణ కోసం అడవి బిడ్డలు చేపట్టే ఉద్యమాలకు తమ పార్టీ అండగా నిలుస్తుందన్నారు. జల్, జంగల్, జమీన్ (నీళ్లు, అడవి, భూమి) నినాదంతో మనుగడ కోసం గిరిజనులు సాగిస్తున్న పోరాటాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అత్యంత దారుణంగా అణిచివేస్తోందని జితిన్ చౌదరి ఆందోళన వ్యక్తం చేశారు. గిరిజనుల హక్కులను పూర్తిగా హరించేందుకు కేంద్రంలోని మోడీ సర్కార్ కుట్రలు సాగిస్తోందని ఆయన విమర్శించారు. జస్టిస్ రత్నాకర్ భెంగ్రా మాట్లాడుతూ రాజ్యాంగంలోని 5వ షెడ్యూలులో గిరిజనులకు ప్రత్యేక రక్షణ కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. సుప్రీంకోర్టు ఈ విషయాన్ని అనేక చారిత్రాక తీర్పుల్లో నొక్కి చెప్పిందని ఆయన తెలిపారు. గిరిజన హక్కుల పరిరక్షణ కోసం రాజకీయంగా పోరాటం మరింత విస్తృతం చేయాల్సిన అవసరముందని ఆయన తెలిపారు.

## ఎంపీడీవోను సన్మానించిన మాజీ కో ఆప్షన్

కమాన్ పూర్ :. అంతర్గాం నూతన ఎంపీడీవో సుమలతను మాజీ కోఆప్షన్ సభ్యుడు షేక్ గౌస్ పాషా శుక్రవారం సన్మానించారు. ఇక్కడ గతంలో పనిచేసిన అలీమ్ హఠాత్ మరణం చెందడంతో ఎంపీడీవో స్థానం ఖాళీ అయింది. దీంతో ఇన్చార్జ్ ఎంపీవోగా వేణుగోపాల్ బాధ్యతలు స్వీకరించారు. ఇటీవలే ప్రభుత్వం నిర్వహించిన గ్రూపు 1 ఫలితాల్లో సుమలత ను పెద్దపెల్లి జిల్లాకు కేటాయించగా ఆమెను అంతర్గాం ఎంపీడీవో గా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు అందించారు. దీంతో తాజా మాజీకి ఆప్షన్ సభ్యులు షేక్ పాషా మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించారు. ఈ కార్యక్రమంలో సూపరిండెండెంట్ కరుణాకర్ ఉపాధి హామీ ఈజీ ఆయూబ్ ఖాన్ పంచాయతీ కార్యదర్శి జోహేబ్ తదితరులు పాల్గొన్నారు.




# నవంబర్ 5నుండి 11 వరకు విప్లవ విద్యార్థి అమరవీరుల సంస్మరణ సభలు జరపండి

## పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు




కరీంనగర్ : భారత విప్లవ విద్యార్థి ఉద్యమంలో పనిచేస్తూ అమరులైన విద్యార్థి వీరులను స్మరిస్తూ విద్యాసంస్థల్లో నవంబర్ 5 నుండి 11 వరకు సంస్మరణ సభలు నిర్వహించాలని పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు పిలుపునిచ్చారు. శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ గెస్ట్ హౌస్ లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) కాకతీయ యూనివర్సిటీ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బి.నరసింహారావు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, విద్యార్థుల హక్కుల కోసం, శాస్త్రీయ విద్య సాధన, సమానత్వ సమాజ స్థాపన కోసం పోరాడుతూ ఎంతోమంది విప్లవ విద్యార్థి వీరులు తమ అమూల్యమైన ప్రాణాలు అర్పించారని గుర్తు చేశారు. ఉస్మానియా అరుణతార కామ్రేడ్ జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, కోలాశంకర్, దుస్సా చేరాలు, రంగవల్లి మారోజు వీరన్న, వరహాలు, రమణయ్య లాంటి ఎంతోమంది ప్రగతిశీల విద్యార్థి నాయకులు మతోన్మాదుల దాడులకు, రాజ్య హింసకు, బూటకపు కౌంటర్లకు, శత్రుదాడులకు తమ విలువైన నిండు ప్రాణాలు అర్పించారన్నారు. 79 సంవత్సరాల స్వాతంత్ర భారతదేశంలో పాలకులు పేదలకు ఉచితంగా విద్యను, వైద్యాన్ని అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు విద్యారంగ అభివృద్ధిని, విద్యార్థుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాలుగా పేద విద్యార్థులకు ఇవ్వవలసిన స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు నేటికీ ఇవ్వకుండా దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటమాడుతుందని తీవ్రంగా ఆక్షేపించారు. విద్యార్థుల పక్షాన పోరాడుతూ అమరులైన విప్లవ విద్యార్థి వీరులను స్మరించుకుంటూ నవంబర్ 5 నుండి 11 వరకు విద్యార్థి అమరవీరుల సంస్మరణ సభలు విస్తృతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు బి.బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి వి.కావ్య, ఉపాధ్యక్షులు పి.అనూష, గణేష్, చెందిన, సహాయ కార్యదర్శులు సాధన, శ్రీజ, లోకేష్ ,కోశాధికారి సంగీత, చారీ, యాదగిరితదితరులు పాల్గొన్నారు.

## సంక్షోభాలను సవాళ్లను ఎదుర్కొని గెలిచిన ఉక్కు మహిళ ఇందిరాగాంధీ

### కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు

కరీంనగర్ : స్వాతంత్ర్య పోరాటయోధురాలు, దేశ మహిళా శక్తికి ప్రతీక నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయురాలు మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ ఇందిరా గాంధీ అని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. శుక్రవారం ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఆ మహనీయురాలు చిత్రపటానికి వెలిచాల రాజేందర్ రావు కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ పేదల పక్షపాతి, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి ఇందిరా గాంధీ అని పేర్కొన్నారు. సంక్షోభాలను సవాళ్లను ఎదుర్కొని గెలిచిన ఉక్కు మహిళ ఇందిరా గాంధీ అని గుర్తు చేశారు. ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా వారి దివ్య స్మృతికి నివాళులు అర్పించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆర్ష మల్లేశం, అనంతుల రమేష్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# ఆరోగ్యానికి చిన్నపరీక్ష!



జెస్టేషనల్ డయాబెటిస్.. మహిళల్లో గర్భధారణ సమయంలో కనిపిస్తుంది. చాలామందిలో ప్రసవం తర్వాత తగ్గిపోతుంది. కానీ, మూడింట ఒకవంతు మంది మహిళలు.. డెలివరీ తర్వాత కూడా షుగర్ వ్యాధితో బాధపడుతున్నారట. ఈ క్రమంలో కాన్పు తర్వాత 'గ్లూకోజ్ టాలరెన్స్ టెస్ట్' చేయించుకోవాలని ఆరోగ్య నిపుణులు సలహా ఇస్తున్నారు. కానీ, చాలామంది మహిళలు ఈ పరీక్షలు చేయించుకోవడానికి ఆసక్తి చూపడం లేదు. ప్రసవం తర్వాత పిల్లల కోసమే పూర్తి సమయాన్ని కేటాయిస్తూ.. తమ ఆరోగ్యాన్ని పట్టించుకోవడం లేదు. 'టాలరెన్స్ షుగర్ పరీక్ష'కు చాలామంది మహిళలు విముఖత చూపుతున్నారని తాజా పరిశోధన ఒకటి తేల్చింది. కెనడాకు చెందిన లునెన్‌ఫీల్డ్ – టానెన్‌బామ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ చేపట్టిన ఈ పరిశోధన వివరాలను 'డయాబెటిస్ కేర్' ప్రచురించింది. ఇందులో పేర్కొన్న వివరాల ప్రకారం.. 'గ్లూకోజ్ టాలరెన్స్' పరీక్ష చేయించుకోవాలంటే.. బాలింతలు రాత్రిపూట ఉపవాసం ఉండి, మరుసటి రోజు ఉదయం పరీక్షకు రావాల్సి ఉంటుంది. శాంపిల్ ఇచ్చిన తర్వాత.. ఆహారం తీసుకొని, మళ్లీ రెండు గంటలపాటు వేచి ఉండి, మరోసారి రక్తం శాంపిల్ ఇవ్వాల్సి ఉంటుంది. దీంతో, ఎక్కువ సమయంపాటు వేచి చూడటం, రాత్రిపూట ఉపవాసం.. ఇలాంటి కారణాలతో మహిళలు ఈ పరీక్ష చేయించుకోవడానికి విముఖత చూపుతున్నారట. ఈ సమస్యను గుర్తించిన అంతర్జాతీయ డయాబెటిస్ సమాఖ్య.. ఈ పరీక్ష వ్యవధిని ఒక గంటకు తగ్గించాలని సిఫార్సు చేసింది. ఇలా, ఒక గంటలో పూర్తిచేసే పరీక్ష.. రక్తంలో చక్కెర స్థాయిలను కచ్చితంగా అంచనా వేస్తుందని పరిశోధనలో తేలింది. ఇందులో భాగంగా.. 369 మంది మహిళలను ఎంపికచేసింది. వీరిలో కొందరికి ప్రసవానంతరం రెండు గంటల టాలరెన్స్ టెస్ట్ చేయగా.. మరికొందరికి గంటలో పూర్తయ్యే పరీక్ష నిర్వహించారు. ఆశ్చర్యకరంగా.. రెండు రకాల పరీక్షల ఫలితాలు సరిపోలినట్టు పరిశోధకులు వెల్లడించారు. ఈ చిన్న పరీక్షతో భవిష్యత్తులో షుగర్ వ్యాధి ముప్పు నుంచి తప్పించుకోవచ్చని చెబుతున్నారు.

# వృర్థం కాదు.. బలం!



చెత్తబుట్టలో పడేసే వంటింటి వ్యర్థాలు.. పెరటి మొక్కలకు బలాన్ని ఇస్తాయి. సహజసిద్ధమైన ఎరువుగా పనిచేసి.. మొక్కలు ఏపుగా పెరిగేందుకు సాయపడతాయి. మట్టిసారాన్ని పెంచడంతోపాటు రసాయనాల ముప్పునూ తగ్గిస్తాయి. మరి.. మొక్కల ఎదుగుదలను ప్రోత్సహించే ఆ పదార్థాలేంటో తెలుసుకుందామా!. %శ్రీ% ఆరోగ్యానికి మేలుచేసే గ్రీన్ టీ.. మొక్కల ఎదుగుదలలోనూ ముందుంటుంది. వేడినీటిలో ముంచి పక్కన పడేసిన 'గ్రీన్ టీ' బ్యాగుల్లోని తేయాకును ఒక గిన్నెలోకి తీసుకోవాలి. ఇది మొక్కలకు సహజ ఎరువుగా పనిచేస్తుంది. దీన్ని అలాగే మొక్కల మొదళ్లలో వేస్తే సరిపోతుంది. దీంతోపాటు ఒక లీటర్ నీటిలో కొన్ని గ్రీన్ టీ బ్యాగులు వేసి.. కొన్ని గంటల పాటు నాననివ్వాలి. ఆ తర్వాత టీ బ్యాగులను బాగా పిండేసి.. ఆ నీటిని మొక్కలపై పిచికారీ చేయాలి. ఇలా చేస్తే.. మొక్కలు మరింత ఏపుగా పెరుగుతాయి. మొక్కలను చీడపీడల నుంచి కాపాడటంలో ఉల్లిపొట్టు కీలకపాత్ర పోషిస్తుంది. బయట పడేసే ఉల్లిపొట్టును మొక్కల పొదల్లో వేస్తే మంచి ఫలితం కనిపిస్తుంది. ఐదు లీటర్ల గోరు వెచ్చని నీటిలో 20 – 30 గ్రా. ఉల్లిపొట్టు వేసి.. నాలుగు రోజులపాటు పక్కన ఉంచాలి. ఆ తర్వాత ఈ మిశ్రమాన్ని మొక్కలపై పిచికారీ చేస్తే.. మొక్కలకు బలం వస్తుంది. తొక్కే కదా!' అని పారేసే అరటి తొక్కలోనూ.. మొక్కలకు అవసరమయ్యే పోషకాలు ఎన్నో ఉంటాయి. అరటిపండు తొక్కల్ని మొక్కల మొదళ్ల వద్ద వేసి.. దానిమీద కొద్దిగా మట్టిని కప్పాలి. కొన్నిరోజులకు ఆ తొక్కలు మట్టిలో కలిసిపోయి.. ఎరువుగా మారుతాయి. ముఖ్యంగా, పూల మొక్కలు విరివిగా పూసేందుకు ఈ ఎరువు అద్భుతంగా పనిచేస్తుంది.

# వాల్ నట్స్‌ను రోజూ తింటే ఎన్ని పోషకాలు లభిస్తాయో తెలుసా..?



మన శరీరానికి పోషకాలను అందించే ఎన్నో రకాల ఆహారాలు మనకు అందుబాటులో ఉన్నాయి. ఎవరైనా సరే తమ ఇష్టాలు, అభిరుచులకు అనుగుణంగా, తమ స్థోమతను బట్టి ఆయా ఆహారాలను తింటుంటారు. అయితే పోషకాల విషయానికి వస్తే మనకు నట్స్ ఎంతో దోహదం చేస్తాయని చెప్పవచ్చు. నట్స్‌లో వాల్ నట్స్ మనకు ఎక్కువ లాభాలను అందిస్తాయి. కానీ జీడిపప్పు, బాదంపప్పు అంటే చాలా మందికి ఇష్టంగా ఉంటుంది. వాల్ నట్స్‌ను వాటి రుచి కారణంగా చాలా మంది తినరు. అయినప్పటికీ వీటిల్లోనే పోషకాలు అధికంగా ఉంటాయి. వాల్ నట్స్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వాల్ నట్స్‌ను రోజూ నానబెట్టి తినాలని వారు సూచిస్తున్నారు. వాల్ నట్స్‌లో మన శరీరానికి అవసరం అయ్యే అనేక పోషకాలు ఉంటాయి.

**అధిక బరువు తగ్గుతారు..:** వాల్ నట్స్‌లో ఆల్ఫా–లినోలీనిక్ యాసిడ్ (ఆలా) అనే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్ల ఉంటాయి. ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. హార్ట్ ఎటాక్ రాకుండా చూస్తాయి. అలాగే మెదడు పనితీరును మెరుగు పరుస్తాయి. మెదడు యాక్టివ్‌గా పనిచేసేలా చేస్తాయి. వాల్ నట్స్‌లో ప్రోటీన్ల కూడా సమృద్ధిగానే ఉంటాయి. ఇవి శరీర కణజాలాన్ని పునర్నిర్మించేందుకు సహాయ పడతాయి. కణజాలం మరమ్మత్తులకు గురై ఆరోగ్యంగా ఉంటుంది. కణజాలం ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ వాల్ నట్స్‌ను తీసుకోవాలి. వాల్ నట్స్‌లో ఫైబర్ కూడా అధికంగానే ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. దీంతో బరువు కూడా నియంత్రణలో ఉంటుంది. అధిక బరువును సులభంగా తగ్గించుకోవచ్చు. కొవ్వు కరుగుతుంది. ముఖ్యంగా పొట్ట దగ్గర ఉన్న కొవ్వు తొలగిపోతుంది.

**చర్మ సంరక్షణకు..:** వాల్ నట్స్‌లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. వీటిల్లో విటమిన్ ఇ ఎక్కువగా ఉంటుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటుంది. అందువల్ల ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. దీంతో కణాలు డ్యామేజ్ అవకుండా ఆరోగ్యంగా ఉంటాయి. వాల్ నట్స్‌ను తింటే చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. చర్మం కాంతివంతంగా మారి తేమగా ఉంటుంది. మృదువుగా మారుతుంది. ఎల్లప్పుడూ యవ్వనంగా కనిపిస్తారు. వృద్ధాప్య ఛాయలు దరిచేరవు. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు పోతాయి. వాల్ నట్స్‌లో ఫోలేట్ (విటమిన్ బి9) అధికంగా ఉంటుంది. ఇది డీఎన్‌ఏ ఆరోగ్యానికి ఉపయోగపడుతుంది. ఎర్ర రక్త కణాలు తయారయ్యేందుకు దోహదం చేస్తుంది. కనుక వాల్ నట్స్‌ను గర్భిణీలు తింటే శిశువులకు కూడా ఎంతో మేలు జరుగుతుంది. వారిలో పుట్టుక లోపం రాకుండా చూడవచ్చు.

**కండరాల పనితీరుకు..:** వాల్ నట్స్‌లో మెగ్నిషియం అధికంగా ఉంటుంది. ఇది కండరాల పనితీరును మెరుగు పరుస్తుంది. కండరాల నొప్పులను తగ్గిస్తుంది. నాడీ మండల వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. రాత్రి పూట కాలి పిక్కలు పట్టుకుపోయే సమస్య ఉన్నవారు రోజూ వాల్ నట్స్‌ను తింటుంటే ప్రయోజనం ఉంటుంది. అలాగే వాల్ నట్స్‌లో ఉండే మెగ్నిషియం ఒత్తిడి, ఆందోళనను తగ్గిస్తుంది. దీని వల్ల మైండ్ రిలాక్స్ అయి రాత్రి పూట చక్కగా నిద్ర పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. వాల్ నట్స్‌లో అధికంగా ఉండే ఫాస్ఫరస్ ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. వాల్ నట్స్‌ను రోజూ తినడం వల్ల వృద్ధాప్యంలో ఆస్టియోపోరోసిస్, ఆర్థరైటిస్ వంటి ఎముకల సంబంధిత సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. ఇలా వాల్ నట్స్‌ను రోజూ తింటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

# అందానికి ఆహారం



వేసవిలో అందాన్ని కాపాడుకోవడం.. కొంచెం కష్టంగానే ఉంటుంది. ముఖ్యంగా చర్మం ఆరోగ్యంగా ఉండాలంటే.. అదనపు జాగ్రత్తలు తీసుకోవాల్సి వస్తుంది. అయితే, బయటినుంచి ఎన్ని క్రీములు రాసినా, ఎంత మెరుగులు దిద్దినా మండే ఎండల్లో వ్యర్థమే అవుతుంది. సరైన ఆహారం తీసుకున్నప్పుడే.. వన్నె తగ్గని అందం సొంతమవుతుంది. ఈ క్రమంలో చర్మ సంరక్షణలో కొన్ని ముఖ్యమైన అంశాలను అందించే ఆహారాన్ని తీసుకోవాలని సౌందర్య నిపుణులు చెబుతున్నారు. హైడ్రేషన్: వేసవిలో చర్మం హైడ్రేటెడ్‌గా ఉండాలంటే.. అవకాడో, పుచ్చకాయలు, దోసకాయలు, స్వీట్ పొటాటో, టమాటా, గ్రీన్ టీ.. తీసుకోవడం మంచిది. అవకాడోలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రొటీన్లు, విటమిన్లు.. శరీరానికి మరింత శక్తినిస్తాయి. ఇందులోని యాంటి ఏజింగ్ లక్షణాలు.. చర్మం ముడతలు పడకుండా కాపాడతాయి. స్వీట్ పొటాటో.. నేచురల్ సన్‌బ్లాక్‌గా పనిచేస్తుంది. చర్మాన్ని కాంతిమంతంగా మారుస్తుంది. ఇందులో అధిక మొత్తంలో లభించే బీటా కెరోటిన్.. చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. పుచ్చకాయలు, దోసకాయలు అధిక శాతం నీటితో నిండి ఉంటాయి. ఇవి చర్మాన్ని హైడ్రేట్ చేయడంతోపాటు ఇన్‌ఫ్లమేషన్, చికాకును తగ్గిస్తాయి. వడదెబ్బ వల్ల కలిగే నొప్పిని నివారిస్తాయి. విటమిన్లు: వేసవిలో దెబ్బతిన్న చర్మం మళ్లీ మెరుగ్గా మారాలంటే.. ఆహారంలో విటమిన్లు అధికంగా ఉండేలా చూసుకోవాలి. కొలాజెన్ ఉత్పత్తి కోసం ఆహారంలో విటమిన్ సి ఉండాలి. నారింజ, నిమ్మకాయలు, ద్రాక్షపండ్లలో విటమిన్ సి పుష్కలంగా లభిస్తుంది. క్యారెట్లలో బీటా కెరోటిన్ అధికంగా ఉంటుంది. ఇది చర్మంపై ముడతలు, గీతలు తగ్గించడంతోపాటు చర్మ ఆరోగ్యాన్ని కాపాడటంలో ముందుంటుంది. కేల్ ఆకుకూర.. వేసవిలో అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఇందులోని విటమిన్ ఎ.. చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. దీన్ని సలాడ్, సూప్‌లో తీసుకోవడం ద్వారా.. ఇందులోని విటమిన్లన్నిటినీ శరీరానికి అందించవచ్చు. ఇక గ్రీన్ టీలో ఉండే శక్తిమంతమైన ఫ్లేవనాయిడ్స్.. చర్మాన్ని ఫ్రీరాడికల్స్ నుంచి రక్షిస్తాయి. చర్మం ఎక్కువగా సాగకుండా నిరోధించడంతోపాటు ముడతలు పడకుండా చూస్తాయి. ఉల్లి వెల్లుల్లి కలిపి తింటే..వంటింట్లో ఉల్లి, వెల్లుల్లి తప్పనిసరిగా ఉంటాయి. దాదాపుగా అన్ని రకాల ఆహారాల్లో వీటిని వాడుతూ ఉంటారు.

# తిప్పతీగ రసంలో పసుపు కలిపి తాగితే ఎన్ని లాభాలు ఉంటాయో తెలుసా..?





## అనేక వ్యాధులు నయమవుతాయి..!

ఆయుర్వేదంలో ఎన్నో రకాల మూలికలు, మొక్కలు మనకు అందుబాటులో ఉన్నాయి. కొన్ని రకాల మొక్కలు మన ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాల్లోనే పెరుగుతాయి. కానీ అలాంటి ఔషధ మొక్కల గురించి చాలా మందికి తెలియదు. వాటిల్లో తిప్పతీగ కూడా ఒకటి. తిప్ప తీగ కాండం లావుగా ఉంటుంది. దీన్ని చాలా సులభంగా గుర్తించవచ్చు. ఈ మొక్క తీగ జాతికి చెందినది. మన ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాల్లోనే పెరుగుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో తిప్పతీగ మనకు ఎక్కువగా కనిపిస్తుంది. తిప్ప తీగ ఆకుల నుంచి రసం తీసి తాగవచ్చు. ఈ రసంలో కాస్త పసుపు కలిపి తీసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేదం చెబుతోంది. తిప్పతీగ అనేక వ్యాధులను నయం చేస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

**రోగ నిరోధక వ్యవస్థకు..:** తిప్పతీగ రసాన్ని ఒక టీస్పూన్ మోతాదులో తీసుకుని దాన్ని ఒక కప్పు నీటిలో కలపాలి. అందులోనే కాస్త పసుపు, మిరియాల పొడి, దాల్చినచెక్క పొడి వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని రోజూ ఉదయం పరగడుపున తాగాలి. ఈ పదార్థాలు కొందరిలో అలర్జీలను కలిగించవచ్చు. కనుక అలర్జీ సమస్య ఉన్నవారు ఈ మిశ్రమాన్ని తాగకూడదు. ఈ విధంగా తయారు చేసిన తిప్పతీగ మిశ్రమాన్ని తాగితే అనేక లాభాలు కలుగుతాయి. ఈ మిశ్రమాన్ని సేవించడం వల్ల అనేక ఔషధ గుణాలు లభిస్తాయి. అనేక రోగాలను తగ్గించుకోవచ్చు. దీంతో రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. రోగ నిరోధక శక్తి పెరిగి శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. ఎలాంటి రోగం అయినా సరే తగ్గిపోతుంది.

**కీళ్లు, మోకాళ్ల నొప్పులకు..:** తిప్పతీగ మిశ్రమంలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి శరీరంలోని వాపులు, నొప్పులను తగ్గిస్తాయి. దీంతో ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. కీళ్ల నొప్పులు, వాపుల సమస్యతో బాధపడుతున్నవారు రోజూ ఈ మిశ్రమాన్ని తాగితే ఫలితం ఉంటుంది. ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే మోకాళ్ల నొప్పుల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. ఈ మిశ్రమాన్ని సేవించడం వల్ల జీర్ణక్రియ మెరుగు పడుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ముఖ్యంగా గ్యాస్, కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలు ఉండవు. అలాగే కడుపులో మంట నుంచి ఉపశమనం లభిస్తుంది. జీర్ణ సమస్యలు ఉన్నవారు ఈ మిశ్రమాన్ని సేవిస్తుంటే ఎంతో ఫలితం ఉంటుంది.

**డయాబెటిస్ అదుపులో..:** తిప్పతీగలో షుగర్‌ను తగ్గించే గుణాలు ఉంటాయి. అలాగే ఈ మిశ్రమంలో కలిపిన అన్ని పదార్థాలు కూడా షుగర్‌ను గణనీయంగా తగ్గిస్తాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారు ఈ మిశ్రమాన్ని రోజూ సేవిస్తుంటే షుగర్‌ను కంట్రోల్ చేయవచ్చు. దీంతో డయాబెటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. తిప్పతీగ, పసుపులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. కనుక ఈ మిశ్రమాన్ని సేవిస్తుంటే మొటిమలు, వాపులు తగ్గుతాయి. ముఖంపై ముడతలు, మచ్చలు తగ్గిపోతాయి. చర్మం కాంతివంతంగా మారుతుంది. యవ్వనంగా కనిపిస్తుంది. చర్మం మృదువుగా కూడా ఉంటుంది. ఈ మిశ్రమం ఆరోగ్యకరమైనదే అయినప్పటికీ మీరు ఏదైనా వ్యాధికి మందులను వాడుతుంటే ఆయుర్వేద వైద్యులను సంప్రదించి దీన్ని వాడడం ఉత్తమం. లేదంటే సైడ్ ఎఫెక్ట్స్ వచ్చే అవకాశం ఉంటుంది.

# ఉల్లి, వెల్లుల్లి కలిపితింటే



ఏం జరుగుతుంది? ఏమైనా సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయా? దీనికి నిపుణులు చెబుతున్న సమాధానాలు ఇవిగో%శా%రెండిట్లో పోషకాలు: ఉల్లి, వెల్లుల్లి కలిపి తినడం ఆరోగ్యానికి మంచిది. రెండిట్లోనూ యాంటి ఫంగల్, యాంటి బ్యాక్టీరియల్, యాంటి వైరల్ గుణాలు ఉంటాయి. కాబట్టి, వీటిని కలిపి తీసుకోవడం వల్ల మన రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. పదేపదే జబ్బు పడకుండా ఉంటాం. మైగ్రెయిన్ నుంచి ఉపశమనం: అధిక రక్తపోటు (హైపర్ టెన్షన్) ఉన్నవాళ్లు ఉల్లి, వెల్లుల్లిని కలిపి తినాలి.

ఇలా చేస్తే కొంతకాలానికి ఈ సమస్య నుంచి విముక్తి లభిస్తుందంటున్నారు నిపుణులు. అంతేకాదు, పార్శ్వపు నొప్పి (మైగ్రెయిన్)తో బాధపడుతున్న వారికి కూడా ఈ రెండు మంచి ఔషధాలుగా పనిచేస్తాయి. అయితే, ఇలా కలిపి తినడానికి ముందు డాక్టర్ సలహా తీసుకుని ఆచరించడం మంచిది. కొలెస్ట్రాల్‌కు బై బై: శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగినప్పుడు కూడా ఉల్లి, వెల్లుల్లి కలిపి తినడం మంచిది. ఇవి కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుతాయి. శరీరంలో కొవ్వు పేరుకుపోకుండా చేస్తాయి. ఉల్లి, వెల్లుల్లిలో విటమిన్ బి, సి, పొటాషియం పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయి.

# సోప్ నెయిల్స్ చూశారా?!



నో మేకప్ లుక్ ఇప్పుడు ట్రెండింగ్. ఇంతకు మునుపులా లేయర్లు లేయర్లు మేకప్ వేసుకుని హీరోయిన్‌లా కనిపించాలన్న ట్రెండు పోయి, హీరోయిన్లు కూడా మేకప్ లేకుండా కనిపించాలనుకునే రోజులు వచ్చాయి. మనిషి ఎంత నేచురల్‌గా కనిపిస్తే అంత అందం అన్నట్టు భావిస్తున్నారిప్పుడు. గోళ్ల విషయంలోనూ అచ్చం అదే పోకడ వచ్చింది. 'సోప్ నెయిల్స్' ఫ్యాషన్ మనకు ఆ విషయాన్నే చెబుతుంది. చూడగానే లేత గులాబీ రంగులో, తెల్లగా, ఆరోగ్యంగా, అప్పుడే మెనిక్యూర్ చేసిన గోళ్లలా శుభ్రంగా కనిపించడం వీటి ప్రత్యేకత. ఇందుకోసం లేత రంగుల్లో (న్యూడ్ షేడ్స్) ఉండే మ్యాటీ ఫినిష్ గోళ్ల రంగుల్ని ఎంచుకుంటున్నారు. పైన గాజులా కనిపించాలనుకుంటే గ్లాసీ ఫినిష్ కోట్‌కు ఓటు వేస్తున్నారు. కొంతమంది సబ్బు నురగల్ని పోలినట్టు లైట్‌గా కోట్‌ను వేస్తున్నారు. ఫేక్ నెయిల్స్ అదేనండీ ఆర్టిఫీషియల్ గోళ్లు పెట్టుకున్నా వాటిని ఇలాగే సింపుల్‌గా కనిపించేలా ముస్తాబు చేస్తున్నారు. ఫ్యాషన్ లేదా సింపుల్ లుక్ ఏదైనా అప్పుడే స్నానం చేసినట్టు శుభ్రంగా కనిపించే ఈ గోళ్లు చక్కగా సరిపోతాయి. ఆరోగ్యమే అసలైన అందం మరి అంటున్నాయన్న మాట ఈ ట్రెండింగ్ సోప్ నెయిల్స్!

# 'బరువెక్కుతున్న' భారత్



భారత్ ఊబకాయుల నిలయంగా మారుతున్నదని లాన్సెట్ నివేదిక హెచ్చరించింది. 2050 నాటికి దేశంలో 45 కోట్ల మంది ఊబకాయులు ఉంటారని అంచనా వేసింది. అదే సమయంలో ప్రపంచవ్యాప్తంగా సగానికి పైగా వయోజనులు ఊబకాయం బారినపడతారని తేల్చింది. 2021లో చైనా తర్వాత భారత్‌లోనే స్థూలకాయులు ఎక్కువగా ఉన్నారని తెలిపింది. పిండి పదార్థాలు, తీపి పదార్థాలను తినడం తగ్గించి, ప్రొటీన్లను ఎక్కువగా తీసుకోకపోతే యువత, పిల్లలు స్థూలకాయం బారిన పడే ప్రమాదం మరింత పెరుగుతుందని హెచ్చరించింది.

# ఒరుగులు.. పొడులు.. కోటి దాటి పరుగులు



చిన్నప్పటి నుంచి ఆమె చదువుల్లో నేర్పరి. నిరంతరం పుస్తకాలతో దోస్తీ చేస్తూనే‰ా% తన తండ్రి పడే కష్టాన్నీ గమనించింది. పండిన టమాటాలను ధర లేక పొలంలోనే వదిలేసిన తల్లిదండ్రుల దైన్యాన్నీ చూసింది. ఆ కష్టాలను మనసులోనే దాచుకొని.. ఉన్నతంగా చదువుకుంది. కార్పొరేట్ కొలువు సాధించింది. కానీ, ఆమెకు కావాల్సింది ఇది కాదు. అందుకే, ఉద్యోగాన్ని వదిలేసి స్టార్టప్ ప్రారంభించింది సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం తొండ గ్రామానికి చెందిన ఓడపల్లి కీర్తిప్రియ. 2018లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ నెలకొల్పి.. కాయగూరలతో ఒరుగులు, పొడులు తయారు చేయడం మొదలుపెట్టింది. స్థానిక రైతులకు గిట్టుబాటు ధర ఇస్తూ, వినియోగదారులకు సేంద్రియ ఉత్పత్తులను అందిస్తున్న 'కోహ్ ఫుడ్స్' వ్యవస్థాపకురాలు కీర్తిప్రియ సక్సెస్ స్టోరీ ఇది..

కీర్తి ప్రియది సాధారణ మధ్యతరగతి కుటుంబం. ఆమె తండ్రి వెంకన్న కానిస్టేబుల్‌గా పనిచేసేవారు. సొంతూరులో ఆరెకరాల సాగుభూమిలో వ్యవసాయం చేసేవారు. వరితోపాటు కూరగాయలు వేసేవారు. కీర్తి తల్లి విజయలక్ష్మి వ్యవసాయం చూసుకునేది. కీర్తి కోదాడ, వరంగల్‌లో ఇంటర్ వరకు చదివింది. తర్వాత బిట్స్ పిలానీలో బీఫార్మసీ, ఐఐఎం కోల్‌కతాలో ఎంబీఏ పూర్తి చేసింది. మంచి ప్యాకేజీతో కార్పొరేట్ ఉద్యోగం సాధించింది. మంచి



ఉద్యోగం లభించినా.. తాను కోరుకున్న జీవితం ఇది కాదు అనిపించింది ఆమెకు. చిన్నప్పుడు సాగులో తన తండ్రికి ఎదురైన చేదు అనుభవాలు ఆమెను కుదురుగా ఉండనివ్వలేదు. టమాటాలకు ధర లేక కోత కోయకుండానే వదిలేసిన తండ్రి దుఃఖం ఆమెను వెంటాడింది. తాను చదువుకునే రోజుల్లో తల్లి పంపించిన ఒరుగులు, పొడులను గుర్తు చేసుకుంటూ‰ా% వాటినే ఎందుకు తయారు చేయకూడదని ఆలోచన చేసింది. దాన్ని అమలు చేయడానికి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ప్రారంభించింది కీర్తి.

కల సాకారం..: ఎంబీఏ చదివిన కీర్తికి వ్యాపార మెలకువలు కొట్టిన పిండి. ఆ ధైర్యంతోనే చేస్తున్న ఉద్యోగానికి రాజీనామా చేసి 2018లో ఈ వ్యాపారం మొదలుపెట్టింది. తొలుత లక్ష రూపాయల వ్యయంతో సోలార్ డ్రయర్ కొనుగోలు చేసింది. తొలినాళ్లలో ఒడుదొడుకులు



ఎదురైనా కుటుంబం సహకారంతో నిలబడింది. అంచెలంచెలుగా ఎదిగి 2021లో నట్స్ అండ్ ఫీల్డ్స్ ఇండస్ట్రీ ఏర్పాటు చేసింది. 2022లో 'కోహ్ ఫుడ్స్' సంస్థను స్థాపించి సేంద్రియ పద్ధతుల్లో పండించిన రకరకాల పంటలతో ఒరుగులు, పొడులు, టీ పొడి తయారు చేస్తూ.. తన కలను సాకారం చేసుకున్నది.

మహిళలకు ఉపాధి: తొండ గ్రామానికి పదిహేను కిలోమీటర్ల పరిధిలోని రైతులను కలిసి ఎలాంటి ఎరువులు, మందులు వేయకుండా కూరగాయలు, ఆకు కూరలు సాగు చేసేలా ప్రోత్సహించింది కీర్తి. అలా రైతులు సాగు చేసిన పంటను బహిరంగ మార్కెట్ కన్నా ఎక్కువ ధర ఇచ్చి కొనుగోలు చేస్తుంది. టమాటాలు, బీట్‌రూట్, క్యారెట్, బెండకాయలు, మునగ, పాలకూర ఇలా 15 రకాలను సేకరించి, వాటిని ఒరుగులుగా, పొడులుగా తయారు చేసి 'కోహ్ ఫుడ్స్' బ్రాండ్ పేరుతో విక్రయిస్తున్నది. అరటి పూతతో టీ పొడి తయారు చేస్తున్నది. కీర్తిప్రియ తన స్టార్టప్‌తో రైతులకు మేలు చేయడంతోపాటు 25 మంది మహిళలకు ప్రత్యక్షంగా ఉపాధి కల్పించింది.

ఎప్పట్నుంచో ఉన్నదే..: '2022లో 'కోహ్ ఫుడ్స్' ప్రొడక్షన్ ప్రారంభించాను. 20 లక్షల టర్నోవర్‌తో మొదలైన మా ప్రయాణం ఇప్పుడు కోటి రూపాయలకు చేరింది. ఈ ఏడాది రెండు కోట్లు టార్గెట్ పెట్టుకున్నాను. ఇది నా సొంత ఆలోచన కాదు. ఇప్పుడు మనం మర్చిపోయాం కానీ, సీజనల్ కాయగూరలతో ఒరుగులు పెట్టడం ఒకప్పుడు ఇంటింటా కనిపించేది. మా అమ్మ నాకు పంపిన ఒరుగులు, పొడులే నా ఆలోచనకు కారణమైంది. కోహ్ ఫుడ్స్ ద్వారా రైతులకు మద్దతుగా నిలవడం, మహిళలకు ఉపాధి కల్పించడం, వినియోగదారులకు నాణ్యమైన ఆహారం అందివ్వడం సంతృప్తినిస్తున్నది' అని చెబుతున్నది కీర్తి. ఫుడ్ ప్రాసెసింగ్ సెక్టార్‌లో విస్తృతమైన అవకాశాలు ఉన్నాయి. వాటిని సద్వినియోగం చేసుకోవాలనుకునే యువతకు కీర్తిప్రియ ఆదర్శమని చెప్పవచ్చు.

## జాతీయ సమైక్యతకు నిదర్శనం సర్దార్ వల్లభభాయ్ పటేల్

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల: దేశ ప్రజలందరినీ ఏకతాటి పైకి తీసుకువచ్చి జాతీయ సమైక్యతకు నిదర్శనంగా నిలిచిన మహనీయుడు సర్దార్ వల్లభభాయ్ పటేల్ అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నుండి ఐ.బి. చౌరస్తా వరకు నిర్వహించిన రన్ ఫర్ యూనిటీ 2కె రన్ కార్యక్రమాన్ని డి.సి.పి. ఎ.భాస్కర్, మంచిర్యాల ఎ. సి. పి. ప్రకాష్ జిల్లా క్రీడా యువజన సర్వీసుల అధికారి హనుమంతరావు లతో కలిసి ప్రారంభించి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ ప్రజలందరినీ ఐక్యం చేస్తూ జాతీయ సమైక్యతకు కృషి చేసిన మహనీయుడు సర్దార్ వల్లభభాయ్ పటేల్ అని అన్నారు. కుల మత వర్గ వర్ణ ప్రాంతీయ సాంస్కృతిక విభేదాలు లేకుండా ప్రజలందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చారని భారతదేశ మొదటి ఉప ప్రధానమంత్రిగా దేశానికి విశిష్ట సేవలు అందించారని తెలిపారు. దాదాపు 530 రాష్ట్రాలను భారతదేశంలో విలీనం చేశారని పౌర హక్కులు రైతు ప్రయోజనాల కోసం కృషి చేశారని తెలిపారు. ప్రజలందరూ ఐక్యతతో ముందుకు సాగితే రాష్ట్రం, దేశ అభివృద్ధి సాధ్యపడుతుందని దేశభక్తి, సమైక్యత భావం ప్రతి ఒక్కరిలో ఉండాలని తెలిపారు. ప్రజల సంక్షేమం దేశ అభివృద్ధికి కృషిచేసిన మహనీయుల ఆశయాలను యువత సమిష్టిగా ముందుకు తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు.




# ఏపీలో కొత్త పొత్తులు

విజయవాడ, : ఏపీలో కమ్యూనిస్టులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో జత కడతారా? అందుకు జగన్మోహన్ రెడ్డి సిద్ధంగా ఉన్నారా? రెండువైపుల నుంచి చర్చలు మొదలయ్యాయా? రెండు వైపులా ఇది ఆవశ్యమా? పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. ప్రస్తుతం ఏపీలో కూటమి ప్రభుత్వం ఉంది. ఎన్డీఏలో తెలుగుదేశంతో పాటు జనసేన భాగస్వామ్య పక్షాలు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో బిజెపి ఉంది. వైసిపి ఒంటరి పోరాటం చేస్తోంది. జాతీయస్థాయిలో ఇండియా కూటమి లో కాంగ్రెస్ తో పాటు వామపక్షాలు ఉన్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయస్థాయిలో తటస్థ వైఖరి అనుసరిస్తోంది. కాంగ్రెస్ పార్టీని వ్యతిరేకించి బిజెపి విషయంలో సానుకూలంగా ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో వచ్చే ఎన్నికల్లో ఒంటరి పోరాటం కంటే వామపక్షాలతో పొత్తు పెట్టుకోవడమే మేలన్న నిర్ణయానికి జగన్ వచ్చినట్లు ప్రచారం నడుస్తోంది. గత కొన్ని సంవత్సరాలుగా సిపిఎం జగన్ విషయంలో సానుకూలంగా ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. సిపిఎం ప్రధాన కార్యదర్శిగా ఉన్న మధు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేత. ఆయన అసలు పేరు మధుసూదన్ రెడ్డి గా తెలుస్తోంది. జగన్మోహన్ రెడ్డికి బంధువు అవుతారని కూడా ప్రచారంలో ఉంది. జగన్మోహన్ రెడ్డి సీఎం గా ఉన్న సమయంలో మధు అనారోగ్యానికి గురైతే పరామర్శించారు. అటు తరువాత సిపిఎం అనుబంధ పత్రికకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున భారీగా ప్రకటనలు కూడా వచ్చాయి. దీంతో గత పదేళ్లుగా జగన్ విషయంలో సిపిఎం పెద్దగా సౌండ్ చేయలేదు. కానీ సిపిఐ మాత్రం గత ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా గట్టిగానే స్టేట్మెంట్లు ఇచ్చిందిమారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో జగన్ పొత్తుల విషయంలో పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో ఒంటరి పోరాటం చేయడం సాహసమే. అందుకే వామపక్షాలతో పొత్తు పెట్టుకోవడం మేలన్న నిర్ణయానికి జగన్ వచ్చినట్లు తెలుస్తోంది. తాజాగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా కడప జిల్లాకు చెందిన ఈశ్వరయ్య ఎంపికయ్యారు. దీని వెనుక పొత్తు స్నేహం ఉన్నట్టు ప్రచారం సాగు తోంది. అయితే బిజెపికి జగన్ సానుకూలంగా ఉంటారు. ఇండియా కూటమికి వ్యతిరేకంగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీని వ్యతిరేకిస్తున్నారు. అలాగే చంద్రబాబు పట్ల వామపక్షాలకు ఆ స్థాయిలో వ్యతిరేకతలేదు. కానీ ఇప్పుడు ఏపీలో రాజకీయ ఉనికి చాటుకోక తప్పదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ కంటే ఏపీలో వైసీపీ బలంగా ఉంది. అందుకే ఆ పార్టీతో స్నేహం కుదుర్చుకునేందుకు సిద్ధంగా ఉన్నాయి వామపక్షాలు.ఇప్పటివరకు ఒంటరి పోరాటం అన్నది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నినాదం. దమ్ముంటే ఒంటరిగా పోటీకి రండి అంటూ టిడిపి తో పాటు జనసేనకు సవాల్ విసురుతూ వస్తోంది వైసిపి. 2014, 2019 ఎన్నికల్లో ఇదే వామపక్షాలు ఉన్న జగన్ పట్టించుకోలేదు. 2019లో అధికారంలోకి వచ్చిన తర్వాత వామపక్షాల ఉద్యమాన్ని అణచివేశారు జగన్. అడుగడుగునా వారిని అవమానించారు. అటువంటి వామపక్షాలు ఇప్పుడు జగన్తో జతకలుస్తాయి అన్నది అనుమానమే. అయితే ఇప్పుడు పొత్తు ఇరువర్గాలకు అనివార్యం. ఆపై కూటమి ప్రభుత్వం బలంగా ఉంది. అందుకే ఇప్పుడు ఆ రెండు పక్షాలు కలుస్తాయని ప్రచారం నడుస్తోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# దేశీయ తొలి ప్రైవేట్ రాకెట్..

## హైదరాబాదీ స్టార్టప్ స్కైరూట్ ఏరోస్పేస్ అరుదైన ఘనత




హైదరాబాద్,: దేశంలో అంతరిక్ష ప్రయోగాలకు కేరాఫ్ అడ్రస్ ఇస్రో. అయితే భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)కున్న ఈ ఘనత ఇక ఎంతోకాలం కొనసాగకపోవచ్చు. అవును మరి. ఇస్రోను తక్కువ చేయడం కాదుగానీ.. హైదరాబాదీ స్టార్టప్ స్కైరూట్ ఏరోస్పేస్ ఓ వాణిజ్య రాకెట్ ప్రయోగానికి సిద్ధమవుతున్నది. భారత్‌లో ఈ తరహా తొలి ప్రైవేట్ రాకెట్ ఇదే కావడం విశేషం. హైదరాబాద్‌కు చెందిన స్టార్టప్.. స్కైరూట్ ఏరోస్పేస్ ఓ అరుదైన ఘనతను సాధించబోతున్నది. దేశంలోనే మొదటిసారి సొంతంగా ఓ వాణిజ్య రాకెట్‌ను తయారుచేసి ప్రయోగించబోతున్నది. వచ్చే 3 నెలల్లో ఈ భారత తొలి ప్రైవేట్, కమర్షియల్ రాకెట్ గగనతలంలోకి దూసుకుపోవచ్చని చెప్తున్నారు. ప్రస్తుతం దేశీయంగా భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మాత్రమే ఈ తరహా ప్రయోగాలను చేస్తున్నది. అయితే ఇక స్కైరూట్ ఏరోస్పేస్ సైతం అందుకు వేదిక కాబోతుండటం గమనార్హం.

జనవరిలో..: ఇద్దరు మాజీ ఇస్రో శాస్త్రవేత్తల కంపెనీయే ఈ స్కైరూట్ ఏరోస్పేస్. వచ్చే ఏడాది జనవరిలో అంతరిక్షంలోకి తమ తొలి పూర్తిస్థాయి శాటిలైట్ మిషన్‌ను పంపాలని స్కైరూట్ ప్రయత్నిస్తున్నది.

**వాణిజ్య ప్రయోగానికి స్కైరూట్ సిద్ధం**

**భారత్‌లో ఇస్రో కాకుండా ఇతర సంస్థలకిదే మొదటిసారి**

దీంతో భారతీయ అంతరిక్ష పరిశోధనా రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యానికి పునాదులు పడ్డట్టేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కాగా, టీమ్‌సెక్, జీఐసీ వంటి ఇన్వెస్టర్లు ఈ ప్రాజెక్టు వెనుక ఉన్నారు. అయితే వచ్చే ఏడాది ప్రతీ 3 నెలలకోసారి ఒక ప్రయోగాన్ని చేపట్టాలని స్కైరూట్ యోచిస్తున్నది. ఈ క్రమంలోనే 2027కల్లా నెలకోసారి జరుపాలనుకుంటున్నామని చెప్తున్నది.

9 నెలలు.. 3 మిలియన్ డాలర్లు: ఒక్కో రాకెట్ నిర్మాణానికి దాదాపు 8-9 నెలల సమయం పడుతుందని, 2-3 మిలియన్ డాలర్ల ఖర్చు అవుతుందని స్కైరూట్ సీఈవో పవన్ చందన చెప్తున్నారు. దేశ, విదేశీ కస్టమర్ల పేలోడ్స్‌తో ఒక్కో ప్రయోగం ద్వారా సుమారు 5 మిలియన్ డాలర్ల ఆదాయాన్ని అందుకోవచ్చనీ అంటున్నారు. ఇక ప్రపంచవ్యాప్తంగా చిన్నపాటి శాటిలైట్ల ప్రయోగాలకు డిమాండ్ పెరుగుతున్నదంటున్న స్కైరూట్.. తమ ప్రయోగాలతో ముందు భారత, అంతర్జాతీయ క్లయింట్లకు మరింత చౌకగా ఈ సేవలు అందుబాటులోకి వస్తాయన్న ఆశాభావాన్ని వెలిబుచ్చుతున్నది. 2018లో స్కైరూట్ ఏరోస్పేస్ సంస్థను స్థాపించారు. ఫండింగ్‌లో భాగంగా రూ.850 కోట్ల నిధులను ఈ కంపెనీ సమీకరించింది. 2022 నవంబర్‌లో తమ సబ్‌ఆర్బిటల్ వెహికిల్ విక్రమ్-ఎస్‌ను పరీక్షించడం ద్వారా ఓ రాకెట్‌ను లాంచ్ చేసిన తొలి ప్రైవేట్ భారతీయ సంస్థగా స్కైరూట్ గుర్తింపు పొందింది. ప్రస్తుతం ఇంజినీరింగ్, సరఫరాపరమైన సవాళ్లను ఎదుర్కొంటున్న ఈ సంస్థ.. 2028 మార్చి నాటికి లాభాల్లోకి అడుగుపెడుతామన్న ధీమాను కనబరుస్తున్నది. భారతీయ ప్రైవేట్ స్పేస్ ఇండస్ట్రీలో 200కుపైగా స్టార్టప్‌లు. 2033కల్లా ఈ రంగం విలువ 44 బిలియన్ డాలర్లకు చేరగలదని డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్ అంచనా వేస్తున్నది.

# ఎంజీఎంలో ఏం జరుగుతోంది...

వరంగల్, : వైద్యులను ప్రాణదాతలు అని పిలుస్తుంటారు. కనిపించే దేవుళ్ళుగా రోగులు కొలుస్తుంటారు. అటువంటి గొప్ప పేరు ఉన్న వైద్యులు రోగులకు చికిత్స అందించి.. ఇంకా మంచి పేరు తెచ్చుకోవాల్సి ఉండగా.. చికిత్సను పక్కనపెట్టి దోపిడికి పాల్పడుతున్నారు. అడ్డగోలు వ్యవహారాలకు పాల్పడి ప్రభుత్వ సొమ్మును పక్కదారి పట్టిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రుల విభాగంలో అతిపెద్దదైన ఎంజీఎం లో అవినీతి వ్యవహారం తెరపైకి వచ్చింది. ఇటీవల ఈ ఆసుపత్రిలో ఒకటే ఆక్సిజన్ సిలిండర్ ను ఇద్దరు చిన్నారులకు పెట్టడం చర్చకు దారి తీసింది. దీనిపై మీడియాలో ప్రముఖంగా వార్తలు రావడంతో వైద్య శాఖ మంత్రి ఎంజీఎం పై చర్యలు తీసుకున్నట్టు వార్తలు వచ్చాయి. అయితే అందులో నిజం లేదని తర్వాత తేలింది.. ఇటీవల ఎంజీఎం లో రోగులపై సెక్యూరిటీ గార్డ్ లు దాడి చేశారు. ఆ దాడికి సంబంధించిన దృశ్యాలు కూడా మీడియాలో విపరీతంగా కనిపించాయి. ఈ ఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించడం.. మీడియాలో ప్రముఖంగా రావడంతో ఎంజీఎం సూపరిండెంట్ పై చర్యలు తీసుకున్నది.ఈ సంఘటన తర్వాత ఎంజిఎం లో ఓ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఎంజీఎం లో అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల రెండు కోట్ల నిధులు పక్కదారి పట్టాయని ఆరోపణ వినిపిస్తున్నాయి. ఆరోగ్యశ్రీ నిధులు స్వాహా కావడంతోపాటు టెండర్లు వేయకుండానే స్టేషనరీ కొనుగోలు చేసినట్టు విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారం ఆస్పత్రి వర్గాలలో చర్చకు దారితీస్తోంది. ఎంజీఎం లో పనిచేస్తున్న ఉన్నతాధికారుల్లో ఒకరు ఈ అవినీతి వ్యవహారాన్ని




మీడియాకు లిక్ చేసినట్టు తెలుస్తోంది. ఓ వర్గం ఎంజీఎంలో ఇష్టానుసారంగా ప్రవర్తిస్తోందని.. పై అండలు చూసుకుని అడ్డగోలుగా దోపిడీ చేస్తోందని మరో వర్గం ఆరోపిస్తోంది. మరో వర్గానికి చెందిన ఉన్నతాధికారి మీడియాకు లింకులు ఇవ్వడంతో ఈ వ్యవహారం బయటికి వచ్చింది. ఈ కుంభకోణంపై విజిలెన్స్ విచారణ చేపడితే నిజాలు బయట పడతాయని తెలుస్తోంది. ఎంజీఎం కొత్త బాస్ దీనిపై దృష్టి పెడితే బాగుంటుందని రోగులు అంటున్నారు.ఇటీవల కాలంలో సెక్యూరిటీ గార్డులు కూడా రోగులపై దాష్టీకాన్ని ప్రదర్శిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సెక్యూరిటీ గార్డులు పై అండదండలు తీసుకొని ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారని విమర్శలున్నాయి.. కొత్త బాస్ సెక్యూరిటీ గార్డుల వ్యవహార శైలి పట్ల దృష్టి సారించాలని.. వారి ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని రోగులు డిమాండ్ చేస్తున్నారు. వైద్య సేవల విషయంలో పారదర్శకతను పెంపొందించాలని కోరుతున్నారు.

# పదవీ విరమణ పొందిన కార్మికుని ఈ ఘన సన్మానం

కమాన్ పూర్ : పదవీ విరమణ పొందిన సింగరేణి కార్మికునికి శుక్రవారం ఘన సన్మానం నిర్వహించారు.

మోతుకూరి వెంకటేశ్వర్లు ఇ పి ఎలెక్ట్రిషన్ ఆర్.జి త్రీ పరిధిలోని ఓసిపి- 2,సింగరేణి కంపనీ లో సుదీర్ఘంగా 35 సంవత్సరాలు కార్మికునిగా పనిచేశారు. యాజమాన్యం ఆదేశాల మేరకు క్రమశిక్షణ, అంకిత భావంతో పని చేసి సింగరేణి కంపని అభివృద్ధి లో భాగస్వాములు కావడం జరిగింది.కాలి సమయములో తోటి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సేవా చేయడమే కాకుండ ఆధ్యాత్మికగా కూడా అనేక కార్యక్రమాలలో పాల్గొని అధికారులు,కార్మికులు మరియు సహచర సమీప కుటుంబాల మన్ననలు పొంది పదవీవిరమణ పొందారు. ఈ సందర్భంగా సింగరేణి ఆల్ రిటైర్మెంట్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గౌతం శంకరయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోతుకూరి వెంకటేశ్వర్లు భార్య పిల్లలతో కుటుంబ సభ్యులతో




ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆయన ఆ భగవంతుని వేడుకోవడం జరిగింది.ఇంకా ఈ కార్యక్రమంలో సింగరేణి ఆల్ రిటైర్మెంట్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యకులు అధ్యక్షుడు వేగోలపు మల్లయ్య జాయింట్ సెక్రటరీ తోట మొండయ్య జనరల్ సెక్రటరీ పట్నం సత్యనారాయణ పాల్గొన్నారు.

# సినిమా న్యూస్



# హీరోయిన్ గా బిగ్ బాస్ బ్యూటీ కొత్త మూవీ!







అదృష్టం ఎప్పుడు ఏ రూపంలో తలుపు తడుతుందో కష్టం. అయితే ఆ అదృష్టం పట్టినప్పుడే మనల్ని మనం నిరూపించుకోవాలి. ఈ క్రమంలోనే తాజాగా ఒక బిగ్ బాస్ బ్యూటీ కి ఏకంగా హీరోయిన్ గా అవకాశం లభించింది. ఏకంగా మూడు భాషల్లో ఈ సినిమా విడుదల కాబోతోంది అని తెలిసి అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఆ అదృష్టవంతురాలు ఎవరో కాదు బిగ్ బాస్ తెలుగు సీజన్ సెవెన్ లో తన పెర్ఫార్మన్స్ తో అందరిని ఆకట్టుకొని.. రెండుసార్లు ఎంట్రీ ఇచ్చిన రతిక రోజ్. ఇకపోతే ఒక వర్గం ఆడియన్స్ ను ఈమె మెప్పించినా.. చాలావరకు ఈమెపై నెగటివిటీ పెరిగిపోయిందనే చెప్పాలి. కారణం ట్రయాంగిల్ లవ్ స్టోరీ.. అందరికీ చిరాకు తెప్పించింది. అలా హౌస్ లో నెగెటివిటీ మూటగట్టుకుని బయటకు వచ్చిన ఈమె అదే సమయంలో తండ్రిని కోల్పోయి ఎన్నో ఇబ్బందులు కూడా ఎదుర్కొంది. ఇకపోతే ఈమధ్య చిన్నచితక పాత్రలు చేస్తూ ప్రేక్షకులను మెప్పిస్తున్న ఈమె.. ఇప్పుడు ఏకంగా హీరోయిన్గా నటించే అవకాశాన్ని అందుకుంది. అదే 'ఎక్స్ వై' చిత్రం. సీవీ కుమార్ దర్శకత్వంలో బ్రానా, అనిజ్ ప్రభాకర్, శ్రీధర్ తదితర లో కీలకపాత్రలు పోషించారు. శ్రీకృష్ణ పిక్చర్స్, శ్రీ ఇంటర్నేషనల్ బ్యానర్ పై ఎంకే సాంబశివం నిర్మించిన ఈ సినిమా తెలుగుతో పాటు తమిళ్ , మలయాళం భాషల్లో కూడా విడుదలకు సిద్ధమవుతోంది. ఇదిలా ఉండగా ఈ సినిమా మూవీ పోస్టర్ ను తాజాగా మేకర్స్ విడుదల చేశారు. ఇరుది సుట్రు, పిజ్జా వంటి ప్రయోగాత్మక చిత్రాలను నిర్మించడంతోపాటు మాయావన్ చిత్రానికి దర్శకుడిగా పనిచేసి మంచి పేరు సొంతం చేసుకున్న సీవీ కుమార్ ఇప్పుడు మరో వైవిధ్యమైన కథాంశంతో ఎక్స్ వై అనే చిత్రంతో మన ముందుకు రాబోతున్నారు. ఇదొక డిఫరెంట్, న్యూ కంటెంట్ మూవీ అని కచ్చితంగా ప్రేక్షకుల మన్ననలు అందుకుంటుంది అని మేకర్స్ స్పష్టం చేస్తున్నారు. రతిక రోజ్ కెరియర్ విషయానికి వస్తే.. గతంలో నారప్ప, దృశ్యం 2, నేను స్టూడెంట్ సార్ లాంటి చిత్రాలలో క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా నటించిన ఈమె హీరోయిన్ అవ్వాలని ఎప్పటినుంచో కలలు కంది.. అందులో భాగంగానే బిగ్ బాస్ హౌస్ నుంచి రాగానే రాఘవేంద్రరావు సినిమాలో హీరోయిన్గా ఛాన్స్ వచ్చింది అని ఒక ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపింది. దాంతో ఆ న్యూస్ ఇంగ్లీష్ పేపర్ రావడంతో దానిని ఆమె పోస్ట్ చేస్తూ నా డ్రీమ్ నెరవేరింది అంటూ అప్పట్లో పోస్ట్ కూడా పెట్టింది. కానీ ఆ సినిమాకు సంబంధించి ఎటువంటి అప్డేట్ రాలేదు. కానీ ఇప్పుడు ఎక్స్ వై అనే కొత్త సినిమాతో హీరోయిన్గా మన ముందుకు రాబోతోంది . మరి హీరోయిన్ గా ఈ సినిమాతో రతిక ఎలాంటి సక్సెస్ అందుకుంటుందో చూడాలి.

# ఏనుగు దంతాల కేసులో లాల్‌కు కోర్టులో చుక్కెదురు



చట్టవిరుద్ధంగా నాలుగు జతల ఏనుగు దంతాలను తన ఇంట్లో ఉంచినట్టు గుర్తించిన ఆదాయపన్ను శాఖ 2012లో మాలీవుడ్ అగ్ర కథానాయకుడు మోహన్ లాల్ పై కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసును శుక్రవారం నాడు మరోసారి కోర్టు విచారించగా, ఈ విచారణలో మోహన్‌లాల్‌కు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. కేరళ హైకోర్టు తాజా విచారణలోతన వద్ద ఉన్న ఏనుగు దంతాల వస్తువులకు అటవీ శాఖ యాజమాన్య ధృవీకరణ పత్రాలను సమర్పించినా కానీ, అవి చెల్లనివి, చట్టబద్ధత లేనివి అని ప్రకటించింది. అయితే లాల్ ఈ వస్తువులను తనతో ఉంచుకునేందుకు అనుమతిస్తే, చట్ట ప్రకారం ఒక కొత్త నోటిఫికేషన్ జారీ చేయవచ్చని న్యాయమూర్తులు ఎకె జయశంకరన్ నంబియార్, జోబిన్ సెబాస్టియన్‌లతో కూడిన డివిజన్ బెంచ్ స్పష్టం చేసింది. గతంలో చీఫ్ వైల్డ్‌లైఫ్ వార్డెన్ ముందు రెండు జతల ఏనుగు దంతాలు -13 ఏనుగు దంతాల కళాఖండాల విషయంలో సెక్షన్ 42 కింద యాజమాన్య ధృవీకరణ పత్రాలను పొందేందుకు మోహన్‌లాల్‌కు అనుమతినిస్తూ చట్టంలోని సెక్షన్ 40(4) కింద రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌లను సవాలు చేస్తూ కొచ్చిలోని ఏలూర్‌కు చెందిన పౌలోస్ కెఎ దాఖలు చేసిన పిటిషన్‌కు ప్రతిస్పందనగా ఈ తీర్పు వెలువడిందని జాతీయ మీడియా పేర్కొంది. ఏనుగు దంతాల వస్తువులకు సంబంధించిన క్రిమినల్ చర్యలు ఇప్పటికే మెజిస్ట్రేట్ లో పెండింగ్‌లో ఉన్నప్పటికీ అటవీ శాఖ ఈ ధృవీకరణ పత్రాలను జారీ చేసిందని కోర్టు పేర్కొంది. అయితే ఈ కేసులో రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాది తప్పు జరిగిందని వాదిస్తూనే, లాల్ కు ఉపశమనం కోసం విశ్వప్రయత్నాలు చేసారు. అడవి జంతువుల వస్తువులు లేదా ట్రోఫీలను చట్టవిరుద్ధంగా కలిగి ఉన్న వ్యక్తుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక విధానాన్ని అమలు చేయాలని కూడా కోర్టు నిర్దేశించింది. అధికారిక వెబ్ సైట్ లో గెజిట్ ని ప్రకటించాలని కూడా సూచించింది. ఈ కేసులో 2015లో అలాగే 2016లో రాష్ట్ర ప్రభుత్వంవిడుల చేసిన ఉత్తర్వులుచట్టబద్ధంకానివి అని కోర్టు పేర్కొంది. వన్యప్రాణుల రక్షణ చట్టం, 1972లోని సెక్షన్ 40(4) ప్రకారం చట్టపరమైన విధానాలకు అనుగుణంగా,రాష్ట్ర ప్రభుత్వానికి కొత్త నోటిఫికేషన్ జారీ చేయడానికి స్వేచ్ఛ ఉందని ధర్మాసనం స్పష్టం చేసింది.

# రాహుల్ అలా చేస్తారనుకోలేదు.. ఆశ్చర్యంలో




రష్మిక మందన్నా.. ప్రస్తుతం ఈ హీరోయిన్ చేతిలో ఉన్నన్ని ప్రాజెక్టులు స్టార్ హీరోల చేతిలో కూడా లేవు. అలా దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవాలి అన్న రీతిలో అవకాశాలు వచ్చినప్పుడే వాటిని వినియోగించుకుంటుంది.తన చేతి దాక వచ్చిన ఏ ఒక్క ప్రాజెక్టును కూడా రిజెక్ట్ చేయకుండా ప్రతి ఒక్క సినిమాని ఎంత కష్టమైనా సరే మూడు నాలుగు షిఫ్టులో అయినా వర్క్ చేస్తూ తిండి నిద్రా లేకుండా సినిమాల కోసమే తన టైమ్ మొత్తాన్ని కేటాయిస్తోంది. అలాంటి ఈ ముద్దుగుమ్మ ఈ ఏడాది ఏకంగా ఛావా, కుబేర, సికందర్ వంటి మూడు సినిమాలతో ఇప్పటికే బాక్సాఫీస్ ని షేక్ చేసింది. ఇక ఈ మూడు సినిమాల్లో ఛావా, కుబేర రెండు కూడా బాక్సాఫీస్ దగ్గర సంచలనం సృష్టించాయి. అటు సికందర్ మూవీ ఫ్లాఫ్ అయినా కూడా ఆ ఫ్లాఫ్ రిజల్ట్ రష్మిక సినిమాలపై ఏమి పడలేదు. ఈ ఏడాది ఇప్పటికే మూడు సినిమాలు చేసినప్పటికీ మరో సినిమా విడుదలయ్యింది. అలా రష్మిక బాలీవుడ్ నటుడు ఆయుష్మాన్ ఖురానా తో కలిసి చేసిన థామా మూవీ ఇప్పటికే విడుదలై పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. ఈ సినిమా విడుదలైన కొద్ది రోజులకే రష్మిక నటించిన మరో మూవీ కూడా విడుదల కాబోతోంది.. అదే ది గర్ల్ ఫ్రెండ్..అల్లు అరవింద్ సమర్పణలో ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడు లు నిర్మాతలుగా..రష్మిక మందన్నా నటించిన తాజా మూవీ ది గర్ల్ ఫ్రెండ్.. కన్నడ నటుడు దీక్షిత్ శెట్టి ఇందులో ప్రధాన పాత్ర పోషించారు. ఈ మూవీకి సింగర్ చిన్మయి భర్త రాహుల్ రవీంద్రన్ దర్శకుడిగా చేశారు. తాజాగా ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా రాహుల్ రవీంద్రన్ ని పొగుడుతూ రష్మిక ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. సింగర్ చిన్మయి నిర్వహించిన ఇంటర్వ్యూలో పాల్గొంది రష్మిక.. ఇందులో రాహుల్ రవీంద్రన్ గురించి మాట్లాడుతూ.. "నేను ఇప్పటివరకు చాలా సినిమాలు చేశాను.కానీ కాస్ట్యూమ్ గురించి అస్సలు ఆలోచించను. వాళ్ళు షూటింగ్ సెట్లోకి వెళ్ళగానే ఈ కాస్ట్యూమ్ వేసుకొని రా అని అంటే.. ఒక్క నిమిషం కూడా అడ్డు చెప్పకుండా వెళ్లి క్యాస్ట్యూమ్ ను ధరించి వస్తాను.కానీ ఫర్ ది ఫస్ట్ టైం రాహుల్ రవీంద్రన్ నా దగ్గరికి వచ్చి నీకు ఇష్టం ఉన్న కాస్ట్యూమ్ సెలెక్ట్ చేసుకోమని చెప్పారు. ఇక ఆయన మాటలకి నేను షాక్ అయ్యా. అసలు ఈయన ఎందుకు నన్ను సెలెక్ట్ చేసుకోమని అడుగుతున్నారు అని నన్ను నేనే ప్రశ్నించుకున్నాను. అసలు రాహుల్ అలా అడుగుతారని అలా చేస్తారని నేను అనుకోలేదు. ఆయన మాటలకి మొదట నేను ఆశ్చర్యపోయాను. ఇప్పటివరకు ఎవరూ కూడా నన్ను ఇలా అడగలేదు. మొదటిసారి రాహుల్ అలా అడిగేసరికి షాక్ లో మునిగిపోయాను "అంటూ రష్మిక రాహుల్ రవీంద్రన్ ని పొగిడింది.

# తండ్రి కాబోతున్న మరో యువ హీరో!



టాలీవుడ్‌లో ఈ మధ్య వరుసగా గుడ్ న్యూస్‌లు వినిపిస్తున్నాయి. మెగా ఇంట ఉపాసన సీమంతం వేడుకలు ఘనంగా జరగడం, వరుణ్ తేజ్ తండ్రి కావడం.. ఇలా సెలబ్రిటీల ఇళ్లలో సంతోషకరమైన వార్తలు ఫ్యాన్స్‌ను ఆనందంలో ముంచెత్తుతున్నాయి. ఇప్పుడు ఈ సంబరాల జాబితాలోకి మరో పెద్ద ఫ్యామిలీ వచ్చి చేరింది. అదే దగ్గుబాటి కుటుంబం. ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తున్న తాజా సమాచారం ప్రకారం, ప్రముఖ నటుడు రానా దగ్గుబాటి, ఆయన సతీమణి మిహిక బజాజ్ త్వరలో తల్లిదండ్రులు కాబోతున్నారు. ఈ వార్త తెలియడంతో దగ్గుబాటి ఫ్యామిలీలో ఆనందం వెల్లివిరిసింది. ముఖ్యంగా, నిర్మాత సురేష్ బాబు మరోసారి తాతయ్య కాబోతున్న సంబరంలో ఉన్నారట. కుటుంబ సభ్యులంతా ఈ కొత్త ఆనందాన్ని ఆస్వాదిస్తున్నారు. ఈ వార్తతో టాలీవుడ్‌లో సెలబ్రేషన్స్ మూడ్ మరింత పెరిగింది. చిరంజీవి ఇంట ఉపాసన కవలలతో రెట్టింపు సంతోషం రాబోతుంటే, వరుణ్ తేజ్ ఇంట ఇప్పటికే వారసుడు వచ్చేశాడు. ఇప్పుడు రానా దంపతులు కూడా తమ మొదటి బిడ్డ కోసం ఎదురుచూస్తుండటం విశేషం. దిగ్గజ నిర్మాత డి. రామానాయుడు వారసత్వాన్ని కొనసాగిస్తున్న ఆయన ఇద్దరు కుమారులలో, సురేష్ బాబు తనయుడిగా రానా ఇప్పటికే మంచి గుర్తింపు అందుకున్నాడు. ఈ తరం దగ్గుబాటి అబ్బాయిలలో ఫస్ట్ అతనే వివాహం చేసుకున్నాడు. విక్టరీ వెంకటేష్ కుమారుడు ఇంకా చిన్నవాడు కావడంతో, దగ్గుబాటి ఫ్యామిలీ నెక్స్ట్ జనరేషన్ రానా దంపతులతోనే ప్రారంభం కాబోతోంది. ఈ బిడ్డ రాకతో ఆ కుటుంబంలో ఒక కొత్త శకం మొదలవనుందని చెప్పొచ్చు. రానా దగ్గుబాటి కేవలం నటుడిగానే కాకుండా, నిర్మాతగా, వ్యాపారవేత్తగా పలు రంగాల్లో యాక్టివ్‌గా ఉంటున్నారు. సెలెక్టివ్‌గా సినిమాలు చేస్తూనే, తన భార్యతో కలిసి ఎక్కువగా ముంబైలో సమయం గడుపుతున్నారని తెలుస్తోంది. ఆయన కెరీర్ ఎంత బిజీగా ఉన్నా, ఇప్పుడు వ్యక్తిగత జీవితంలో ఈ కొత్త ఆనందం కోసం ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. మొత్తం మీద, దగ్గుబాటి కుటుంబంలో రాబోతున్న ఈ కొత్త సభ్యుడి కోసం ఫ్యాన్స్, ఇండస్ట్రీ వర్గాలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. ఇక ప్రస్తుతం రానా పలు కొత్త తరహా కథలపై చర్చలు జరుపుతున్నారు. దుల్కర్ సల్మాన్ కాంత సినిమాకు కూడా ఆయన సహా నిర్మాతగా ఉన్నారు.

# ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులకు సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**ఆదిలాబాద్**

మంచిర్యాలా జిల్లా విద్యారంగాన్ని బలోపేతం చేస్తే ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, వంటశాల,రిజిస్టర్లు,మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పూర్తిస్థాయిలో సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ మధ్యాహ్నం భోజనంలో పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందని, ఈ క్రమంలో విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో ఆహారం,శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించిందని,విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని,తరగతిలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యార్థులతో మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను వినియోగించుకొని ఉన్నత చదువులు అభ్యసించాలని తెలిపారు. పాఠశాలలో అందుతున్న సౌకర్యాలు, విద్య బోధన నాణ్యత పై విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.





అనంతరం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు తో కలిసి జాతీయ రహదారి విస్తరణలో ఆర్బిట్రేషన్ సంబంధిత రికార్డులను పరిశీలించారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ప్రభావిత గ్రామాలలో అవార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేసి,ఆర్బిట్రేషన్ సంబంధిత రికార్డులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టిఎన్జిఒ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ అధ్యక్షతన నాంపల్లిలో మంచిర్యాలా జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం

**ఆదిలాబాద్**

మంచిర్యాలా జిల్లా టిఎన్జిఒ జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ అధ్యక్షతన టీఎన్జీవో భవన్ నాంపల్లిలో జరిగిన కార్యవర్గ సమావేశంలో మంచిర్యాల జిల్లా తరపున జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి కార్యదర్శి భూముల రామ్మోహన్ కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య పాల్గొనైనది. ఈ కార్యవర్గ సమావేశంలో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ టీఎన్జీవో సభ్యత్వ నమోదు ను మంచిర్యాల జిల్లాలో డిసెంబర్ వరకు పూర్తి చేస్తామని ఉద్యోగ సమస్యలైనా సిపిఎస్ ను 1%ర్% సెప్టెంబరు నే కాకుండా కార్యాచరణ ప్రకటించి పాత పెన్షన్ విధానం రావడానికి ప్రణాళిక తయారు చేయాలని ఉద్యోగులకు ఇవ్వాల్సిన పెండింగ్ డీఏలను త్వరగా ఇప్పించాలని అదేవిధంగా మంచిర్యాల జిల్లా టిఎన్జీవో హౌసింగ్ సొసైటీ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించుటకు రెవెన్యూ శాఖ సిసిఎల్ఏతో మాట్లాడి సమస్య పరిష్కారం చేయాలని అన్నారు.





# 10రోజుల్లోగా ముసాయిదా ఎస్ఒపి రూపొందించాలి : మద్రాస్ హైకోర్టు

**(చెన్నై)**

రాజకీయ సమావేశాలు, ర్యాలీల నిర్వహణకు సంబంధించి పది రోజుల్లోగా ముసాయిదా ప్రామాణిక ఆపరేటింగ్ విధానం (ఎస్ఒపి) రూపొందించాలని మద్రాస్ హైకోర్టు తమిళనాడు ప్రభుత్వాన్ని ఆదేశించింది. నవంబర్11లోగా ముసాయిదా ఎస్ఒపిని కోర్టు ఎదుట ప్రవేశపెట్టాలని మద్రాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మణీంద్రమోహన్ శ్రీవాస్తవ, జస్టిస్ జి.అరుల్మురుగన్లతో కూడిన ధర్మాసనం తెలిపింది. లేని పక్షంలో రాజకీయ సమావేశాలకు పదిరోజుల ముందుగా అనుమతి తీసుకోవాలని, కనీసం మూడు రోజుల ముందుగానే పోలీసులు వాటిని పరిష్కరించాలని అడ్వకేట్ జనరల్ జె.రవీంద్రన్కి సూచించింది. కరూర్ ప్రమాద ఘటనకు చాలాకాలం ముందు విజరుకు చెందిన పార్టీ తమిళగ వెట్రి కజగం(టివికె) దాఖలు చేసిన రిట్ పిటిషన్పై ఈ మధ్యంతర ఉత్తర్వులు జారీ అయ్యాయి. తమ ప్రచారం కోసం పోలీసులు విధించిన కఠినమైన ఆంక్షల గురించి ఫిర్యాదు చేయడం, వివిధ వ్యక్తులు దాఖలు చేసే అనేక ఇతర పిటిషన్లు, రాజకీయ సమావేశాల నిర్వహణను నియంత్రించడానికి మరియు పాల్గనేవారి భద్రతను నిర్ధారించడానికి ఎస్ఒపి /మార్గదర్శకాలను రూపొందించాలని పట్టుబట్టాయి.

ఎస్ఒపి రూపొందించాలని కోర్టులో అనేక పిటిషన్లు దాఖలు కావడంతో, మద్రాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి మొదట రాష్ట్ర



ప్రభుత్వానికి కేవలం ఒక వారం మాత్రమే సమయం ఇవ్వాలని నిర్ణయించారు. అయితే, పౌరసంస్థలు, పోలీస్, ఆరోగ్యం, అగ్నిమాపక, సహాయక విభాగాలు వంటి బహుళ సంస్థలను సంప్రదించాల్సి ఉంటుందని ఎఎజి కోర్టుకు తెలిపారు. దీంతో ముసాయిదాను రూపొందించడానికి పది రోజుల సమయం ఇస్తున్నట్లు మద్రాస్ హైకోర్టు ఆదేశించింది. టివికె తరపున వాదించిన సీనియర్ న్యాయవాది వి.రాఘవాచారి మాట్లాడుతూ.. రాష్ట్ర పోలీసులను రాజకీయ ప్రచారాలకు చాలా ముందుగానే అనుమతి ఇవ్వాలని ఆదేశించాలని, ఈ లోపు సంబంధిత పార్టీలకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవడానికి తగినంత సమయం ఉంటుందని అన్నారు.

# రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది.. : ఎమ్మెల్యే కడియం

**జనగామ**

రైతులు నష్టపోకుండా వారు పండించిన పంటకు మద్దతు ధర కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి పంటలను కొనుగోలు చేస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ పరిధిలో చిల్పూర్ మండలం రాజవరం గ్రామంలోని సిరి కాటన్ ఇండస్ట్రీస్ లో ఏర్పాటు చేసిన సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పత్తి కొనుగోలు లో రైతులకు అనుకూలంగా ఉండే పద్ధతులనే పాటించాలని సిసిఐ అధికారులకు సూచించారు. అధికారులు రైతులకు అందుబాటులో ఉంటూ వారికి అండగా ఉండాలని తెలిపారు. రైతులు ముందుగా కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుక్ చేసుకొని పత్తిని కొనుగోలు కేంద్రానికి తీసుకు రావాలని అన్నారు. 8శాతం తేమ ఉండే విధంగా పత్తిని అరబెట్టుకొని తీసుకురావాలని అప్పుడే కనీస మద్దతు ధర 8,110 రూపాయలు అందుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగు నీరు, విద్యుత్ లైట్లు, పంట తడవకుండా సరిపడా టార్పాలిన్ లను అందుబా టులో ఉండే విధంగా మిల్లు యజమానులు, సిసిఐ అధికారులకు సూచించారు.

రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక



పోతే వ్యాపారుల వద్ద రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉందనే ఉద్దేశ్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి పంటలను కొనుగోలు చేస్తుందని వెల్లడించారు. రైతులు పండించిన వరి ధాన్యం, మక్కలు పత్తి పంటలను స్వయంగా ప్రభుత్వమే కొనుగోలు చేస్తూ రైతులకు మద్దతు ధర అందిస్తుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్దనే పంటను విక్రయించాలని సూచించారు. రైతులకు అండగా నిలుస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల ఆశీర్వాదలు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, ఆర్డీవో, సిసిఐ అధికారులు, తహసీల్దార్, ఎంపిడివో, ఇతర అధికారులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటిజం గర్భం నుంచే మొదలవుతుంది. ఆటిజం మీ పిల్లల జీవితంలోకి ప్రవేశించకముందే దాన్ని అడ్డుకోండి

**(హైదరాబాద్)**

ఆటిజం గర్భం నుంచే మొదలవుతుంది. ఆటిజం మీ పిల్లల జీవితంలోకి ప్రవేశించకముందే దాన్ని అడ్డుకోండి" అని రెస్ప్లైస్ ఆటిజం రీసెర్చి ఇన్స్టిట్యూట్ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ తొడుపునూరి సూచించారు. ఆటిస్టిక్ సమస్య ఎదుర్కొంటున్న బాలలో గట్-బ్రెయిన్ యాక్సిస్ను పరిష్కరించే ఒక ప్రధాన చికిత్స ఫీకల్ మైక్రోబయోటా ట్రాన్స్ప్లాంటేషన్ థెరపీని అందించే భారతదేశంలో మొట్టమొదటి సంస్థ రెస్ప్లైస్ ఆటిజం రీసెర్చి ఇన్స్టిట్యూట్ ఆటిజం బాధితులకు అక్టోబరు 29- నవంబరు 15 వరకు హైదరాబాద్లోని మణికొండలో రెస్ప్లైస్ ఆటిజం రీసెర్చి ఇన్స్టిట్యూట్ ఉచిత అసెస్మెంట్ క్యాంప్ను నిర్వహిస్తోంది. వృత్తిపరంగా కార్డియాలజిస్టు అయిన డా. చంద్రశేఖర్ తొడుపునూరి ఆటిజం లేని తరాన్ని సాధించడానికి వీలుగా విషరహిత గర్భధారణకు వీలు కలిపించే లక్ష్యంతో పేగు %-% మెదడు కు సంబంధించి శాస్త్ర సాంకేతిక రంగంలో లోతైన పరిశోధనలు సాధించేందుకు వీలుగా రెస్ ప్లైస్ ఇన్సిస్టిట్యూట్ ను స్థాపించారు. 2015 లో జన్మించిన తన కూతురుకు ఆటిజం ఉందని తెలిసిన పిమ్మట తాను స్వయంగా చిన్నారికి పెగు (గట్) కు సంబంధించిన పలు ఇబ్బందులను గమనించడం జరిగింది. దీంతో ఆటిజంతో పాటూ పేగు (గట్) సంబంధిత పనితీరు సరిగా లేకపోవడం, అలర్జీలు రావడం చూసి చలించిపోయి సాంప్రదాయ వైద్యంలో ఈ రుగ్మతకు సంబంధించి విస్మరించబడి మూల కారణాలను వెతికే దిశగా పరిశోధనలకు స్వీకారం చుట్టారు. ఇందుకోసం హైదరాబాదులో రెస్ ప్లైస్ ఆటిజం రీసెర్చి ఇన్సిస్టిట్యూట్ ను స్థాపించారు.

ఈ మూల కారణాలను వెతికే దిశగా 2017 లో ప్రారంభమైన ఈ పరిశోధనలో ప్రధానంగా ఆటిజంతో భాదపడుతున్న చిన్నారులలో పేగు (గట్) మైక్రోబియోమ్ యొక్క పాత్రను అర్థం చేసుకొనే ప్రయత్నాలు జరిగాయి. ఇలా పేగు (గట్) మైక్రోబియోమ్ కు సంబంధించిన సమస్యలకు చికిత్స అందించడం ద్వారా ఆటిజం ఉన్న చిన్నారుల యొక్క జీవన ప్రమాణాలతో పాటూ వారి యొక్క ప్రవర్తన, నడవడి లక్షణాలు ఏమైనా మార్చగలుగుతామా అన్న దిశలో ఈ పరిశోధనలు సాగాయి. ఈ పరిశోధనల ఫలితంగా రెండు ప్రధాన ఆవిష్కరణలు (1) పేగు (గట్) మైక్రోబయోమ్ మార్పిడి (%+బ్ వీఱఅతీశీఎఅశీఎవ ుతీఱఅంజూశ్రీఞఅ్ఞఱశీఅ - ఖీమీ%) మరియు విషరహితమైన వ్యాధిని నియంత్రించే ప్రోటోకాల్స్ ద్వారా ఆటిజం చిన్నారులలోనే కాకుండా పెద్దలలో కూడా పేగు సంబంధింత సమస్యలకు పరిష్కారం మరియు కీమోథెరపీతో తర్వాత క్యాన్సర్ పేషెంట్లలో కూడా (2) తల్లుల గర్భదారణ సమయాలలో మరియు పర్యావరణ మార్పుల ద్వారా జననానికి ముందు ఆటిజం మరియు ఇతర బాహ్యాజన్యుపరంగా ప్రభావితమైన రుగ్మతలను నివారించడానికి ఒక ముందస్తు సాధనంగా చూడడం పై దృష్టి కేంద్రీకరించడం జరిగింది. తద్ఫలితంగా ప్రస్తుతం డా. చంద్రశేఖర్ తొడుపునూరి ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చి వారి అనుమతి పొందిన పేగు (గట్) మైక్రోబయోమ్ మార్పిడి పరిశోధనలో మొట్టమొదటి స్టూల్ బ్యాంక్ ను ఏర్పాటు చేయడం ద్వారా ఆటిజం తో పాటూ పలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత మల్టి ఓమిక్స్ పరీక్షలు మరియు మైక్రోబియం సైన్స్ కు నేతృత్వం వహించి నిర్వహిస్తున్నారు.

ఇలా రూపొందించిన కొత్త థరపీలపై ప్రజలలో అవగాహన కలిపిస్తూ అప్పటికే ఆటిజం కలిగిన పిల్లలు కలిగిన తల్లితండ్రులలో ఆటిజం రహిత రెండవ సంతానం పొందే అవకాశాలను పెంపొందించడానికి వీలుగా నేటి ఉదయం హైదరాబాదులో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో డా. చంద్రశేఖర్ తొడుపునూరి తాము జరుపుతున్న పరిశోధన వివరాలను వెల్లడించారు. ఈ విలేఖరుల సమావేశంలో డా. చంద్రశేఖర్ తొడుపునూరి తో పాటూ పరిశోధనలలో పాలు పంచుకొంటున్న ఇతర వైద్యులు కూడా పాల్గొన్నారు.

విలేఖరుల సమావేశంలో ముందుగా డాక్టర్ చంద్రశేఖర్ తొడుపునూరి, ఛైర్మన్, రెస్ ప్లైస్ ఆటిజం రీసెర్చి ఇన్సిస్టిట్యూట్ వారు మాట్లాడుతూ, "గత 4-5 దశాబ్దాలుగా పెరుగుతున్న ఆటిజం కేసుల సంఖ్య ప్రధానంగా ఆందోళన కలిగిస్తోంది. దీనికి కారణాలను గుర్తించే దిశలో, చికిత్సలపై పరిశోధనలు కొనసాగుతున్నాయి. అయితే, పరిశోధన ఫలితాలను ప్రజలకు అందుబాటులో ఉంచడంలో జరుగుతున్న జాప్యం పురోగతికి ఆటంకం కలిగిస్తోంది. ఉదాహరణకు, ఆటిజం కారణాలపై పరిశోధన 2005లో నిర్వహించినా, అమెరికా (%ఖూ%)ప్రభుత్వం %పీూనాూ% నివేదిక 2025 వరకు విడుదల కాలేదు. ఇది ఇప్పటికీ ప్రపంచ ఆరోగ్య సంస్థ (%ఔనూ%)లేదా %ఖీణూ% ఆమోదం కోసం వేచి ఉంది. ఈ సవాళ్లకు ప్రతిస్పందనగా, మేము డాక్టర్ తల్లిదండ్రుల బృందం, ఆటిజం నివారణ, చికిత్సను పరిష్కరించేందుకు రెస్ప్లైస్ ఇన్స్టిట్యూట్ను నెలకొల్పాము. రెస్ప్లైస్ ఇన్స్టిట్యూట్లో, గర్భధారణకు ముందు, గర్భధారణ సమయంలో సమస్య ఎదురు కాకుండా, దాన్ని నివారించేందుకు మేము యాంటీఆక్సిడెంట్ వ్యూహాలను అభివృద్ధి చేస్తున్నాము. ఇప్పటికే ఆటిజం బారిన పడిన పిల్లల కోసం, వారి జీవన నాణ్యతను మెరుగుపరచేందుకు, మేము చికిత్సలను అభివృద్ధి చేస్తున్నాము. ఉదాహరణకు మల మైక్రోబయోటా మార్పిడి (ఇది 30-40 శాతం ప్రయోజనాన్ని చూపించింది) ద్వారా 70-80 శాతం కోలుకునే అవకాశం ఉన్న అపరిపక్వ న్యూరాన్లకు సిగ్నలింగ్ అణువులను లక్ష్యంగా చేసుకుని పంపిణీ చేయడం లక్ష్యంగా పెట్టుకున్న కొత్త చికిత్సను అందుబాటులోకి తీసుకువచ్చాము అని వివరించారు.

హైదరాబాద్లోని రెస్ప్లైస్ ఇన్స్టిట్యూట్, ఆటిజం, ఇతర నాడీ సంబంధిత పరిస్థితుల నిర్వహణకు సమగ్ర విధానాన్ని అందించే భారతదేశంలో మొట్టమొదటి చికిత్స కేంద్రం. రెస్ప్లైస్ ఇన్స్టిట్యూట్లో ఆటిజం, న్యూరో డెవలప్మెంట్ పరిస్థితులు, జీర్ణశయాంతర రుగ్మతలు, పోస్ట్ కీమో గట్ రికవరీ సవాళ్లకు ఫీకల్ మైక్రోబయోటా ట్రాన్స్ప్లాంటేషన్ (ఫీకల్ మైక్రోబయోటా ట్రాన్స్ప్లాంటేషన్), మల్టీ-ఓమిక్స్ ఆధారిత పర్సనలైజ్ చికిత్సలను అందించడంలో తనదైన ప్రత్యేకతను కలిగి ఉంది. రెస్ప్లైస్ ఇన్స్టిట్యూట్ భారతదేశంలో మొట్టమొదటిసారిగా ఫీకల్ మైక్రోబయోటా ట్రాన్స్ప్లాంటేషన్కు అనేక ఆధునిక రుగ్మతలకు కేంద్రంగా ఉన్న గట్-మెదడు అక్షాన్ని పరిష్కరించేందుకు ప్రధాన చికిత్సగా అందిస్తోంది.

రెస్ప్లైస్ ఆటిజం రీసెర్చి ఇన్స్టిట్యూట్ నిరంతర పరిశోధనతో ఆటిజం గర్భం నుంచే ప్రారంభమవుతుందని రుజువు చేసింది. అదే విధంగా, వృద్ధి చెందుతున్న ఆటిజం సంభవాన్ని పరిష్కరించేందుకు గర్భస్థ దశ నుంచే దాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు, రెస్ప్లైస్ ఆటిజం రీసెర్చి ఇన్స్టిట్యూట్ ఆటిజం నివారణ కార్యక్రమాన్ని కూడా రూపొందించింది. ఫీకల్ మైక్రోబయోటా ట్రాన్స్ప్లాంటేషన్ చికిత్స గురించి డాక్టర్ చంద్రశేఖర్ తొడుపునూరి మాట్లాడుతూ, "మలబద్ధకం,




ఉబ్బరం లేదా ఆహారం సహించకపోవడం చాలా మంది ఆటిస్టిక్ పిల్లలు ఎదుర్కొనే జీర్ణ సమస్యలలో ఉన్నాయి. కొత్త గట్ బ్రెయిన్ యాక్సిస్ పరిశోధన ప్రకారం, మన కడుపులోని బ్యాక్టీరియా మెదడుకు సంకేతాలను పంపడం ద్వారా ప్రవర్తన, నిద్ర విధానాలు, అభ్యాసాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. ఈ సమస్యలను పరిష్కరించేందుకు సరైన అధ్యయనాల అనంతరం రెస్ప్లైస్ ఆటిజం రీసెర్చి ఇన్స్టిట్యూట్ ఒక కొత్త చికిత్స ఫీకల్ మైక్రోబయోటా ట్రాన్స్ప్లాంటేషన్ను కనుగొంది. ఫీకల్ మైక్రోబయోటా ట్రాన్స్ప్లాంటేషన్ అనేది ఒక వైద్య ప్రక్రియ. దీనిలో దాత మలం నుంచి ఆరోగ్యకరమైన గట్ బ్యాక్టీరియా రోగి జీర్ణవ్యవస్థలోకి బదిలీ చేయడం ద్వారా సమతుల్యత కలిగిన గట్ మైక్రోబయోమ్ను పునరుద్ధరిస్తారు. ఇది కొన్ని గట్-సంబంధిత పరిస్థితులకు చికిత్స చేసేందుకు ఉపయోగిస్తారు. నాడీ, జీవక్రియ రుగ్మతలలో దాని సంభావ్య ప్రయోజనాల కోసం ఉపయోగించబడుతోంది" అని వివరించారు.

ఈ లక్ష్యంలో, ఆటిజం నుంచి పుట్టిన పిల్లల తల్లిదండ్రులైన వైద్యులు తమ సొంత వృత్తిని విడిచిపెట్టి, రెస్ప్లైస్ ఇన్స్టిట్యూట్తో చేతులు కలిపారు. అమెరికాలో ప్రాక్టీస్ చేస్తున్న దంతవైద్యురాలు డాక్టర్ కళారమ్య మారేపల్లి, తన ఏడున్నరేళ్ల కుమారుని కోసం అన్నింటినీ విడిచి, భారతదేశానికి తిరిగి వచ్చి, తన కొడుకుకు చికిత్స తీసుకొని, ఫలితాలను చూసిన తర్వాత ఈ ఉద్యమంలో రెస్ప్లైస్ ఇన్స్టిట్యూట్లో చేరారు. ఈ విలేఖరుల సమావేశంలో డా. కళ రమ్య మారేపల్లి కూడా మాట్లాడుతూ తన ఏడున్నరేళ్ల కుమారుని కోసం అన్నింటినీ విడిచి, భారతదేశానికి తిరిగి వచ్చి, తన కొడుకుకు చికిత్స తీసుకొని, ఫలితాలను చూసిన తర్వాత ఈ ఉద్యమంలో భాగస్వామిగా మారానని వివరించారు. ఇది ఇన్స్టిట్యూట్ అందించే చికిత్సపై తల్లిదండ్రుల నమ్మకాన్ని రుజువు చేస్తోందని అన్నారు. ఇది ఇన్స్టిట్యూట్ అందించే చికిత్సపై తల్లిదండ్రుల నమ్మకాన్ని రుజువు చేస్తోంది. ఈ ఇన్స్టిట్యూట్ను వైద్యులు మాత్రమే కాకుండా, వైద్యులైన బాధితుల తల్లిదండ్రుల కలిసి నిర్వహిస్తుండడం విశేషమని తెలిపారు. రెస్ప్లైస్ ఇన్స్టిట్యూట్ భారతదేశంలో మొట్టమొదటిసారిగా ఫీకల్ మైక్రోబయోటా ట్రాన్స్ప్లాంటేషన్కు అనేక ఆధునిక రుగ్మతలకు కేంద్రంగా ఉన్న గట్-మెదడు అక్షాన్ని పరిష్కరించేందుకు ప్రధాన చికిత్సగా అందిస్తోందని తెలిపారు.

తదుపరి వైద్యులు మాట్లాడుతూ రెస్ ప్లైస్ ఆటిజం రీసెర్చి ఇన్సిస్టిట్యూట్ పరిశోధనలలో అర్థమైందేమిటంటే "ఆటిజం గర్భం నుండే ప్రారంభమవుతుందని గర్భం దాల్చిన మొదటి కొన్ని రోజులతో సహా, గర్భధారణ పూర్తయ్యే వరకు జరిగే సంఘటనలతో ఆటిజం ముడిపడి ఉందని తెలిసిందని వెల్లడించారు. అభివృద్ధి చెందుతున్న పిండానికి విషరహిత వాతావరణాన్ని అందించడం ద్వారా ఆటిజం లేకుండా ఆరోగ్యకరమైన శిశువుకు దారితీస్తుంది" అని తెలిపారు. బిడ్డ పుట్టకముందే ఆటిజంను నివారించేందుకు రెస్ ప్లైస్ ఆటిజం రీసెర్చి ఇన్సిస్టిట్యూట్ ఒక కార్యక్రమాన్ని ప్రారంభించామని వెల్లడించారు. స్మార్ట్ క్లాన్ ప్రోగ్రామ్ అనే విప్లవాత్మక కార్యక్రమాన్ని ప్రవేశపెట్టామని, ఇది మొదటిసారి తల్లిదండ్రులు భవిష్యత్తులో ఆటిజం ప్రమాదాన్ని తగ్గించేందుకు చురుకైన చర్యలు తీసుకోవడంలో సహాయపడేందుకు ప్రత్యేకంగా రూపొందించబడిన అత్యాధునిక వైద్య చికిత్స విధాన బోధన కార్యక్రమని తెలిపారు. దీనితో పాటూ "ఆటిజం లేని తరం" కోసం విషరహిత గర్భధారణను అనుమతించే కేంద్రాన్ని కూడా ఇన్సిస్టిట్యూట్ ఏర్పాటు చేసి, ఈ కేంద్రంలో, గర్భిణిలకు డీటాక్స్ చికిత్స ఇస్తూ, నివారణ నమూనాతో చికిత్స అందిస్తారు. గర్భిణిలకు ఫోలిక్ యాసిడ్, ఇతర విటమిన్లతో పాటు, జనన పూర్వ కార్యక్రమంలో %చీ%-ఎసిటైల్ సిస్టీన్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. అలాగే, గర్భధారణ సమయంలో ప్లాస్టిక్లు, పురుగుమందులు, సౌందర్య సాధనాలు మొదలైనవి వినియోగించకుండా జాగ్రత్తలు తీసుకొని శరీరంలోకి విషపదార్థాలు ప్రవేశించకుండా నిరోధించేందుకు గర్భిణులు సేంద్రీయ ఆహారాన్ని మాత్రమే తినేలా ప్రోత్సహిస్తామని వెల్లడించారు.

అనంతరం రెస్ ప్లైస్ ఆటిజం రీసెర్చి ఇన్సిస్టిట్యూట్ ఆవశ్యకత పై ప్రశ్నించినపుడు స్వయంగా ఆటిజం తో ఇబ్బందిపడుతున్న చిన్నారి తండ్రిగా గడించిన స్వీయ అనుభవంతో పాటూ తన కూతురు పడుతున్న ఇబ్బందులకు పరిష్కారం వెతికే దిశగా సాగుతున్న సమయంలో మదిలో నుంచి వచ్చిన ఆలోచనే ఈ పరిశోధనలకు నాంది పలికిందని వివరించారు. తాము జరుపుతున్న పరిశోదనలు ముగింపు దశకు వచ్చాయని ఫిబ్రవరి 2022లో ప్రారంభించిన %×జవీ=% ఆమోదించిన మూడేళ్ల అధ్యయనం పూర్తి దశకు దాదాపు చేరుకుంటున్నామని వెల్లడిస్తూ ఈ పరిశోధనలలో భాగంగా పిండం దశలోనే చికిత్స చేయడం ద్వారా ఆటిజం నివారణ తో పాటూ ఆటిజంను మేనేజ్ చేసేందుకు మల మైక్రోబయోటా మార్పిడికి సంబంధించిన అధ్యయనం ఉందన్నారు. ఈ సందర్భంగా రెస్ పైస్ ఆటిజం రీసెర్చి ఇన్సిస్టిట్యూట్ తరపున 29 ఆక్టోబర్ 2025 నుంచి 15 నవంబర్ 2025 ఉచిత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము అని తెలిపారు. దీంతో పాటూ ఆటిజం రోగులకు రెస్ప్లైస్ ఆటిజం రీసెర్చి ఇన్స్టిట్యూట్ ఉచిత అసెస్మెంట్ ప్రోగ్రామ్ను అందిస్తోందని చెప్పారు. వీటిని ఈ రోజులలో , హైదరాబాద్లోని శివపురి కాలనీవిజేత సూపర్ మార్కెట్3వ అంతస్తులో ఉదయం 10.00 నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు నిర్వహించడం జరుగుతోందని తదుపరి వివరాలు మరియు రిజిస్ట్రేషన్ల కోసం, దయచేసి 9100065552 నంబర్లో భవానిని సంప్రదించాలని తెలిపారు. ఈ విలేఖరుల సమావేశంలో డా. చంద్రశేఖర్ తొడుపునూరి, ఛైర్మన్, రెస్ ప్లైస్ ఆటిజం రీసెర్చి ఇన్సిస్టిట్యూట్ తో పాటూ డా. కళ రమ్య మారేపల్లి, , %జూూ%, రెస్ ప్లైస్ ఆటిజం రీసెర్చి ఇన్సిస్టిట్యూట్ %-% డా. చంద్రశేఖర రావు, ఓరల్ మరియు మాక్సిఫేసియల్ సర్జన్, మహావీర్ హాస్పిటల్ డా. మురళి మోహన్ రెడ్డి, ఎథిక్స్ కమిటి సభ్యులు, రెస్ ప్లైస్ ఆటిజం రీసెర్చి ఇన్సిస్టిట్యూట్ వారు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy st.Telangana tate and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com web:www.localguidenews.com,contact:8977761499